ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No. 74003

ఉదయం ★ ★

Regd: A-394

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాజుయల్ 99 అం॥ వరకు		
కంటాక్టు	కాలం అం, 1కి	4-00
(100 అం, 12 నెలలు	,,	3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

W 110007

జె. వి. రెడ్డి అండ్ కో
గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా
సుప్రసిద్ధ ఆయుర్వేద భస్మాలు
జ్వరపిడితులు బలంచెను
కేటలాగు సలహా ఉచితం
జలుబు
సర్వామహావ్యాధులకు

సంపుటి: 1 సంచిక: 99 :: సికిందరాబాద్, 8-1-1961 ఆదివారం :: 8 పేజీలు: 10 నయాపైసలు

సోషలిస్టు లక్ష్యసాధన సోపానం కాంగ్రెసుఎన్నికలప్రణాళిక

మహాసభ తీర్మానం ప్రాతిపదికగా పూర్తిపాఠం రూపొందించాలని ఎ. ఐ. సి. సి. కి ఆదేశం

కార్యకర్తలు ప్రచారోన్ముఖులు కావాలని అధ్యక్షుని ఉద్బోధతో భావనగర్ సభ పరిసమాప్తి

సర్దార్‌నగర్, జనవరి 7

అంతర్జాతీయ పరిస్థితిని, చైనా-భారత సరిహద్దు సమస్యను చర్చించి. కాంగ్రెస్ మహాసభ 1962 ఎన్నికల ప్రణాళికను తయారు చేసేందుకు అఖిల భారత కాంగ్రెస్ సంఘానికి అధికార మిస్తూ, యీ ప్రణాళికను తయారు చేయవలసిన అంశాలను సూచిస్తూ తీర్మానించింది,

భావనగర్‌లో జరిగిన 66 వ కాంగ్రెసు మహాసభ నేటితో సమాప్తమయింది.

కాంగ్రెస్‌లో ఐకమత్యాన్ని సాదించవలసిన అవసరము, విచ్ఛిన్నకర ధోరణులను ప్రతిఘటించ వలసిన రీతులను, రాబోయే ఎన్నికలలో ప్రజలను జయప్రదంగా ఎదుర్కోవలసిన అవసరము, అంతర్జాతీయ పరిస్థితి దిగజారిపోవటంపట్ల ఆందోళన ఇవి కాంగ్రెస్ మహాసభలో పలువురు ప్రతినిధులు చేసిన ప్రసంగాలలో ప్రముఖంగా కనిపించాయి. చైనాఅక్రమిత ప్రాంతాలను ఖాళీ చేయించాలనే భావాన్ని పునరుద్ఘాటించడంకూడ జరిగింది.

ఎన్నికల ప్రణాళికను మహాసభ ఆమోదించిన తరువాత శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ, లావోస్ లో చాలా ప్రమాద పరిస్థితి ఏర్పడిందనీ అక్కడి నుంచే రెండవయుద్ధం ప్రజ్వరిల్లే ప్రమాదం తగ్గలేదనీ అన్నారు.

అంతకు పూర్వం విమానంలో ఢిల్లీ నుంచీ బయలుదేరి హుటాహుటీగా అక్కడికి చేరిన బ్రిటిష్ రాయబారితో ప్రధాని నెహ్రూ సంప్రదించారు. ఈ సంప్రదింపులు బహుశా లావోస్ విషయమై జరిగివుండవచ్చు ఈ సంప్రదింపులు అయిపోగానే ప్రధాని కాంగ్రెసు మహాసభలో ప్రసంగించారు. ఆయన ఇలా అన్నారు:

"మొదట్లో అగ్రరాజ్యాలు లావోస్ లో ప్రమాదం కలిగించే పనులు చేస్తారు. తరువాత తికమకలుపడి, చేతులు కాలిన తరువాత ఆకులపోసం తడుముకొన్నట్లు ఆ పరిస్థితులను అదుపుచేయటానికి ప్రయత్నిస్తారు. ఈ అదుర్దామంచిదే. కాని పరిస్థితి ఇప్పటికే విషమించింది.

భారత సరిహద్దులపై చైనా దాడిని ప్రస్తావించి, దేశంతనశక్తిని ఇనుమడింపచేసుకోవలసిన అవసరాన్ని గురించి వక్కాణించారు. అయితే ఆశక్తిని భద్రపరచుకోవాలన్నారు. ఏమాత్రం తప్పటడుగు వేసినా ఈ శక్తిఅంతా వృధాఅయిపోతుంది అన్నారు శ్రీ నెహ్రూ.

'భారతదేశంపై ఎవరు దాడి చేసినా వారిని ఎదుర్కొని సవాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలంటే దేశంలో సమగ్రతాభావాన్ని కల్పించాలి" అని శ్రీ నెహ్రూ అన్నారు.

విదేశాంగ విధానం

విదేశాంగం విధానానికి సంబంధించిన తీర్మానాన్ని శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రతిపాదించారు. ఈ తీర్మానం పై సభ్యులంతా చాలా ఉద్రేకంగా మాట్లాడారు. గోవా స్వాతంత్ర్యానికి' చైనా అక్రమిత భారత భూభాగాల విముక్తికి ఒక నిర్దిష్ట గడువుపెట్టి సభ్యులంతా అన్నారు. ఈ విషయాన్ని శ్రీ దేశాయి ప్రస్తావించి, "మీరు నిజంగా బలంగా ఉంటే, మృదుభాషలోనే మీభావాలు చెల్లడించవచ్చు" నన్నారు.

భారత దేశం రోజుకు రోజుకు బలాన్ని పెంపొందించు కొంటున్నదనీ, అనుకొన్న దానికంటె కూడా త్వరలోనే గోవా విముక్తి జరుగగలదని శ్రీ మొరార్జీ ఉద్ఘాటించారు.

"భారతదేశం వాదన న్యాయబద్ధమైనదీ, సక్రమమైనను వ్యవధిపట్టినా సత్యం జయించి తీరుతుంది. చైనా అక్రమిత భారత భూభాగానికి కూడా ఈ సూత్రమే వర్తిస్తుంది. భారత రక్షణబలం దినదినాభివృద్ధి చెందుతుంది. చైనా యుద్ధాన్ని ప్రారంభిస్తే భారత దేశం తగిన సమాధానమిచ్చి తీరుతుంది." అని శ్రీదేశాయ్ వక్కాణించారు.

ఎన్నికల ప్రణాళిక

ఎన్నికల ప్రణాళికకు సంబంధించిన తీర్మానాన్ని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి గుప్త ప్రతిపాదించారు. కాంగ్రెస్ లక్ష్యమైన సోషలిస్టు సమాజిక వ్యవస్థను నిర్మించటానికి జయప్రదంగా ఎదుర్కోవలసిన అవసరము, అంతర్జాతీయ పరిస్థితి దిగజారిపోవటంపట్ల ఆందోళన ఇక కాంగ్రెస్ మహాసభలో పలువురు ప్రతినిధులు చేసిన ప్రసంగాలలో ప్రముఖంగా కనిపించాయి. చైనాఅక్రమిత ప్రాంతాలను ఖాళీ చేయించాలనే భావాన్ని పునరుద్ఘాటించడంకూడ జరిగింది.

ఎన్నికల ప్రణాళికను మహాసభ ఆమోదించిన తరువాత శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ, లావోస్ లో చాలా ప్రమాద పరిస్థితి ఏర్పడిందనీ అక్కడి నుంచే రెండవయుద్ధం ప్రజ్వరిల్లే ప్రమాదం తగ్గలేదనీ అన్నారు.

అంతకు పూర్వం విమానంలో ఢిల్లీ నుంచీ బయలుదేరి హుటాహుటీగా అక్కడికి చేరిన బ్రిటిష్ రాయబారితో ప్రధాని నెహ్రూ సంప్రదించారు. ఈ సంప్రదింపులు బహుశా లావోస్ విషయమై జరిగివుండవచ్చు ఈ సంప్రదింపులు అయిపోగానే ప్రధాని కాంగ్రెసు మహాసభలో ప్రసంగించారు. ఆయన ఇలా అన్నారు:

"మొదట్లో అగ్రరాజ్యాలు లావోస్ లో ప్రమాదం కలిగించే పనులు చేస్తారు. తరువాత తికమకలుపడి, చేతులు కాలిన తరువాత ఆకులపోసం తడుముకొన్నట్లు ఆ పరిస్థితులను అదుపుచేయటానికి ప్రయత్నిస్తారు. ఈ ఆదుర్దామంచిదే. కాని పరిస్థితి ఇప్పటికే విషమించింది.

భారత సరిహద్దులపై చైనా దాడిని ప్రస్తావించి, దేశంతనశక్తిని ఇనుమడింపచేసుకోవలసిన అవసరాన్ని గురించి వక్కాణించారు. అయితే ఆశక్తిని భద్రపరచుకోవాలన్నారు. ఏమాత్రం తప్పటడుగు వేసినా ఈ శక్తిఅంతా వృధాఅయిపోతుంది అన్నారు శ్రీ నెహ్రూ.

'భారతదేశంపై ఎవరు దాడి చేసినా వారిని ఎదుర్కొని సవాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలంటే దేశంలో సమగ్రతాభావాన్ని కల్పించాలి" అని శ్రీ నెహ్రూ అన్నారు.

విదేశాంగ విధానం

విదేశాంగం విధానానికి సంబంధించిన తీర్మానాన్ని శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రతిపాదించారు. ఈ తీర్మానం పై సభ్యులంతా చాలా ఉద్రేకంగా మాట్లాడారు. గోవా స్వాతంత్ర్యానికి' చైనా అక్రమిత భారత భూభాగాల విముక్తికి ఒక నిర్దిష్ట గడువుపెట్టి సభ్యులంతా అన్నారు. ఈ విషయాన్ని శ్రీ దేశాయి ప్రస్తావించి, "మీరు నిజంగా బలంగా ఉంటే, మృదుభాషలోనే మీభావాలు చెల్లడించవచ్చు" నన్నారు.

భారత దేశం రోజుకు రోజుకు బలాన్ని పెంపొందించు కొంటున్నదనీ, అనుకొన్న దానికంటె కూడా త్వరలోనే గోవా విముక్తి జరుగగలదని శ్రీ మొరార్జీ ఉద్ఘాటించారు.

"భారతదేశం వాదన న్యాయబద్ధమైనదీ, సక్రమమైనను వ్యవధిపట్టినా సత్యం జయించి తీరుతుంది. చైనా అక్రమిత భారత భూభాగానికి కూడా ఈ సూత్రమే వర్తిస్తుంది. భారత రక్షణబలం దినదినాభివృద్ధి చెందుతుంది. చైనా యుద్ధాన్ని ప్రారంభిస్తే భారత దేశం తగిన సమాధానమిచ్చి తీరుతుంది." అని శ్రీదేశాయ్ వక్కాణించారు.

ఎన్నికల ప్రణాళిక

ఎన్నికల ప్రణాళికకు సంబంధించిన తీర్మానాన్ని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి గుప్త ప్రతిపాదించారు. కాంగ్రెస్ లక్ష్యమైన సోషలిస్టు సమాజిక వ్యవస్థను నిర్మించటానికి జయప్రదంగా ఎదుర్కోవలసిన అవసరాన్ని గురించి వక్కాణించారు. అయితే ఆశక్తిని భద్రపరచుకోవాలన్నారు. ఏమాత్రం తప్పటడుగు వేసినా ఈ శక్తిఅంతా వృధాఅయిపోతుంది అన్నారు శ్రీ నెహ్రూ.

'భారతదేశంపై ఎవరు దాడి చేసినా వారిని ఎదుర్కొని సవాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలంటే దేశంలో సమగ్రతాభావాన్ని కల్పించాలి" అని శ్రీ నెహ్రూ అన్నారు.

విదేశాంగ విధానం

విదేశాంగం విధానానికి సంబంధించిన తీర్మానాన్ని శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రతిపాదించారు. ఈ తీర్మానం పై సభ్యులంతా చాలా ఉద్రేకంగా మాట్లాడారు. గోవా స్వాతంత్ర్యానికి' చైనా అక్రమిత భారత భూభాగాల విముక్తికి ఒక నిర్దిష్ట గడువుపెట్టి సభ్యులంతా అన్నారు. ఈ విషయాన్ని శ్రీ దేశాయి ప్రస్తావించి, "మీరు నిజంగా బలంగా ఉంటే, మృదుభాషలోనే మీభావాలు చెల్లడించవచ్చు" నన్నారు.

భారత దేశం రోజుకు రోజుకు బలాన్ని పెంపొందించు కొంటున్నదనీ, అనుకొన్న దానికంటె కూడా త్వరలోనే గోవా విముక్తి జరుగగలదని శ్రీ మొరార్జీ ఉద్ఘాటించారు.

"భారతదేశం వాదన న్యాయబద్ధమైనదీ, సక్రమమైనను వ్యవధిపట్టినా సత్యం జయించి తీరుతుంది. చైనా అక్రమిత భారత భూభాగానికి కూడా ఈ సూత్రమే వర్తిస్తుంది. భారత రక్షణబలం దినదినాభివృద్ధి చెందుతుంది. చైనా యుద్ధాన్ని ప్రారంభిస్తే భారత దేశం తగిన సమాధానమిచ్చి తీరుతుంది." అని శ్రీదేశాయ్ వక్కాణించారు.

బెల్జియం కు సమితి హెచ్చరిక

న్యూయార్క్, జనవరి 7

సమితి తరపున బెల్జియం ధర్మకర్తృత్వంలో ఉన్న రువాండా-ఉరుండీలో నించి కాంగో సైన్యాలు సరిహద్దులు దాటే ప్రయత్నం తీవ్ర పరిణామాలకు దారితీయగలదని బెల్జియం సమితి కార్యదర్శి శ్రీ హామర్షెల్డు కొత్తగా మరొక లేఖ పంపాడు.

రువాండా- ఉరుండీ సరిహద్దులు మూడుగా ప్రారంభమైన కాంగోసైనిక చర్యలకు సంబంధించిన విషయాలను వివరించ వలసినదిగా కూడ మారు బెల్జియమును కోరాడు.

రువాండా-ఉరుండీలో గుండా కాంగో సైన్యాలు పంపటంవల్లశాంతి భద్రతల పరిస్థితి మరింత విషమించినట్లు శ్రీ హామర్షెల్డు ఆ లేఖలో పేర్కొన్నారు. దీనివల్ల ఉద్రేకవాతావరణం మరింత ఉద్రిక్తమయ్యేప్రమాదం ఉన్నదన్నారా లేఖలో.

లుకాపూకు ఎదురుగా వున్న మంగూకు దగ్గర వున్న బెల్జియం సైన్యాలు, అదారిన కాంగో దళాలను పోనివ్వకుండా మూస్తామని మాటయిచ్చినట్లు తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, జనవరి 7

అల్జీరియాలో దమనవీతిని విరమించి, ఫ్రెంచి మేధావులకు భావదాస్య విముక్తి కల్గించాలనీ, అల్జీరియాకు స్వాతంత్ర్యం ప్రసాదించాలనీ 70 మంది హిందీ రచయితలు దాగుల్‌కు విజ్ఞప్తి చేశారు.

దేశసమైక్యత దృష్ట్యా అల్పసంఖ్యాకులకు సమధిక సౌకర్యాలు

కాంగ్రెసు మహాసభలో శ్రీమతి ఇందిర ఉద్ఘాటన

సర్దార్‌నగర్, జనవరి 6

అల్ప సంఖ్యాక వర్గాల వారి సమస్యలను పరిష్కరించడానికి కృషిచేయడం ద్వారా వారి విశ్వాసాన్ని చూరగొనవలసిన బాధ్యత కాంగ్రెస్ వాదులపై ఉన్నదని శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెస్ మహాసభలో జాతీయ సమైక్యతా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ నేడిక్కడ అన్నారు.

అధిక సంఖ్యాకవర్గాలవారు అల్పసంఖ్యాకుల విశ్వాసాన్ని చూరగొనగలిగినప్పుడు జాతీయ సమైక్యతా సాధన సుకరం కాగలదని ఆమె వివరించారు. ప్రజలలో వేలికలు కలిగించడానికి ప్రతీప శక్తులు అల్పసంఖ్యాక వర్గాలను ఉపయోగించుకుంటున్నాయనీ, ఈ వర్గాలకు అధికంగా ఉద్యోగసౌకర్యాలను నియామకాలలో ప్రాధాన్యత ఇవ్వడంవంటి చర్యలను తీసుకున్నప్పుడు ప్రతీపశక్తుల కుతంత్రాలను నిష్ఫలం చేయగలవనీ అధిక బాధ్యత కాంగ్రెస్‌వాదులపై ఉన్నదని ఆమె అన్నారు.

దేశంలో అనేకభాషలు, కులాలు మతాలు ఉండడం ఒకవిధంగా భారతదేశంలో సమైక్యతకు దోహదం చేస్తున్నదనీ, కాని మధ్య దురదృష్టవశాత్తు ఐక్యమత్య విచ్ఛిన్నపోకడలు తలయెత్తుతున్నాయనీ ఆమె విమర్శించారు. ధర్మపత్రంలో ఉన్న మన ఏకతాకు అనేక సవాళ్ళు ఎదుర్కొంటున్నాయనీ, ఈ విచ్ఛిన్నకర పోకడలను అరికట్టకపోతే అవి ప్రమాదకరంగా పరిణమించగలవని ఆమె హెచ్చరించారు.

ప్రజలు బాంధవ్యం కొనసాగడానికి ప్రోత్సహించాలనీ బాంధవ్యవాదం వల్ల దేశసమైక్యత దెబ్బతింటుందనీ ఆమె అన్నారు.

అల్పసంఖ్యాక వర్గాలకు విద్యాసౌకర్యాలు

వెనుకబడిన తరగతులవారికీ, అల్పసంఖ్యాక బాహాటవర్గాలవారికీ విద్యాసౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెసు ప్రభుత్వాలు శ్రద్ధవహించాలని ఆమె కోరారు. వెనుకబడిన తరగతులవారికీ, అల్పసంఖ్యాక భాషా వర్గాలవారికీ సౌకర్యాలు కూర్చడానికి కేంద్రం, రాష్ట్రాలు రూపొందించిన పథకాలను అధిక సంఖ్యాక వర్గాలవారు హర్షించాలని ఆమె సలహా నిచ్చారు. కుల, మత భేదాలను పరిగణించకుండా ప్రజలకు సేవచేయవలసిన అవసరాన్ని గాంధీజీ అవలంబించారని ఆమె గుర్తుచేశారు.

భారత గజేంద్రం

పిలని, జనవరి 7

ఇదిపరలో భారత దేశాన్ని నిద్రిస్తున్న ఏనుగుతో పోల్చేవారు. కాని నిద్రాణమైనభారత గజేంద్రం మేల్కొన్నది. దాని రక్త నాళాలలో రక్తం వేగంగా ప్రవహిస్తున్నాయి. కండలు పెరుగుతున్నాయి – భావోద్వేగాలు పెల్లుబుకుతున్నాయి నాటి భారత గజేంద్రంలో.

ఈ మత్తేభం శాంతకాముకతకు సౌమ్య స్వభావానికి, ఎదుటి వారి హృదయాన్నాకర్షించేసరళత్వ సౌలక్షణ సంశోభితమైనది. ఈ మత్తేభం తన శక్తిని సదాశయ సాధనకే వినియోగిస్తుంది. సత్కార్య నిర్వహణకే తన శక్తి నుపయోగిస్తుంది. భారత ప్రజాస్వామిక బ్రహ్మరథక్కనియే గాని భూతంగాదు, అని అమెరికా పాత్రికేయబారి బంకర్ బిర్లా కళాశాల విద్యార్థుల సభలో భారతను అభివర్ణించారు.

భారతవ్యవహారాలపై శ్రీ జాన్ కెన్నడీ శ్రద్ధ

వాషింగ్‌టన్ జనవరి 7

భారత దేశ సమస్యలు, అమెరికాతో వారి సంబంధాలను గురించి సమగ్రంగా పర్యాలోకించి ప్రసీడెంటు సంఘం సిద్ధంచేసిన నివేదికను అధ్యక్షుడు జాన్ కెన్నడీ త్వరలోనే పరిశీలిస్తారు.

జనవరి 20న పదవీ స్వీకారం చేసిన తర్వాత తన్నావంచే వివిధ ముఖ్య సమస్యలను ముందుగానే అవగాహన చేసుకునే తలంపుతో నిపుణుల బృందాన్నొక దానిని సవివరమైన నివేదికలను తయారుచేసి పెట్టమని శ్రీ కెన్నడీ అభ్యర్థించారు. ఆ అభ్యర్థనాను సారం ఆ బృందం వారు తమ నివేదికను సిద్ధంచేశారు.

ఆ నిపుణుల బృందరి తమ నివేదికల్లో విషయ పరిశీలనేగాక ఆయా సమస్యలను పరిష్కరించుటకు కొన్ని సూచనలుకూడా చేశారు. వారు చేసిన సూచనల ననుసరించి శ్రీ కెన్నడీ అధికారంలోకివచ్చినతర్వాత తగు చర్యలను తీసుకో వచ్చును. భారత దేశాన్ని గురించి కూడా ఆ బృందం ఏవైనా సూచనలుచేసివుంటే శ్రీ కెన్నడీ వాటిని ముందు ముందు అమలు జరుపవచ్చును.

విదేశాలలో అమెరికా సహాయంతో కొనసాగుచున్న పథకాల నిర్వహణయును, జాతీయ సంపదాభివృద్ధి కార్యక్రమాలలోను కృషి చేయుటకు అమెరికా యువకులు శాంతిదళాలను ఏర్పాటు చేయాలని శ్రీ కెన్నడీ తన ఎన్నిక ప్రచారంలో ప్రకటించారు. ఆ పథకాలను అమలు జరుపుటకు తగు కార్యక్రమాలను సూచిస్తూ ప్రసీడెంటు బృందం త్వరలోనే తమ నివేదికను శ్రీ కెన్నడీకి సమర్పించనున్నారు.

క్రుశ్చేవ్‌తో సంప్రతింపులు

కెన్నడీ యోచన

వాషింగ్టన్, జనవరి 7

అమెరికా నూతనాధ్యక్షులు శ్రీ శ్రీ జాన్ కెన్నడీ ఈ నెల 20 వ తేదిన పదవీ స్వీకారం చేసిన వెంటనే రష్యాప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌తో సంభాషణలు నెరపవచ్చు.

అందుపై రష్యాప్రధాని అభిప్రాయం తెలుసుకోడానికి మాస్కోకు ఒక రాయబారిని పంపడానికి శ్రీ కెన్నడీ ఆలోచిస్తున్నారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తోంది.

రష్యా భవిష్యత్తు కార్యక్రమాన్ని తెలుసుకోడానికి అమెరికా నూతన పాలకవర్గము ప్రయత్నిస్తుంది.

నిన్నరాత్రి నూతనాధ్యక్షులు శ్రీ కెన్నెడి, విదేశాంగశాఖ సూచన కార్యదర్శులమధ్యజరిగిన సంభాషణలలో ఈ విషయం చర్చకువచ్చినది లేనిది తెలియడంలేదు.

రష్యాకుఒకరాయబారిని పంపించే విషయంమీదకు శ్రీకెన్నెడీతీవ్రంగా ఆలోచిస్తున్నారు. బహుశః ఆ రాయబారిశ్రీఅమ్‌రెల్ హెూంమన్ కావచ్చు.

సూత్రప్రాయంగా పంజాబీసుబా ఏర్పాటును ప్రధాని ఆమోదించాలి

శాంత ఫతేసింగ్ ప్రాణ రక్షణ విషయంలో నెహ్రూతో చర్చలకు మాస్టర్ తారాసింగ్‌రాక

సర్దార్‌నగర్, జనవరి 7

ప్రధాని నెహ్రూతో ప్రత్యేకంగా అత్యవసర సంప్రదింపులు జరుపుటకు అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ అమృతసర్ నించి ప్రత్యేక విమానంలో నేటి సాయంత్రం 6 గంటలకుఇక్కడకు చేరారు.

వారివెంట అకాలీదళం న్యాయ సలహాదారు సర్దార్ హర్చాన్ సింగ్, శాంత ఫతేసింగ్ సహ ప్రతినిధులు సర్దార్ హరచరణసింగ్, సేఠ్ రామనాథ్‌గారలు గూడ యిక్కడకు వచ్చారు.

ఈ రాత్రియే శ్రీ తారాసింగ్ ప్రధాని నెహ్రూను కలుసుకొని, తిరిగి యీ రాత్రి రాత్రికే విమానంలో అమృతసర్ వెళ్ళిపోతారు.

సర్దార్‌నగర్‌కు సంప్రదింపులకై బయలుదేరటానికి ముందు మాస్టర్ తారాసింగ్ ప్రజాసోషలిస్టునాయకుడు అశోకమెహతాతో అంతరంగిక సంప్రదింపులు జరిపారు.

'శాంతఫతేసింగ్ ప్రాణం కాపాడటమే యిప్పుడు అందరిని కదలిస్తున్న ప్రధానసమస్య. ఇతరసమస్యలన్నీ తర్వాత చూచుకోవచ్చు. ముందుగా శాంతఫతేసింగ్ ప్రాణం నిలబెట్టుకోవాలి' అని పత్రికా విలేకరులతో శ్రీ తారాసింగ్ యిక్కడ విమానాశ్రయంవద్ద పత్రికావిలేఖరులతో అన్నారు.

శాంతఫతేసింగ్ హృదయం చాలా సన్నగా కొట్టుకుంటున్నట్టు అమృతసర్ నుంచి వెలువడిన పైచిత్రాల ప్రకటన తెలుపుతోంది. ఫతేసింగ్ 21 రోజులక్రితం చేపట్టిన ప్రాయోపవేశం నాటికి యిప్పటికి 21 పౌండులు తూగం తగ్గారు. తన చెల్లెలుంచి నీళ్ళ గ్లాసును ఎత్తుకొని త్రాగే స్థితిలో తాడాయనిక ఈ ఉపవాసం వెలువడిన వైద్య సలహాలలో శ్రీ ఫతేసింగ్ రక్తపోటు 110.80, ఉష్ణగ్రత 97 డిగ్రీలు, నిమిషానికి హృదయస్పందన 24 సార్లు నాడి 82 సార్లు కొట్టుకుంటున్నది, అని ఉన్నది.

అమృతసర్ నించి బయలు దేరటానికి ముందు విమానాశ్రయంవద్ద శ్రీ తారాసింగ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ స్వర్ణాలయంలో దేవుని ఎదుట పంజాబీసుబా నిర్మాణంసూత్రప్రాయంగా అమోదించేదాకా దీక్షా విరమణ చేయబోనని శ్రీ ఫతేసింగ్ శపథం. ఈ నాడు ఆయన శపథానికి తిరుగులేదు. 'పంజాబీ సుబా సాధ్యాసాధ్యాలు తర్వాత చూచుకోవచ్చును ముందు సూత్రప్రాయంగా ప్రధాని నెహ్రూ ఆమోదించటం శ్రీ ఫతేసింగ్ దీక్షా విరమణకు అవసరం' అన్నాడు శ్రీ తారాసింగ్.

ఇతర రాష్ట్రాలవిషయంలో అనుసరించిన విధానాన్ని పంజాబీసుబా విషయంలోనూ ప్రభుత్వం అనుసరించాలని. అలా అంగీకరించకపోవటానికి కారణము లేదని శ్రీ ఫతేసింగ్ విశ్వాసం.

శ్రీ ఫతేసింగ్ ఆమరణాంతరదీక్ష చేయటకు దీనిని ప్రారంభించారు. అని శ్రీ తారాసింగ్ వివరించారు.

శాంత ఫతేసింగ్ ఆరోగ్య పరిస్థితి అత్యంత క్లిష్టదశలో ఉందనీ, ఆయన్ను కాపాడుకోటానికి 'ప్రధాని నెహ్రూ సూత్రప్రాయంగా పంజాబీ సుబాను ఆంగీకరించాలనీ శ్రీ తారాసింగ్ అన్నాడు.

కేంద్రలావోస్‌లోని 'బానా' కమ్యూనిస్టుల కైవశం

జార్ఖండ్‌మైదానంపై ప్రభుత్వదళాల దాడులు

వియన్‌టియేన్, జనవరి 6

కమ్యూనిస్టు అనుకూల సైన్యాలు నేడు కేంద్రలావోస్‌లోని 'బానా' అనే నగరాన్ని, 24 గంటలు పోరాటం తరువాత స్వాధీనం చేసుకొన్నాయి. ఈ నగర చుట్టుప్రక్కలలోని అరణ్య ప్రాంతంలో యీ పోరాటం జరిగింది.

కీలక ప్రాంతమైన క్వియంగ్ ఖాంగ్ తూర్పుభాగంలోని విమానాశ్రయాలన్నీ యీ నగరం అదీనంలో ఉన్నాయి ఈరాష్ట్రం దక్షిణ భాగంలోని ఒక విమానాశ్రయం మాత్రం ఇంకా ప్రభుత్వాధీనంలో ఉన్నది. మిగిలిన వన్నీ కమ్యూనిస్టు అనుకూల దళాల వశమైనాయి.

పశ్చిమత్య దళాలకు మందుగుండు సామాగ్రి అవసరమయినంతగా సరఫరా కావడంలేదు.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి లావోస్ అనుమతి

వియన్‌టియేన్, జనవరి 7

1954 జనీవా ఒప్పందం ప్రకారం లావోస్‌లో ఏర్పడిన అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం లావోస్ దాటడానికి లావోస్ ప్రభుత్వం అంగీకరించింది.

అయితే, యీ సంఘంలోని మూడు దేశాలు కలిసికూలాలనీ. లావోస్ విదేశాంగమంత్రి అనుమతిని ముందుగా పొందాలనీ షరతులు విధించారు.

సాంద్ర వ్యవసాయ పథకాల పరిశీలనకు ప్రత్యేక బృందం

శ్రీ శంకర్ అధ్యక్షులుగా నియామకం

న్యూఢిల్లీ, జనవరి 7

సాంద్ర వ్యవసాయ పథకం ప్రారంభమైన జిల్లాలలో వ్యవసాయ పథకాల నిర్వహణను అజమాయిషీ పెంచేందుకు ఒక కార్యాచరణ బృందాన్ని భారత వ్యవసాయమంత్రిత్వశాఖ నియమించింది.

ఈ కార్యాచరణ బృందానికి వ్యవసాయమంత్రిత్వశాఖలో ప్రత్యేక కార్యదర్శి శ్రీ వి. శంకర్ అధ్యక్షులుగా ఉంటారు.

వ్యవసాయశాఖ, సమాజాభివృద్ధి, సహకార శాఖల రాష్ట్రమంత్రి ప్రతినిధులు పశుసంవర్ధక, పశుసంరక్షణ శాఖలలో సభ్యులుగా ఉంటారు.

శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి గారికి స్మారక చిహ్నం

నగరసభలో పలువురి సూచనలు

హైదరాబాదు, జనవరి 7

తెలుగు, సంస్కృత భాషలకు బహుముఖ సేవచేసిన ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి జ్ఞాపకార్థం ఉచితరీతిని స్మారకచిహ్నం ఏర్పాటు చేయాలని నేడు శ్రీకృష్ణదేవరాయ భాషానిలయంలో జరిగిన స్మారకసభలో పలువురు వక్తలు ప్రసంగించారు.

ఈ సభ ఏకభాషా సంస్కృతి సంస్థల ఆధ్వర్యంలో జరిగింది. సభకు శ్రీ తాపి ధర్మారావు అధ్యక్షత వహించారు.

శ్రీ గిడుగు సీతాపతి ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రిగారు 200 పైగా గ్రంథాలు రచించి తెలుగు భాషకు అమోఘ సేవచేశారని అన్నారు. మహాభారతం మహాభాగవతం, రామాయణం మొదలైన ఉత్తమ గ్రంథాలు రచించి శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు ఖ్యాతి నార్జించిన మహా పండితులని శ్రీ సీతాపతి ప్రస్తుతించారు.

ఒక గ్రంథకర్త అనేక అంశాలపై 200 గ్రంథాలు రచించడం అపూర్వమని శ్రీ బోయిభీమన్న అన్నారు. శ్రీ కృష్ణమూర్తి శాస్త్రిగారు విశేషక్రమ లేకుండానే అతితేలికగా పద్య గద్య రచనలు చేయగలిగిన ప్రజ్ఞాశాలి అని శ్రీ దివాకర్ల వెంకటావధాని అన్నారు. రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ పై సంస్కృతంలో రచించిన గ్రంథమే శ్రీ కృష్ణమూర్తి శాస్త్రిగారు ఆఖరి రచన అని అన్నారు శ్రీ వెంకటావధాని.

శాస్త్రిగారి రచనల పైగోష్ఠి ఏర్పాటు చేయాలని శ్రీతాపి ధర్మారావు సూచించారు.

లక్నో, జనవరి 7

ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్‌ను జనవరి 11 న ఢిల్లీ వచ్చి కలుసుకోవలసినదిగా ప్రధాని నెహ్రూ తంతి ద్వారా ఆహ్వానించారు.

గుప్త మంత్రివర్గ విస్తరణపైన, ఉత్తర ప్రదేశ్ వ్యవహారాలపైన వీరుసంప్రదింపనున్నట్లుతెలుస్తున్నది

ఇండోనేషియాకు రష్యా ఆయుధాలు

మాస్కో, జనవరి 7

ఇండోనేషియాకు అత్యావసరమైన సూచన ఆయుధ పరికరాలు సమకూర్చే విషయంలో రష్యా, ఇండోనేషియాల మధ్య ఒక ఒడంబడికపై నేడు సంతకాలు జరిగినట్లు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

అదే ఏరకం ఆయుధాలు ఎన్నెన్ని, ఏసామాగ్రి ఎంతెంత ప్రమాణంలో సమకూర్చే విషయాలు లేవు. ఇండోనేషియా తరపున ఈ ఒడంబడికపై రక్షణ మంత్రి సంతకం చేశారు.

డ్యూరెండుకప్పు ఫుట్‌బాల్

సెమీఫైనల్సుకు హైదరాబాద్

న్యూఢిల్లీ, జనవరి 7

మైసూరు జట్టును ఒక్కగోలు తేడాతో ఓడించి, హైదరాబాదు సిటీ కాలేజి పాతవిద్యార్థుల జట్టు డ్యూరెండు కప్పు ఫుట్ బాల్ పోటీలలో సెమీ ఫైనల్సుకు వచ్చింది.

పంజాబ్ జట్టుపై కలకత్తా జట్టు ఒక గోలు తేడాతో గెలిచింది.

సమ్మెదార్లు సభలపై వున్న నిషేధాన్ని ధిక్కరించి సభలు జరుపుతున్నారు.

బెల్జియంలో సమ్మె

రైళ్ళ రాకపోకలకు అవరోధం

బ్రస్సెల్స్ జనవరి 7

బెల్జియంలో జరుగుతున్న సమ్మె ఇంకా సాగుతూనేఉన్నది. లిబ్రెవిల్లె యర్స్ నగరాలమధ్య రైళ్ళ రాకపోకలకు నేడు సమ్మెదార్లు తీవ్ర అవరోధాలు కల్పించారు. రైలు పట్టాలపై వున్న మీటలను తొడపెరికేయడంవల్ల, ఇంజను, మొదటి పెట్టె వట్టాలు తప్పుతాయి, కాని ప్రాణాపాయం ఏమీ జరగలేదు.

అసంతృప్తి చర్చలు

తారాసింగ్ ప్రకటన

సర్దార్‌నగర్, జనవరి 7

మాస్టర్ తారాసింగ్ ఒక రాత్రి ప్రధాని నెహ్రూతో కలుసుకొని, వారితో 150 నిముషాలు చర్చలు సాగించారు. సర్వసభ్యసమావేశంలో శ్రీ పంత్ గారు చేసిన ప్రసంగంపై చర్చించారు. ఈ చర్చలు తరువాత ఏమంత తృప్తికరంగా లేవని శ్రీ తారాసింగ్ విలేకరులతో అన్నారు. ఆ చర్చలలో ప్రధానంగా పంజాబీ సుబా గుర

పంచాంగం
ఆదివారం
8, జనవరి 1961

శ్రీ శార్వరి సంవత్సర పుష్య బహుళ షష్ఠి రాత్రి 7.7 వరకు ఉత్తర రాత్రి 1-27 వరకు వర్జ్యం ఉదయం 7-10 మొదలు 8.55 వరకు

వ్యాపారస్తులకు:- మార్కెట్టుకు పెలవు.

రైతులకు:- ఎరువులోలుటకు, పశువులను అమ్ముటకు, పొలము దున్నుటకు మంచిది. నూతన ప్రారంభములకు అనుకూలముకాదు మంచి చెడ్డలు:- వ్యాయామ పరిశ్రమకు, ఆటలకు మంచిది. ప్రయాణాలకు, పెద్దల సహాయము పొందుటకు, దబ్బులావాదేవీలకు నూతన కార్యక్రమాలకు మంచిదికాదు దన్నుధన నష్టము, మోసగింపబడుట. వివాదములు కలుగు అవకాశాలున్నవి.

అదృష్ట సంఖ్యలు:-8-4-1.

ఆంధ్రభూమి

ఆదివారం, జనవరి 8

భావనగర్ కాంగ్రెసు తీర్మానాలు

అఖిలభారత కాంగ్రెసు మహాసభ ఎన్నికల ప్రణాళిక ప్రాతిపదికను, తృతీయ ప్రణాళిక లక్ష్య, లక్షణాలను ఆమోదించినది. అంతర్జాతీయ పరిస్థితులపై సంప్రదాయ సమ్మతమైన తీర్మానాన్ని కూడా కాంగ్రెసు ప్రతినిధులు ఆమోదించారు. ఇంతవరకూ కాంగ్రెసు మహాసభలు భారత ప్రభుత్వ వైదేశిక విధానాన్ని ఆమోదించే తీర్మానాలను అంగీకరించడం జరుగుతున్నది. భావనగర్ సమావేశంలో ప్రత్యేకంగా "చైనా దురాక్రమణ" గురించిన తీర్మానం అంగీకరించబడ్డం గమనింపతగ్గ విషయం. ఇంతవరకూ భారత ప్రభుత్వం చైనా ఆక్రమించిన భారత భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకోవడంపై అంతస్పష్టంగా ప్రకటించలేదు. కాంగ్రెసు మహాసభ చైనా దురాక్రమణపై ఆమోదించిన తీర్మానాన్ని భారత ప్రభుత్వం ఎంతవరకు అంగీకరిస్తుందో, ఏ విధంగా అమలు జరుపుతుందో చూడాలి. చైనా ఆక్రమించిన భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకోవడం సైనిక చర్యలవల్లనే సాధ్యం. అందుకు భారత ప్రభుత్వం సిద్ధంగా లేదు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెసు మహాసభ ఈ తీర్మానాన్ని ఆమోదించిందేమో అన్న అనుమానం కలుగుచున్నది.

ఇక ఎన్నికల ప్రణాళిక పంచవర్ష ప్రణాళికల సారం అని చెప్పవచ్చును. తృతీయ పంచవర్ష ప్రణాళికా తీర్మానంపై జరిగిన చర్చ, ఎన్నికల ప్రణాళికపై జరిగిన చర్చ ఇంచుమించు ఒకే విధంగా వుండడానికి అదే కారణం. రెంటి లక్ష్యాలు సమాజంలోని ఆర్థిక అసమత్వాన్ని నిర్మూలించడమే. ఎన్నికల ప్రణాళికద్వారా కాంగ్రెసు ప్రజలకు చేస్తున్న వాగ్దానాలు ప్రజల ఆశయాలను ప్రతిరూపాలే. మహాసభల తీర్మానాలు [illegible] లను గాక [illegible] ప్రణాళికలకే ప్రాధాన్యం ఇవ్వడం జరుగుచున్నది.

తృతీయ ప్రణాళిక ముసాయిదా వివరాలను గాక, లక్ష్యాలను కాంగ్రెసు మహాసభ చర్చించింది. తృతీయ ప్రణాళిక ఇంకా ఖరారు కాలేదు. వివరాలను పార్లమెంటు, రాష్ట్రీయ శాసనసభలు ఇదివరకే చర్చించినవి. కాంగ్రెసు మహాసభ చర్చ కేవలం లాంఛనప్రాయమైనదే. కాంగ్రెసు మహాసభ ఆమోదించిన తీర్మానాలు ప్రభుత్వానికి సలహాలుగా మాత్రమే వుంటున్నవి. ఈ తీర్మానాలకు ప్రభుత్వాలు ఎంత విలువ ఇచ్చినా, విలువ ఏమీ ఇవ్వకపోయినా, కాంగ్రెసువాదులైనా ఆ తీర్మానాల అమలుకు నిరంతరం కృషి చేయవలసి వుంటుంది.

కాంగ్రెసులో, కార్యదర్శులు హెచ్చరించినట్లు, అధికారవాంఛ కారణంగా వర్గాలు ప్రబలుతున్నవి. అలాగే కాంగ్రెసువాదులలో కులాభిమానం కులతత్వంగా పరిణమించుతూ వుంది. వర్గాలు వ్యక్తుల అపేక్షలు, కాంక్షలు ఆధారంగా ఏర్పడితే, ఆ వర్గాల పోషణకు కులతత్వం అవసరమౌతున్నది. ఆశయాలు ఎంత విశాలమైనా, ఆదర్శాలు ఎంత ఉన్నతమైనవి అయినా దృక్పథం సంకుచితం కావడంవల్ల ప్రయోజనం లేకుండా పోతున్నది.

కాంగ్రెసు మహాసభ తీర్మానాలు, ఆ తీర్మానాలపై నాయకుల ప్రసంగాలు ప్రమాదాలపై హెచ్చరికలుగా మాత్రమే వుంటున్నవి గాన ఆ ప్రమాదాలను నివారించడానికిగాని, తొలగించడానికి గాని ఇవి తోడ్పడ్డంలేదు. కులతత్వం, మితతత్వంపై తీర్మానం ఆ తత్వాల నిర్మూలన మార్గాలను సూచించలేదు. కాంగ్రెసు మహాసభ తీర్మానాలు ప్రచారానికి పనికివస్తవేమో గాని, సమస్యల పరిష్కారానికి కార్యక్రమాన్ని రూపొందించి కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయలేకపోతున్నవి. ఈ లోపాన్ని సవరించేందుకు కార్యవర్గమైనా చర్యలు తీసుకోవలసి వుంటుంది.

'విద్యారణ్య' పాఠశాల
బాలబాలికల శిక్షణార్థం ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 6.

బాలబాలికల సౌకర్యార్థమై పార్లమెంటు సభ్యుడు శ్రీ రాజారామేశ్వర్రావు నివాసభవనంలో 'విద్యారణ్య' పాఠశాలకు ప్రారంభోత్సవం జరిగింది. విజయసామ్రాజ్య అస్థానకవి రాజకీయ తంత్రజ్ఞుడు అయిన విద్యారణ్యస్వామి పేరుమీద యీ పాఠశాలకు విద్యారణ్య బాలబాలికా పాఠశాల అని నామకరణం చేశారు.

రాజధాని నగరంలో విద్యాభివృద్ధికై పాఠశాలలు అధికం ఏర్పడవలసిన అవసరం ఉండటంవల్ల నూతనంగా ఈ పాఠశాలను ఏర్పాటు చేసినట్లు, శ్రీ శాంతారామేశ్వర్రావు, అతిథులకు స్వాగతమిస్తూ చెప్పారు.

ఆంగ్లం బోధనాభాషగా ఉంటుందనీ. అయితే హిందీ, తెలుగుభాషలలో విద్యార్థులకు మంచి పటుత్వాన్ని, కల్పించేందుకు కూడా తగినశ్రద్ధవహిస్తారనీ ఆమె అన్నారు. కొంతకాలం అయినతరువాత సంస్కృతభాషనుకూడా ప్రవేశపెడతామన్నారు.

కొత్తగూడెంలో నిర్మించదలచిన ఎరువుల యంత్రాగారం ప్రత్యేకాధికారి శ్రీ పి. యం. నాయక్ యీ పాఠశాలకు ప్రారంభోత్సవం చేశారు. బాలబాలికలకు శిక్షణ ఇచ్చేవారు అత్యున్నత ఆధ్యాత్మిక, భౌతిక లక్ష్యాలతోకూడి చేయాలని శ్రీ నాయక్ అన్నారు.

శ్రీ [illegible] దాస్ వందనసమర్పణ చేశారు.

మొబుటూకు స్వస్తి: కసవుబూ నిర్ణయం

కల్నల్ విధానాలు దేశానికి క్షేమకరం కాదని, తానే పాలనాధికారం వహించగలనని లేఖ

లియొపాల్డ్‌విల్లీ, జనవరి 6

కల్నల్ మొబుటూ అనుసరిస్తున్న విధానాలవీ కాంగో సమైక్యతకు, శాంతిసాధనకు దోహదకరంగాలేవుగనుకతానే సర్వాధికారాలూ స్వీకరించి, పాలనను నిర్వహించగలనని అధ్యక్షుడు కసవుబూ, కల్నల్‌కు లేఖ వ్రాసినట్లు రూఢిగా తెలుస్తున్నది.

ఈ వారంలో కివూరాష్ట్రాన్ని శ్రీ లుముంబా అనుచరులనుంచి పునర్వశం చేసుకోడానికి కల్నల్ మొబుటూ తీసుకున్న చర్యలన్నీ విఫలం కావడంతో, శ్రీ కసవుబూ ఈలేఖ వ్రాశారని తెలుస్తున్నది.

కివూ పై దండయాత్ర సన్నాహాలకు వెళ్ళి విఫలులైన మొబుటూ రెండురోజులక్రితమే రాజధానికి తిరిగి రావలసింది, ఇంకా రాలేదు. అతడు లులువాబర్గ్ లోవున్నందున అక్కడికే అధ్యక్షుని లేఖ వెళ్లింది.

శ్రీ మొబుటూ తనకు లోగడ సాయంచేస్తానని ప్రకటించిన దక్షిణ కాసై రాష్ట్రాధిపతి శ్రీ కలోంజీతో రెండుసార్లు చర్చలుజరిపినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలిసింది.

భవిష్యత్తులో

జనవరి 25న జరగాలని శ్రీ కసవుబూ ఏర్పాటుచేసిన సర్వపక్ష సమావేశం ఫలప్రదం కాజాలదని అభిజ్ఞులంటున్నారు.

కటాంగా అధ్యక్షుడు శ్రీ మోసే పోంబే, దక్షిణ కాసై అధినేత శ్రీ కలోంజీలు ఈ సమావేశానికి రాబోమని ప్రకటించారు. కల్నల్ మొబుటూ బలం అన్నిరంగాలలోను అన్నిరాష్ట్రాలలోను బలహీనపడుతున్నది. శ్రీ లుముంబా అనుచరుల బలం నానాటికి అధిష్ఠానం వహిస్తున్నది. అందువల్ల సంఘపక్షాల ప్రతినిధులూ, కసవుబూ కోరినట్లు సమావేశానికి రాబోరని వీరు వ్యాఖ్యానిస్తున్నారు.

లుముంబాను అరెస్టు చేసిన సైనికోన్నతాధికారి నిర్బంధం

లియొపాల్డ్‌విల్లీ, జనవరి 6

శ్రీ లుముంబాను అరెస్టుచేసిన కాంగో సైనికరహస్య రక్షణ శాఖాధికారి శ్రీ గిల్బర్ట్ పోంగోను శ్రీలుముంబా అనుచరులు అరెస్టు చేశారని రూఢిగాతెలుస్తున్నది.

కివూరాష్ట్రాన్ని శ్రీ మొబుటూ తరపున ఈ వారంలో జరిగిన యుద్ధతంత్రాలను ఈ పోంగోగారే అధినేతగా వ్యవహరించారు. అతని ప్రయత్నాలన్నీ విఫలంచేసి స్టాన్లీ విల్లీ ప్రభుత్వసైనికులు అతనిని నిర్బంధించి, తమ రాజధానికి తీసుకు వచ్చారు.

నిర్బంధంలోవున్న శ్రీ పోంగో కల్నల్ మొబుటూ ఖైదుచేసిన శ్రీ లుముంబాను వెంటనే విడుదల చెయ్యాలని కోరుతూ సందేశం పంపించాడనికూడ తెలుస్తున్నది.

శ్రీ పోంగో తానొక వాఙ్మూలాన్ని రికార్డు చేశానని, దాన్ని స్టానే విల్లీ రేడియో ప్రసారం చేస్తుందని శ్రీ లుముంబాను విడుదల చేయవలసిందిగా విజ్ఞప్తి చేశానని కాంగోలో అధ్యక్షునికి, ఐక్యరాజ్య సమితికి తంతిద్వారా తెలియజేశారు.

ఈ వాఙ్మూలం ఇంకా ప్రసారం కాలేదు. అయితే అందులో శ్రీ పోంగో "కర్నల్ మొబుటూ సామ్రాజ్యవాదుల కుట్రలలో భాగస్వామి" యని ఆరోపించినట్లు తెలుస్తుంది.

శ్రీ పోంగో తోపాటు కివూపైకి దాడి చేయ ప్రయత్నించిన మరొక 160 మందిని కూడా శ్రీ లుముంబాను చరపైన్యం అరెస్టు చేసింది.

కివూలో పరిస్థితి ఇప్పుడు ప్రశాంతంగా వున్నదని సమితి కార్యాలయం ప్రకటించింది. ఇటీవల అరెస్టయిన యూరోపియనులను వదిలివేశారు సమితివారు నైజీరియా ఇండోనీషియా దళాలను కివూకు పంపిస్తున్నారు. కివోలో బంధుమిత్రులను చూడ్డానికి ఇక్కడనుంచి యూరోపియన్ దేశాల దౌత్య ప్రతినిధులు వెళ్ళగలరని తెలుస్తున్నది

డాగ్ హామర్షెల్డ్

ఇక్కడ సంప్రదింపులు ముగించుకుని సమితి ఉన్నత కార్యదర్శి శ్రీ డాగ్ ఈ వేళ దక్షిణాఫ్రికా యాత్రార్థం ప్రెటోరియాకు వెళ్ళారు. ఆయన దోవలో కటాంగా రాష్ట్రంలోని సమితి సావరమైన కామినాలో కొద్దిసేపు ఆగుతారు.

ఆఫ్రికా దేశాల శిఖరాగ్ర సమావేశం
వివిధఅంశాలపై సంప్రదింపులు

కానట్లాంకా, జనవరి 6

ఆరు ఆఫ్రికా దేశాల అగ్రనాయకులు అల్జీరియా జాతీయోద్యమ ప్రతినిధులు, శ్రీ లంక ప్రతినిధులు నేడిచ్చట 7 గంటలు సమావేశాలు జరిపారు. గత అర్ధరాత్రివరకు యీసమావేశాలు జరుగుతూనే ఉన్నాయి. సహారాలో ఫ్రెంచి అణ్వస్త్ర పరీక్ష, మారిటోనియా సహారా రాష్ట్రం, దక్షిణాఫ్రికా ఆఫ్రికా ఐక్యత మొదలైన అంశాలపై చర్చించారు.

సలుగురు సభ్యులుగల ఒక పరిశీలక సంఘం ఆఫ్రికా నాయకులను కలుసుకొనేందుకు రువాండా ఉరుండినుంచి రాగా అనుకోకుండా రువాండా-ఉరుండీ ప్రాంతంపై బెల్జియన్ ధర్మకర్తృత్వసంఘ సమన్వయనుకూడా చర్చిసియాంశయాలలో చేర్చారు.

అంతకు ముందు కాంగో విధానంపై యీ శిఖరాగ్ర సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరింది. మనకూడా తన సైన్యాలను కాంగోనుంచి ఉపసంహరించు కోడానికి అంగీకరించింది.

కాస్ట్రో ప్రభుత్వంపై తిరుగుబాటుయత్నం

అంటూ నియోఆయత్తమౌతున్నారని విప్లవ సంఘ ప్రతినిధి వెల్లడి

న్యూయార్క్, జనవరి 6

క్యూబాలోని ప్రస్తుత ప్రభుత్వంపై త్వరలోనే తిరుగుబాటును కొనసాగించబోతున్నట్లు క్యూబా వ్యతిరేక వ్యవస్థాపక విప్లవసంఘ అధికారి ఒకరు న్యూయార్క్‌లో చిన్న వెల్లడించారు.

ఆ పక్షానికి క్యూబా మాజీప్రధాని డాక్టర్ మాన్యుల్ అంటోనియో డి వరోనా అధ్యక్షులు. ఆ పక్ష న్యూయార్క్ ప్రతినిధి శ్రీ పెనాక్ పెర్జియో ఎపారికియో తాను ఫిబ్రవరి మొదటివారంలో క్యూబా చేరబోతున్నట్లు ప్రకటించారు.

పశ్చిమఖండాలనుండి త్వరలోనే క్యూబాపై దండెత్తబోతున్నట్లు ఆయన వెల్లడించి, అయితే ఆ దండయాత్ర అమెరికా భూభాగంనుండి మటుకు జరగదని ఆయన ప్రకటించారు.

తనపక్షం క్యూబాలో అనేక విప్లవకర కార్యాలను కొనసాగిస్తున్నదనీ, అందువల్ల కాస్ట్రో ప్రభుత్వం ఆర్థిక దుస్థితిని ఎదుర్కోవడం, జరుగుతుందన్నారు. తాము అక్కడికివేరేవలె అక్కడ విప్లవజ్వాలలు చెలరేగకతప్పదనికూడా ఆయన వెల్లడించారు.

మొరాకో రాజు పర్యటన వాయిదా

న్యూఢిల్లీ జనవరి 6

జనవరి 11 నుంచి మొరాకో రాజు భారతదేశ పర్యటన ప్రారంభిస్తారని ఇదివరలో కార్యక్రమం నిర్ణయించారు. కాని ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశం అయిపోగానే-వారికి ఆపరేషన్ జరగటంవల్ల ప్రస్తుతానికి వారికార్యక్రమం వాయిదా పడింది.

ఆల్జీరియాలో ఓటింగ్
డిగాల్ విధానంపై జనవాక్య సేకరణ

అల్జియర్సు, జనవరి 7

అల్జీరియాకు స్వయం నిర్ణయాధికారం యివ్వాలనేడిగాల్ విధానంపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనుటకు నిన్న పోలింగ్ ప్రారంభమైనది.

అల్జీరియాలోని మూడు వంతుల పట్టణాలలోను. గ్రామాలలోను ఓటింగ్ కేంద్రాలను నెలకొల్పారు. ఈ ఓటింగు మూడు రోజుల పాటు కొనసాగుతుంది. ఓటర్లకు సైనిక రక్షణ కల్పించుటకు గాను ఆఏర్పాటు చేశారు.

ఉదయంగం. 7 లకల్లా ఓటింగు ప్రారంభ మైందని. గ్రామప్రాంతాల నుంచి వచ్చిన వార్తలను బట్టి ఓటింగు మంద కొడిగా సాగుచున్నట్లు తెలుస్తున్నది లోగడ ఎన్నికలు జరిగినప్పుడు కూడా ప్రారంభంలో ఓటింగ్ మంద కొడిగా వున్నా అపరాహ్నమైన తర్వాత చురుకుగా సాగేది.

* * *

అల్జీరియా ప్రజల పోరాటానికి సానుభూతి

సర్దార్‌నగర్. జనవరి 6

జాతీయ కాంగ్రెస్ 66 వ మహాసభ ప్రతినిధుల ప్రత్యేక సమావేశంలో నేటిరాత్రి, అల్జీరియా ప్రజల స్వాతంత్ర్యపోరాటానికి భారతదేశ సంపూర్ణ సహకారాన్ని పునరుద్ఘాటించారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డి, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ యు. యన్. ఢేబర్ యీ సభలో ప్రసంగించారు.

అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాన్ని భారతదేశం గుర్తిస్తే, అల్జీరియా స్వాతంత్ర్య పోరాటానికి దోహదకారి కాగలదని అల్జీరియా ప్రతినిధి శ్రీ పెరీ కుల్లాల్ అన్నారు.

విదేశీ ప్రభుత్వాల అధీనంలో ఉన్న ప్రజలు స్వాతంత్ర్యం పొందాలనీ మొదటినుంచీ భారతదేశం అనక్తి చూపుతున్నట్లు శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

సామ్రాజ్యవాదం అంతరించకపోతే ప్రపంచంలో శాంతి, రక్షణ ఉండదనీ శ్రీ ఢేబర్ అన్నారు.

ప్రపంచానికి స్వాంత్ర్య జ్యోతిచూపిన ఫ్రాన్సు అల్జీరియా ప్రజలకు స్వేచ్ఛ నిరాకరించడం దురదృష్టమన్నారు.

రష్యా, యుగోస్లేవియాలు అల్జీరియా తాత్కాలికప్రభుత్వాన్ని గుర్తించడంవల్ల, అల్జీరియా ప్రజల స్వాతంత్ర్యోద్యమానికి బలం చేకూరినదనీ, నిజమైన జనవాక్య సేకరణ ద్వారా అల్జీరియా - ఫ్రాన్సు సంబంధాలను పరిష్కరించుకోటానికితమకు అభ్యంతరంలేదనీ శ్రీ గుల్లాల్ అన్నారు.

లావోస్‌పై దురాక్రమణ
అరికట్టేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని చైనా ప్రధాని హెచ్చరిక

రంగూన్, జనవరి 6

శాంతికాముక దేశాలన్నీ లావోస్‌పై దురాక్రమణను అరికట్టేందుకు సత్వరచర్యలు తీసుకోవాలని చైనా ప్రధాని చౌ-ఎన్-లయ్ నేడు విజ్ఞప్తి చేశారు.

80 వేల మంది బర్మా ప్రజలు హాజరైన సభలో చౌ ప్రసంగించారు.

లావోస్ పరిస్థితి అందోళనకరంగా ఉన్నదనీ, శాంతియుతంగా యీ సమస్యను పరిష్కరించాలనీ చౌ అన్నారు.

లావోస్ అంతరంగిక వ్యవహారాలలో సాయుధ జోక్యాలను చైనా ఖండించినదనీ, యిలాంటి జోక్యంవల్ల అంతర్యుద్ధ ప్రమాదమున్నదనీ, దాని వల్ల ఇండో-చైనా శాంతికి భంగం కలుగుతుందనీ ఆయన హెచ్చరించారు.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ప్రజలు సామ్రాజ్యవాదాన్ని అంతమొందించటానికి దృఢ నిశ్చయులై ఉన్నారనీ, అయితే సామ్రాజ్యవాదులు బుద్ధిపూర్వకంగా స్వాతంత్ర్యప్రదానం చేయరనీ అన్నారు.

సామ్రాజ్యవాదుల జోక్యంవల్ల ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. అనేక సందర్భాలలో యుద్ధ ఏర్పాట్లు కొనసాగటం స్పష్టంగా కన్పిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

లావోస్ సమస్యను లావోస్ ప్రజలే పరిష్కరించుకోవాలికాని విదేశాల జోక్యం పనికిరాదని చైనా ప్రజలు భావిస్తున్నట్లు చైనా ప్రధాని అన్నారు.

కెనడా అభ్యర్థన

అట్టవా, జనవరి 6

లావోస్ పరిస్థితిని పరిశీలించటానికిగాను ఉన్నతస్థాయి పర్యవేక్షకులను పంపవలసినదిగా కెనడా ఇండియా, స్విట్జర్లండలను కోరినట్లు ఇచ్చటి వార్తాసంస్థ ఒక వార్తను ప్రకటించినది. 1954లో లావోస్ పర్యవేక్షకసంఘంలో సభ్యులుగా ఉన్నవారు తిరిగి రావాలని కెనడా విదేశాంగమంత్రిచేసిన సూచన ఆ దేశాల విదేశాంగ శాఖలకు పంపబడినదని ఈ వార్తసంస్థ ప్రకటించినది.

రష్యాకు హెచ్చరిక

బాంకాక్, జనవరి 5

లావోస్‌లోని ప్రభుత్వ వ్యతిరేకులకు రష్యా ఆయుధాల సరఫరాను కొనసాగించిన పక్షంలో ఆదేశంతో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొనగలమని లావోస్‌పబ్లిక్‌వర్క్సు మంత్రి బంపన్ పాన్యా నేడిక్కడ హెచ్చరించారు.

సమితిలో లావోస్ సమస్యపైజరిగే చర్చలో పాల్గొనడానికి న్యూయార్క్ వెళ్ళే ముందు విలేకరుల గోష్ఠిలో పాన్యా ప్రసంగిస్తూ లావోస్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి ఇంకా అవకాశం ఉన్నదన్న విశ్వాసాన్ని ప్రకటించారు. సహాయానికి తాము సీటో రాజ్య కూటమికి విజ్ఞప్తి చేసే ప్రసక్తిలేదని ఆయన అన్నారు. బాన్‌ఓమ్ తటస్థ విదేశాంగ నీతిని అవలంబించ గలరని ఆయన వివరించారు.

అమెరికా జోక్యం
ఉత్తర వియత్నాం విమర్శ

కాన్పూరు, జనవరి 6

లావోస్ తిరుగుబాటు దారులకు తమ ప్రభుత్వం సహాయం చేస్తుందన్న వార్తలను ఖండించి, అంతర్జాతీయ పర్యవేక్షక సంఘ పునరుద్ధరణ జరగాలని భారతదేశంలో ఉత్తర వియత్నాం కన్సెల్ జనరల్ శ్రీ న్యూయిన్ ద్యుయిటన్‌నిన్న అన్నారు.

సాంఘిక సాంస్కృతి సంఘమైన అంతర్జాతీయ కేంద్రం నిన్న ఇక్కడ ఏర్పాటు చేసిన సన్మాన సభలో మాట్లాడుతూ శ్రీ ద్యుయిటన్ పై విధంగా అన్నారు.

అమెరికా జోక్యం వల్లనే లావోస్ పరిస్థితి ఇంత అధ్వాన్న స్థితికి దిగజారిపోయిందని ఆయన అన్నారు. దక్షిణ వియత్నాంలో ఫ్రెంచి సామ్రాజ్యత్వం నశించి అమెరికా సామ్రాజ్యత్వం నెలకొన్నదన్నారు.

ఉత్తర వియత్నాంకు రష్యా చేస్తున్న సహాయాన్ని గురించి ప్రశ్నించగా తమ దేశ ఆర్థికాభివృద్ధి కోరకు ఎలాంటి స్వార్థేచ్ఛ లేకుండా రష్యాచేస్తున్న సహాయాన్ని సామ్రాజ్యవాదులైన అమెరికా సహాయంతో పోల్చరాదని ఆయన అన్నారు.

లావోస్ పర్యవేక్ష సంఘ అధ్యక్షులుగా భారత దేశానికి జెనీవా ఒప్పందం అమలు చేయడంలో ఎక్కువ బాధ్యత లున్నాయని, ప్రస్తుత పరిస్థితులను ఇలానే కొనసాగనిస్తే ప్రపంచశాంతికి ప్రమాదం వాటిల్లగలదని అందువల్ల పర్యవేక్షక సంఘ పునరుద్ధరణ అత్యవసరమని ఆయన అన్నారు.

బ్రిటిష్ రాణి నేపాల్‌పోరాదు
మహేంద్ర చర్యకు నిరసనగా బ్రిటిష్ పార్లమెంటు సభ్యుల సూచన

లండన్, జనవరి 6

బ్రిటిష్ లేబర్ పక్ష ప్రముఖులు శ్రీ హెన్నర్ బ్రాక్వే, శ్రీ జాన్ స్టోన్ హౌస్‌లు నేడు ప్రధాని మాక్మిలన్‌కు ఒక లేఖ వ్రాస్తూ "రాణి ఈ నెలలో ఇండియా సందర్శనకు వెళ్ళినప్పుడు నేపాల్ వెళ్ళకుండా నచ్చచెప్పవలసిం" దని కోరారు.

నేపాల్ రాజ ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని రద్దు చేసిన అనంతరం ఏర్పడిన పరిస్థితులను గుర్తించి. కామన్వెల్తు పౌరులు అందోళన ప్రకటిస్తున్నారని రాణి అచ్చటికి వెళ్ళడం అమెకూ, రాజకీయాలకూ శ్రేయం కాదని వారి లేఖలో వ్రాశారు.

భారత చలన చిత్రోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 6

అక్టోబరు-నవంబరు నెలలలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం జరపాలని ఫిలిం పరిశ్రమలో సంప్రదించి భారత ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర సమాచార రేడియో మంత్రివర్గశాఖ యీవారోక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. కేంద్ర సమాచార, రేడియో మంత్రిత్వశాఖలోని ఉత్సవ డైరెక్టరేటు దీనిని నిర్వహిస్తుంది.

ఈ ఉత్సవంలో పోటీ వుండదు. అన్నిదేశాలూ పాల్గొనవచ్చును. ప్రతి దేశమూ రెండేసి కథాచిత్రాలనూ, రెండేసి చిన్నచిన్న చిత్రాలనూ పంపుకోవచ్చును. అవి 1960 జనవరి 1 తరువాత తీసిన చిత్రాలై వుండాలి లేదా విడుదలచేసినవై వుండాలి. వాటికి అధికార స్వాతి నిధివర్గం ప్రాతినిధ్యం వుండాలి.

ఈ చలన చిత్రోత్సవానికి న్యూఢిల్లీలో ప్రారంభోత్సవం జరుగుతుంది. ఆ తరువాత ఆ చిత్రాలు కలకత్తా, మద్రాసు, బొంబాయి నగరాలలో ఒక్కొక్క కేంద్రంలో వారంరోజుల చొప్పున ప్రదర్శించుతారు.

జనవాణి

ఎరువుల ఫ్యాక్టరీలు: రాష్ట్ర పారిశ్రామిక విధానం

ఆర్యా,

ఎరువుల ఫ్యాక్టరీల స్థాపన విషయంలో మన రాష్ట్రప్రభుత్వంయొక్క దృక్పథం ఇంతవరకూ ఒకదారిన పడ్డట్టు కనిపించదు. పరిస్థితులు అన్నీ అస్పష్టంగానే వున్నవి. అటు విశాఖపట్నంవద్ద ఫాక్టరీ స్థాపనవిషయంగానీ ఇటు కొత్తగూడెంవద్ద ఫాక్టరీ స్థాపనవిషయంగానీ యింకా ఎట్టి స్థిరమయిన దృఢమయిన నిర్ణయం జరిగిగానీ, ఒక నిర్ణీతకార్యక్రమం వాటి స్థాపన, ఉత్పత్తి విషయంలో అనుసరించబడుతున్నట్లుగా తోచదు. ఈ రోజు "ఆంధ్ర భూమి" సంపాదకీయంగూడా యీ అనుమానాలనే స్థూలంగా నూచిస్తోంది.

మనది వ్యవసాయక రాష్ట్రం. జాగ్రత్త సిద్ధం. వ్యవసాయానికి ముఖ్యమయిన వాటిల్లో ఎరువులు గూడా ఒకటి అనేది అందరికీ తెలిసిన విషయమే ఆ ఎరువులే మనకు సరిఅయిన టయిముకు అందటం లేదనే విషయమూ, మనకు చాలకుండా వున్నవన్న విషయముగూడా అందరూ అంగీకరించనదే. అందువలన మన రాష్ట్రంలో ఒక ఎరువుల ఫ్యాక్టరీని కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో స్థాపించాలని మనమూ, మన ప్రభుత్వమూ అందోళనచేసిన విషయంగూడా అందర్యూహరిగినదే. కానీ కేంద్రప్రభుత్వం మన అభ్యర్థనను నమ్మతించలేదనేది కూడా మనకు తెలిసినవిషయమే. పోనీ కేంద్రం స్థాపించకపోతే మానె మనమే ఒక ఫాక్టరీని స్వంతంగా స్థాపించుకుందామని మన ప్రభుత్వం ముందుకు వచ్చింది. కొంతవరకూ కృషి జరిపింది. కానీ తన కృషి ఎంతవరకు వచ్చింది? ఎప్పుడు ఫాక్టరీ స్థాపన జరుగుతుంది? ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభం అవుతుంది? అనే వాటికి ఇంతవరకూ నాటిఅయిన సమాధానాలు మనప్రభుత్వం యివ్వలేదు. మౌనంగావుంది. దీనినిబట్టి మనకు అనేక అనుమానాలు కలుగుతున్నై. అసలు ఫాక్టరీ స్థాపన జరుగుతుందా? ఎప్పుడు? అనేవి. వీటికి మన ప్రభుత్వం సమాధానాలు యిస్తుందని ఆశిద్దాం.

ప్రతిసంవత్సరానికి మనరాష్ట్రంలోని వ్యవసాయక భూములసంఖ్య వందల వేలయకరాలలో పెరుగుతోంది. దీనికితోడు ఎరువుల వస్తయిగూడా అదేరీతంలో పెరుగకపోతే వ్యవసాయం దెబ్బతింటుంది. వ్యవసాయం దెబ్బతింటే మనరాష్ట్రప్రభుత్వమే గాక మనదేశమే అనేక కష్టనష్టాలకు గురికావలసివస్తుంది.

కాబట్టి త్వరలో ఇటు ప్రభుత్వరంగంలోని కొత్తగూడెం ఫాక్టరీని అటు ప్రయివేటురంగంలోని విశాఖపట్నం ఫాక్టరీని స్థాపించుటకు ప్రభుత్వం తాబేటివడకను విడిశరవేగంతో పరుగెడుతుందని ఆశిద్దాం.

కనీసం మూడవపంచవర్ష ప్రణాళిక మొదటిభాగంలోనయినా రెండు ఫాక్టరీలకూ శంకుస్థాపన జరుగుతుందనీ. ఆ ప్రణాళిక ముగిసేలోగా యీ రెండు ఫ్యాక్టరీలూ ఉత్పత్తిని ప్రారంభిస్తవనీ ఆశిద్దాం.

బోధన్ న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీ

బోధన్‌లో న్యూస్‌ప్రింటు ఫ్యాక్టరీ స్థాపన విషయంలోగూడా మనప్రభుత్వం తన పూర్వపు నిర్ణయాన్ని మార్చుకుని ప్రయివేటు పారిశ్రామిక వేత్తలకు ఆ ఫాక్టరీని స్థాపించుటకు వదలివేసిందని తెలుస్తోంది యీరోజు 'ఆంధ్రభూమి' సంపాదకీయంద్వారా. ఇది అత్యంత విచారకరం.

బోధన్‌లో న్యూసుప్రింటు తయారుకు కావలసిన ముడిసరుకులు చవకగా పుష్కలంగా లభించగలవు అక్కడున్న ప్రభుత్వపు నిజాం పంచదార ఫాక్టరీలో వృథాగా పోతున్న చెరుకుపిప్పి యీ కాకితం మిల్లుకు ముడిసరుకుగా పనికివస్తుంది. అదీగాక బోధన్ చుట్టుప్రక్కలనున్న అడవిలో వెదురుకలవ పుష్కలంగా దొరుకుతవి. ఈ సహజ సంపదలను మన ప్రభుత్వమె ఉపయోగించుకుంటే మనకు న్యూస్‌ప్రింటు చవకగా తయారు అవుతుంది. అదీగాక ప్రస్తుతం మన రాష్ట్రంలోని వార్తా పత్రికలూ, ప్రచురణ కర్తలూ న్యూస్ ప్రింటు కోటాల కోసరమై బొంబాయి చుట్టూతా మద్రాసుచుట్టూతా తిరగలేక నానా యాతనలూ పడుతున్నారు. బోలెడంత డబ్బూ కాలమూ వృథాఅవుతోంది. ఈ ప్యాక్టరీని తిర్వహించటం ప్రయివేటు పరిశ్రమాధిపతుల కన్నా ప్రభుత్వానికే అతి సులభమూ, లాభదాయకమూ తమ నిజాం సుగర్ ఫ్యాక్టరీలోని డెరుకు పిప్పినీ, తమ స్వంత అడవిలలోని వెదురునూ ఉపయోగించుమని కాకిత వృత్తిచేస్తే ఆ కాకితం నెలగుండా చవుకగా వుంటుంది. ఈ పనతులన్నీవున్నవిగాబట్టి ప్రయివేటు పారిశ్రామిక వేత్తలు అక్కడ న్యూస్ ప్రింటు ఫ్యాక్టరీ స్థాపనకు ముందుకు వస్తున్నారు. అక్కడ కాకితంతయారు చేయటం చవుకగా అవుతుంది. లాభాలు హెచ్చుగా సంపాదించవచ్చునని ఆలోచనతో వారు ముందుకు వస్తున్నారు. కాబట్టి వారికి మనముడి సరుకునూ మన ఇసలీ సంపదనూ కొల్లగొట్టే అవకాశాన్ని కలిగించరని మనం ఆశిద్దాం. ఈ విషయంలోగ

ఆంధ్రభూమి

ఆదివారం 8-1-1961

జానుతెనుగు తీరుతెన్నులు-7

ఆంధ్రభాష, జానుతెనుగులు విభిన్నాలా? అభిన్నాలా?

తత్సమ తద్భవ దేశిపద జాలంతో కూడిన భాష ఆంధ్రభాష అన బడుతుందని ప్రౌఢవ్యాకరణ కర్త నిర్వచించారు. జాను తెనుగంటే తద్భవ పదాలు మిళితంకాని అచ్చ తెలుగు. అనగా దేశి తెలుగు అని అర్థం చెప్పకొనకుండా తత్సమ తద్భవ దేశి పదాలతో మిళితమైన భాషేనని అర్థం చెప్పికొన్నప్పుడు ప్రౌఢ వ్యాకరణకర్త నిర్వచించిన మామూలు ఆంధ్రభాషే జాను తెనుగవుతుందన్న మాట. వాక్యాని కెన్ని తత్సమ పదాలు – ఎన్ని తద్భవ పదాలు–ఎన్ని దేశ్యపదాలుండాలి? వ్రతి వాక్యంలోనూ అయా పదాలుండాలా? అక్కరలేదా? అన్న ప్రశ్నలతో అయా పదాలు నిర్వివక్షగా ప్రయోగించ వచ్చునన్న సమాధానరూపొందగా కేవల తత్సమ పదాలతో పేజీలకు పేజీలు వ్రాసినా జాను తెనుగే అయి కేవల తద్భవ పదాలతో పేజీలకు పేజీలే వ్రాసినా జానుతెనుగే అయి కేవల దేశి పదాలతో పేజీలకు పేజీలే వ్రాసినా జాను తెనుగే అవుతుందన్నమాట గదా! లోగడ ప్రకటించిన ఆరువ్యాసాల లోనూ జానుతెనుగు నిర్వచన సందర్భంగా బసవపురాణ–పండితారాధ్య చరిత్ర–వృషాధిప శతకాలను పరిశీలించాము. ఇంక ఆంధ్రదేశంలో యే ఒకరిద్దరి దృష్టి పథంలోనూ పడి కేవలం అప్రసిద్ధాలుగా, అసూర్యంపశ్యలుగా ఉన్న పాల్కురికి సోమనాథుని ఇతర ఆంధ్రభాషా రచనలలోని భాషను గురించి యీ వ్యాసంలో తెల్పుకుందాము.

బసవ పురాణ–వృషాధిప శతక–పండితారాధ్య చరిత్రలు కాక సోమన ఆంధ్రభాషలో రచియించిన యితర గ్రంథాలివి. (1) బసవాష్టకం–(2) బసవోదాహరణం–(3) బసవరగడ–(4) చెన్నమల్లు సీసములు–(5) అనుభవ సారము–(6) బసవపంచకము–(7) చతుర్వేదసారము.

అష్టకాలు – ఉదాహరణ కావ్యం రకనల్లో సోమనాథుడే మొట్టమొదటి వాడని నేటి వరకూ పెక్కురు భావిస్తున్నారు. కేవలం అష్టకాలే కావు ఉదాహరణ కావ్యాలే కావు అనేక విధాలైన వివిధ–రచనలు సోమన్నకు పూర్వులలోనే వెలసినట్లుపోమన్నే వ్యయంగా పండితారాధ్య చరిత్రలో ఉట్టాంకిస్తున్నాడు.

అంచిత బాణగద్యాక్షరగద్య
పంచగద్యాదులున్ బటు
గణాడంబ
రంబు వర్ణాడంబరంబు
వ్యాసాష్ట
శతంబును శ్రీ నీలకంఠ స్తవంబు
శ్రీ రుద్రకవచంబు శార
భంబును, మ
యూరస్తవము, హలాయుధ,
మనామయము
మలహణంబును, మహి
మ్నంబనుస్తవము
మలయ రాజీయంబు, మౌని
దండకము
స్తుతిమూలమగు మహాస్తోత్ర
సూత్రముల
శతకంబు, శివతత్త్వ
సారంబు, దీప
కళిక, మహానాటకము,
సుదాహరణ
ములు, రుద్రమహిమయు,
ముక్తకావళులు
గీత సూక్తములు, భృంగీ
స్తవంబులు, పు
రాతన ముని ముఖ్యరచి
తాష్టకములు
హరలీల, రుద్రసహస్ర
నామాదు
లరుదొంద చదువుకు
నంకంబు వారు

(పం.చ.రెం.భా-438 పుట)

కాబట్టి ఆంధ్ర భాషలో ఉదాహరణ కావ్యాది లఘు కృతుల రచనలో సోమన్న మొదటి వాడన్న భావం పరికాదని తేల్తుంది. అయితే యీ లఘు కృతుల రచనలో సోమనయే భాషను ప్రయోగించాడో యెటువంటి భాషను ప్రయోగించాడో పరిశీలించి ఆ భాష కత తేమని పేరు పెటాలో అనలలా పేరుపెట్టి భాషను నిర్దేశించాడా లేదా పరిశీలించుదాము. సోమన్న రచించిన యితర గ్రంథాలలో బసవాష్టకం ఒకటి. యిది యెనిమిదే యెనిమిది మాలినీ వృత్తాలతో ఉన్న లఘు కృతి. ఇది యెనిమిది పద్యాలతో అలరారేది కాబట్టి అష్టకం అనబడింది. ఈ అష్టకంలో ఉన్న యెనిమిది అష్టకాలలోను తద్భవపద మైన బసవ శబ్దాన్ని తప్ప మచ్చుకైనా మరొక్క దేశి పదాన్నిగాని తద్భవ పదాన్నిగాని ప్రయోగించలేదు.

జయ జయ బసవేశా సత్య
సద్భక్తివాసా
జయజయ శివగోత్రా సత్త్వరా
జైకపాత్రా
జయ జయ భవమారా శార్దూలై
కాంగదీరా
జయ జయ బసవాఖ్యా సం
విద్యాశ్చర్య సౌఖ్యా

అన్న పదతిలో కేవల తాత్సమిక భాషామయాలుగానే రచియించాడు. కేలం యీ లఘుకృతి యెనిమిది పద్యాలుగల స్తోత్రపరమైనది కాబట్టి యిందులో భాషా విషయికంగా అతడు చెప్పవలసిందీ లేదు. చెప్పగలిగిందీలేదు జానుతెనుగంటే తత్సమతద్భవ దేశి పదజాలంతో కూడిన భాషఅని సిద్ధాంతం చేసుకొన్నప్పుడు నిర్వివక్షతో కేవల తాత్సమిక భాషామయమైన రచనకూడా జానుతెనుగు రచనే అవుతుంది కాబట్టి బసవశబ్దం మినహాగా అన్నీ సంస్కృత సమ పదాలతో అవతరించిన బసవాష్టకం జాను తెనుగు రచనే అవుతుందన్న మాట కదూ!

సోమన్న రెండవ లఘుకృతి బసవోదాహరణం. సంబోధనతో సహా కలిపితే వచ్చే అష్టవిభక్తులలోనూ ప్రతివిభక్తినీ వినియోగించి ఒక వృత్తం-ఒక కళిక–ఒక ఉత్కళికగా రచియించి సార్వవిభక్తికంగా ఒక వృత్తాన్ని నిర్మిస్తే మొత్తం యిరవై యైదు పద్యాలతో రూపొందేదే ఉదాహరణకావ్యం. సోమన రచియించిన యీ బసవోదాహరణంలో అక్కడక్కడా దేశితద్భవ పదాలు ప్రయోగించినా సంస్కృత సమ పదాలనే అత్యధికంగా ప్రయోగించాడు

శ్రీ గురులింగ తత్పరు
డశేషజగన్నిధి శుద్ధతత్త్వ సం
యోగసుఖ ప్రపూర్తి
పృథుభోత్తమమూర్తి యుదాత్త
కీర్తిది
వ్యాధ్వప్రదుర్మార్గపర్తి బసవయ్య
కృపాంబుధి మాకు భక్తి సం
భోగములన్ బ్రసాద సుఖ
భోగములన్ గరుణించుఁ
గావుతన్॥
వెండియు త్రిభువన వినుతి
సమేతుడు
మండిత సద్గుణ మహి
మోపేతుడు
సురుచిర శివసమ సుఖ
సంధానుడు
పరమ పరాపర భరితజ్ఞానుడు
విదితానందాన్వితమనస్కుడు
నదమలవిపుల విశాలయశస్కుడు
శ్రీవిలసిత పదచిరతర భద్రుడు–

.....

భువనోపకారభవమోద వీర
భక్తి సంయోగముక్తి సంభోగ
సౌఖ్యాబ్ధిలో నముఖ్యుడై తాన
వెలయు శుభకరుడునవి విశ్వ
గురుడు.

ఈ పద్ధతిలో నడచిన తత్సమ తద్భవ దేశి పదజాలంతో కూడిన భాష జాను తెనుగన్న నిర్వచనం ప్రకారం ఈ ఉదాహరణ కృతి జాను తెనుగు కృతి అయితే కావచ్చునుగాని అందరికీ అర్థమయ్యే సర్వసామాన్యమైన భాషే జాను తెనుగనే విషయానికి సన్నిహితంగా ఉన్నదనడానికి అణుమాత్ర మైనా అవకాశం లేదు.

మూడవ లఘుకృతి బసవరగడ-ఈ రచనలో సైతం కేవలం బసవ శబ్దమూ మరొకటి రెండు తప్ప మచ్చుకు మరొక వికృతి పదమైనా లేదు. దేశి పదమైనా లేదు.

శ్రీవరాజ దేవరాజ
విద్దసాధ్యయక్ష ర
క్షోవిహంగరాట్పతంగ
సోమధూమకరమరు
ద్ఖేటతేశ విభూకపాళ
సేవితోద్యతంఘ్రి రా
జీవ నిమ్మనాంపాదత్వే
శ్రీవృషాధి నాయకా
అన్న ఈ త్రాహం కృత్యాదిగా ప్రారంభమై
శ్రీవృషాధి నాయక
ప్రసిద్ధభావ శరణు బసవ
తాపకాంభ్రి సేవకాళు
దాపదాప శరణు బసవ
నందిత ద్విజాతియ సంఘ
నామధేయ శరణు బసవ
వందిత త్రిలోక విబుధ
వరనికాయ శరణు బసవ
అఖిల వైష్ణధర్మ నిర్జ
రూపతార శరణు బసవ
ప్రమథ యుగమితాంఘ్రి
పద్మపథ విహార శరణు బసవ
అంధకాసురోగ్రదావ
జారరుండ శరణు బసవ
పంధురెండు సింధుజాబ
ధ్యాత్మమాన శరణు బసవ
రసికమునకుర శరణు బసవ
రాగసూకర శరణు బసవ.

ఇత్యాదిగా అసామాన్య సంస్కృత పదజాలంతో నడచిన బసవరగడ సర్వసామాన్యమైన వదసముచ్చయంతో కూడినదీ, తేట తెలుగుతో కూడినదీ అనడం శుద్ధ అబద్ధమై తీరుతుందిగాని తత్సమ తద్భవదేశి పద సంకలితమైన భాషే జాను తెనుగన్న వారి సిద్ధాంతం ప్రకారం యిదికూడా జానుతెనుగు కృతుల్లో జమకట్టబడేదే కదా! మరి.

అయినప్పుడు కేవల సంస్కృత సమాసమయాలై వెలసి శబ్దాడంబరంతో సంబోధనాంత సమాసాన్యాసుప్రాసలతో నడచిన మాలినీ వృత్తమయాలైన

ప్రియతమ శివభక్తా
బిందునాదాను రక్తా
అయమయ శివ యుక్తా
హారహీన ప్రపాక్తా
నియమిత సకలాంగా
నీలకంఠ ప్రసంగా
జయతు బసవలింగా
సార భక్తి క్రియాంగా

ఇత్యాదిగాగల బసవ పంచక రచనలు సర్వసామాన్యాలు కాకపోయినా సామాన్య పండిత పేద్దాలు కాకపోయినా (యోగ శాస్త్ర విషయ విశేషాన్ని అక్షపుర్షమ విద్యారహస్యాన్ని బోధించే "బిందునాదానురక్తా" అన్న పాదం మామూలు పండితులకు సైతం బిరుదంగా అర్థంకాదు లెండి) జానుతెనుగు రచన లందుకు కావలసిన ఆలోచించండి!

వీరశైవ మత విహితాలైన భక్త మాహేశ్వర ప్రసాది ప్రాణలింగిశరణ ఐక్యములనే షట్స్థలముల విజ్ఞాన స్వరూపం ముప్పైరెండు పద్యాలలో వివరింప బడిన చిరుపొత్తం చెన్నమల్లు సీసములన్న గ్రంథం. చెన్నమల్లు అన్నమనుటంతో శతకపద్ధతిలో వెలసిన సీసపద్యకృతి యిది తత్సమ తద్భవ దేశిపద జాలంతో ఆంధ్ర భాషలో వ్రాయబడిన యీ సీసాలలో

చేసిన నుపచారిసేయమి సోమరి
ఫలము గోరకచేయ భక్త
వరుడు పొగడిన ప్రౌఢుండు
పొగడమి మూఢుండు
నిరవెర్గి పొగడఁ గవీశ్వరుండు
వలెనన్న సంసారి వలదన్న
నిర్మోహి
వలదనర్పిత మన్నవర ప్రసాది
తలచినసువిధాని తలపమినద్వైతి
తన్నుమర్మఁ దలపఁదత్త్వ విదుడు
అట్లుగాన తజ్ఞులగు మహాభక్తుల
సరసలింగ కరుల సత్ప్రసాద
రతులఁబరమ తత్త్వయుతుల
మహాత్ముల
జీర్ణపయ్య నన్నుఁ జెన్నమల్లు
పంటిసాలభ్యం తొంగిచూచె సీసాలా
స్థానం సంపాదించగా
కాయంబు నింద్రియోత్కరమును
నర్పించి
పందిల్లు కాయప్రసాదియేని
ప్రాణంబు సత్క్రియా పదమును
నర్పించి
సాధింపుప్రాణ ప్రసాదియేని

.....

.....

గృహసంబు గమను సంచితియును
[illegible] నర్పించి
చనసేత్రగమను [illegible]
తలపులను తిథులను నర్పితంబు
సేసి
సంచరించు వ్యాపార ప్రసాదియేని
అట్టినర్పి సంపూర్ణ మహాప్రసాద
సన్నిహితులను జేర్చు మీ చెన్న
మల్లు

వంటి భాషా విగయ క్లిష్టత్వం కొంత తొంగిచూచే పద్యాలేకాక వేదాంత విషయిక సంస్కృత సూక్తులతో పూరితాలైన

ధర "నవశ్య మనుభోక్తవ్యం
కృతం కర్మ"
యనుకర్మయోగంబు నవ
హసించి
యేదియులేక "జ్ఞానాదేవ మోక్ష"మన్
జ్ఞానయోగంబు హాస్యంబుచేసి
వదలక "యాత్మనామిదమగ్రజే"
త్తను
ధాన్యయోగంబును నాశయించి
తగ "నచపూజ్యో యథాహ్యహ"
మనుభక్తి
యోగంబుముక్తికిఁజేగగాంగ
తివిరిపొదలు పరమ శివయోగ
సుఖసుధా
శరధి మఱచి తన్ను జగము
మఱచి

లింగగతిఁజరించులింగలింగైక్యుల జేర్చవయ్య నన్నుఁ జెన్నమల్లు

వంటి సీసాలూ చోటు నేర్ప రచుకున్నాయి. కాగా సర్వ సామాన్యత్వం దృష్టితో చూచిన ప్పుడు కొన్ని పద్యాలు సర్వ సామాన్యాలుగానే ఉన్నా కొన్ని సర్వ అసామాన్యాలుగానూ ఉన్నాయిమరి. సర్వసామాన్యమైన తత్సమ తద్భవ దేశి పదజా

(మిగతా 6 వ పేజీలో)

కామన్వెల్తు వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ డంకన్‌శాండి, డిశెంబరు 30న ఢిల్లీకి వచ్చినప్పుడు, కేంద్రపరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల శాఖలమంత్రి డాక్టర్ హుమాయూన్ కబీర్ ఆయనకు పాలం విమానాశ్రయంలో స్వాగతంచెప్పుతున్నప్పుడు తీసిన చిత్రం.

నీతి పోకడలు-1

భారత దేశంలో నేరాలు, నేరస్థ జాతులు

శ్రీ మాడా కృష్ణమూర్తి

"వ్రచలితిని తుదముట్టించాలన్న" నినాదము సత్కళలద్వారా, ఉపన్యాసాలద్వారా జరుగుతూనే ఉంది. మానవ పంచవర్ష ప్రణాళికను సాధించాలంటే అవినీతి నిర్మూలన కార్యాచరణ యితోధికము కావాలని తెలిసినవారు తెలియనివారు కూడా పదేపదే చెప్పడము వినిపిస్తూనే ఉంటే అవినీతి పెరిగిపోతుంది, యెవరు దానికి బాధ్యులు యెప్పటినుండి తీవ్రంగా యుంది. యిది మన మొక్కరికే దాపరించిన పీడా లేక ప్రపంచములోని వివిధ రాజ్యాలలోకూడా వుందా. యింతవర్కు చేసిందేమి-యిక చెయ్యవలశిందేమి అన్న వివరాలు విపులంగాను సమగ్రంగాను ఉటంకించిందిలేదు.

అవినీతి జాడ్యం

అవినీతి అనునది సమాజమునకు పట్టిన జాడ్యము. లంచగొండితనము దాని బహుళరూపములలో నొక్కటి మాత్రమే, సమాజములో అవినీతి ప్రబలితే అధికారులు లంచాలు గుంజుతారు. ఇచ్చేవారుంటేగా తీసుకొనెందుకు. ఇచ్చినవారు తీసుకొన్నవారు యిద్దరు దోషులే. ఇట్టివారిని సహించిన సంఘముకూడా దోషియే. మరి సంఘములో దోషత్వముపోతేగా వ్యక్తిగత దోషాలు కుదిరెందుకు. జారచోరద్యూత్యాది లక్షణాలు, ఆచార వ్యవహారములయందు నియమములేకుండుట, చిన్న పెద్ద, గురువు, దైవము, అన్న భావములు మాశిపోవడము, అజ్ఞ, అదుపు, కులకట్టు, జాతికట్టు, అన్ని నిరోధకములు లేకపోవడము, పాత్రత, యోగ్యత, మేధాశక్తి, క్రియాశక్తి, పాటించకచేసే పదవీ "నియోగము"– యివన్నీ కూడా అవినీతి లక్షణాలే.

ఆ వెనుక శాస్త్రవేత్త లార్డ్ రసెల్, వారి "పవర్" అన్న గ్రంథములో యీ విషయమై వ్రాస్తూ, సంఘపటుత్వానికి మతము, నియతి, సద్భావము అన్న త్రివిధ శక్తు లావశ్యకమని యిందులో యేవొక్కటి గూడా లేని సంఘము అచిర కాలములోనే యే పరకాసురుని పరంగానో, పరధనంగానో, పోక తప్పదని చెప్పారు. మన సంవిధానము మతానికి తటస్థంగా వుండి లౌకిక్యానికి అధిక్య మిస్తూంది. కొత్త పాతల సంధిలో నున్న యీ దశలో పూర్వాచారము హేయము. నవ్యాచారము అస్పృశ్యము. ఎవరి పద్ధతి వారికే సచ్చుతుంది. వర్గ రహిత వర్గరహిత సామ్యవాదిక సమాజమే మన నమ్యము. హింసామార్గ వర్తితము గాన, గమనము మందము. "పాలరోత కొత్త వింత" అన్న మాటలు అన్ని విషయాలకు వర్తిస్తున్నది. సంఘము సుస్థిరత్వము విడనాడి జంగమ మైనది. సంకర మౌతున్నది స్వాతంత్ర్యార్జనకై లేవదీసిన స్థంభన శక్తుల నువసంహారము చేయడము కష్టమై పోతున్నది. అజ్ఞ, అదుపు, లకు మర్యాద రాలేదు. అధికార ద్వేష మట్టి నిలిచి పోయింది. వీటి పాట్లు సూటిగా బాల, కిశోర, యవ్వనగణములలో స్పష్టమౌతుంది. అదేమంటే. "నీవు నేర్పిన విద్యయే నీర జాక్షా" అంటారు. ఇట్టి పరిస్థితు లంతమొందిస్తేనేగాని నీతి యన్నది నిలువదు, కాని సంతోషించ వలసిన విషయ మేమంటే మనవారు బిడింటనల్వురు గ్రామ వాతావరణములోనే వున్నారు. యుగాంతరములుగా నలుమడిన సంస్కృతి, ఉగ్రపాలతో నూరిపోసిన భారత ధర్మము వారి యందు అంత త్వరగా తిరోగమించదు. దీనికి ఋజువుమనమునపీన ప్రపంచములో అగ్రస్థానంలో నున్న అమెరికా, బ్రిటన్, ఫ్రాంస్, జర్మనీ మొదలగు పాశ్చాత్య దేశములకన్న నైతికంగా హెచ్చు స్థాయిలోనే వున్నాము. దుష్ప్రవర్తనకు సూచిగా నానాదేశములో యేటా జరిగే నేరములు అపరాధములు యేన్ని వున్నవో చూడండి.

విదేశాలలో నేరాలు

1952 సంవత్సరములో లక్ష ప్రజలకొక నేరముకట్టి గణిస్తే మన దేశానికన్నా పశ్చిమ జర్మనీలో 18, జపానులో 10 ఫ్రాంసులోని యునైటెడ్ కింగ్డములో 8 యునైటెడ్ స్టేట్సులఫ్అమెరికాలో8)మడుగులు ఎక్కువ నేరాలు జరిగినవి. ఈ దేశములన్ని కూడా పారిశ్రామికాభివృద్ధి జెందినవి. వాటిలోని సమాజములు పారిశ్రామిక వాతావరణలోనివి. మనమిప్పుడు కోరుతున్న పారిశ్రామికాభివృద్ధియు, పల్లెలు గుల్లజేసి పట్నాలు పెంపడము, ఉత్తరోత్తర యీ పంథాక దారితీయగలదు. అర్థికంగా బాగుపడవచ్చు. కాని నైతికంగా క్లిష్ట సమస్యలు ముందుంది.

అటు బాహ్య ప్రపంచములోని స్థానమును గమనించి తరంగస్థితిగతు లెట్లున్నాయో చూదాము. సమాజ జీవిత ప్రమాణము నుప అయుర్దాయము కంటే శత సహస్రాంశములు యెక్కువ. హెచ్చు తగ్గులు స్పష్టంగా గోచరించడానికి కాలపరిమితి జాస్తిగానుండవలెను. కాని పరిశోధనకు కావలసిన జాగట్టా, చిక్కుట కష్టము. అందుచే జాగట్టా లభ్యమగు కాల ఖండమునే పరిజ్ఞర్థము వినియోగిస్తాము. ప్రభవాది 60 సంవత్సరముల కొక ప్రత్యేకత వుందని మన సాంప్రదాయము. దేశజనాభా దశవర్షముల కొకసారి లెఖ తేలుస్తారు. గత 1951. సంవత్సరపు జనాభా జరిపిన కమిషనరుగారి రిపోర్టులో మనదేశానికి గత 1921 సంవత్సరము బాహుళ్యమగు మార్పులకు అరంభమనియు దానిని (ది యియర్ ఆఫ్ గ్రెటి డివైడ్) అనియు నివేదించారు. అందుచేత అంతకు పూర్వము ముప్పైయి ఏండ్లు పిమ్మట ముప్పయి యేండ్లు మొత్తము గత 60 యేండ్లలో దశాబ్ద మార్పులెలా వుండినవని చూస్తే,మన నైతిక స్థితి పోకడ యెట్లావుండేది గమనించవచ్చు. నేరాలకయితేనేమి, అపరాధాల కయితేనేమి కోర్టుల కెక్కిన వీరింత మందని తెలుపగల సాలీనా నివేదికలను పరిశీలించి లక్ష ప్రజకొక నేరము చొప్పున గణించి పోల్చవచ్చును

ఈ విషయకమైన అంకెల పట్టిక నీ దిగువ వేరే యిచ్చాను.

దీనినిబట్టి 1921 లగాయితు నేరాలు తగ్గుతూ ఉన్నాయి, వెనుకటి సంవత్సరాలలో తగ్గుముఖమేవుంది. కాని దోషుల సంఖ్యమాత్రం కొద్దియెడుతుదిగుడులతో అట్టేహెచ్చుస్థాయిలోవుంది. స్వాతంత్ర్య పోరాట విరమణాదిగా కొద్దిగా తగ్గింది. దోషముల తగ్గుదల నేరములు తగ్గినంత దిగుడు లేదు.

గ్రుడ్డిలో మెల్ల

గ్రుడ్డికన్నా మెల్ల శ్రేష్టమేకాని నిండుచూపే వాంచితముకదా? సమాజములో నీతి యితోధికము కావలయును. అసంఘటత్వము ప్రబలపండా చూడవలయును. సాంఘిక శాస్త్రవేత్త, "మిస్టర్ అన్గెల్" సమాజ నైతికస్థితిని తెలుసుకొనుట కుపయుక్తమైన పద్ధతిని సూచించినారు. వారున్ను, వారి మతానుసరణులును చెప్పెడి సూత్రము:–సమాజ నైతికస్థితిసూచిక అ సమాజములో పెరిగిన నేరమును, దోషములు యిన్నిటి తల్చి అ సమాజోన్నతికై చేసిన ప్రయత్నములను గమనించి, అ సంఘముతో జంగమత్వము, సంకరత్వము యే స్థితిలో నున్నవో కనుగొని వీటిని సమన్వయించి, సాంఖ్యాశాస్త్ర విధానముతో హెచ్చు తగ్గులు నిర్ణయించవచ్చునన్నారు. ఇందులోని గణిత విశేషాలనిందు వివరించడము ప్రస్తుతము.

అమెరికా సమాజమునకును, మన

(మిగతా 6వ పేజీలో)

దశాబ్దాంత సంవత్సరము.	1891	1901	1911	1921	1931	1941	1951
జనాభా (లక్షలు)	2449	3313	2439	2470	2715	2958	3569
పోర్టు కెక్కినవాటి. [లక్ష ప్రజలకొకరు)	569	509	728	841	867	972	876
1901వసంవ సంవత్సరములో నూరైత....	112	100	148	165	170	192	172
పై విధమున రిపోర్టు కాబడిన నేరములు.	74	100	95	113	112	103	78

వాఙ్మయ మహాధ్యక్షుడు శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్య

జానుతెనుగు తీరుతెన్నులపై వాఙ్మయమహాధ్యక్షుడు శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణ మన ఆంధ్రభూమి ఆవరణోత్సవ సంచికలో వ్రాసిన వ్యాసంపై శ్రీ సంపత్కుమార ఒక విమర్శ వ్రాశారు. ఆ విమర్శను అమూలాగ్రగ్రంథం పరిశీలించి, పరీక్షించి వివరంగా శ్రీ గోపాలకృష్ణయ్య సమాధానం వ్రాస్తున్నారు. విరివ్యాసాలు పూర్తి కాలేదు. అమద్య అనారోగ్యం కారణంగా వ్రాయలేదు. ఈ లోపున శ్రీ సంపత్కుమార మొదటి నాలుగు వ్యాసాలను చూచి వ్రాసిన సమాధానాన్ని రెండువారాలక్రితం ప్రచురించాము శ్రీ గోపాలకృష్ణయ్య మొదటి వ్యాసావళిని పూర్తిచేస్తున్నారు. ఆ వ్యాసావళికి చెందిన మరొక వ్యాసం ఈ వారం ప్రచురిస్తున్నాము

విశ్వవ్యాపితమైన శ్రీమద్భగవద్గీత

శ్రీ దోమా వేంకటస్వామి గుప్త

ఈ ప్రపంచము నందుఁ గల సమస్తమయిన ప్రముఖ భాషలయందు శ్రీ భగవద్గీత యొక్క అనువాదమో అనుసరణమో యేదో రీతిగా నుండును.

సమస్తమయిన భాషలు అనఁగా-అనేకములయిన మతములకు జెందినవని చెప్పవచ్చును-ఈ రీతిగా శ్రీ భగవద్గీత సమస్త దేశములయందుఁ గల సమస్త జాతుల వారిని సమ్మతింపఁ చేయఁగల భావములను ప్రసరింపఁజేయుచున్నది యన దగును.

భరత ఖండమునకుఁ జెందిన యత్తమ గ్రంథము శ్రీ మహాభారతము-దానియందు మహోన్నతజ్యోతిపల ప్రకాశించు జ్ఞానకళికా వుంచియు శ్రీ భగవద్గీత–దీనిబట్టియే భారతదేశము నందు నెల్ల మతముల వారును తమ తమ ధర్మములయందుఁ ప్రవర్తించుచున్నారు. శ్రీ పరమాత్ముడయిన శ్రీ కృష్ణుఁడు అర్జునకుఁ గర్తవ్యోపదేశమును జేయ నిమిత్తముగా సర్వ ప్రపంచమునకు స్థిరముగా ధర్మమును బోధింపఁగల జ్ఞానము నుపదేశించెను.

ఈ సందర్భమున జిజ్ఞాసువులు "యుద్ధమునందు శ్రీ కృష్ణ పరమాత్ముఁడు గల కథమునకును నున్న బంధుత్వము తా నెదుర్కొన నున్న తాతలు మున్నగు బంధులం గని కుసుమ ప్రస్తుతు కాఁగా-అతనికి శ్రీ కృష్ణ పరమాత్ముఁడు గీతారూపకముయిన జ్ఞానము నుపదేశించి-యుద్ధ నన్నదుగు జేసెనుఅనికదా కథ? మనకు తోచు శ్రీ భగవద్గీత 701 శ్లోకసంఖ్యగ నున్నది. ఇవి శ్లోకములు కూడి పదకొండు లక్షలు వగుచు. ఇవిదినను నువారు 10 గంటల టయిము పట్టును గదా? అంత సేపు శ్రీ కృష్ణులవా రర్జునకు బోధించుచుండిరా? శ్రీ కృష్ణార్జునుల ప్రశ్నోత్తర వివరము నందు జరిగినదా?" అని ప్రశ్నింతురు. సామాన్యముగా ఇట్టి ప్రశ్నకుఁ ప్రత్యుత్తరము తృప్తికరముగాఁ జెప్పుట సులభము కాదు.

ఏ మనఁగా-మన యనుభవములోని యుదాహరణమునే మనవి చేయుదును:-ఒకా నొకరు గంటల తరఁబడి మాటలాడినను భావమేమో యొకటి- అయొకటియు చిన్నది యుండును. ఒకరు ఊరక సందర్భమునుబట్టి యొక చూపు చూచిన మాత్రముననే జరిగిన సంగతియు జరగవలసి సంగతులను వ్యక్తమగును.

వాని వివరణము కావలసిన యెడల గంటలతరఁబడి చెప్పవలసి యుండును. ఇట్టి సందర్భములు అందఱి యనుభవములోఁ బాలవఱకు నుండును.

ప్రకృత విషయములో బోధించినవారు శ్రీ కృష్ణ పరమాత్ముఁడు-సర్వజ్ఞుఁడు-సర్వసమర్థుఁడు. పరాత్పరుఁడు ఇతనికిని అర్జునునకును భావములను మూచించుకొనుట మిక్కిలి శీఘ్రకాలములోనే జరిగియుండును. చూచిన విషయించిన సుదీర్ఘయును శ్రీ వేదవ్యాసుఁడు- "భగవాన్ బాదరాయణ-నారోనారాయణో లోకః" కదా? అతఁడు ఆ సూచిత విషయమును శ్రీ భీష్మ పర్వము నందు 18 అధ్యాయములలో వివరించినాఁడు. ఈ విషయమున కొంతకాలము కిందట శ్రీ కీ. శే. కామలింగాంధ్ర నారితో సంభాషించు నవకాశము నాకుఁ గల్గినప్పుడు శ్రీ వారు నాకు -సంజ్ఞా సంవాద వివరణము - హ్యూమన్ సైకాలజీ-మానవ తత్త్వశాస్త్ర ప్రకారము సాధ్యమగు ననియును-ఇప్పుడు లభ్యమగుచున్న తచ్ఛాస్త్ర పద్ధతులకన్న పైమెట్టు పద్ధతులవల్ల శ్రీ భగవద్గీతఁ శ్రీ కృష్ణార్జునుల సూచన సంవాద వివరణము జరిగియుండు ననియును చెప్పారు.

ఏది యెట్లయినను శ్రీ భగవద్గీత సమస్త శాస్త్రముఖ్యాంశముల యొక్క క్రోడీకరణమున సారాంశము-సర్వులకును సమస్త సందర్భములయందును. ఉపయోగ పడఁగల బోధక గ్రథము." అని పెద్దల అభిప్రాయము.

శ్రీ స్వామి వివేకానందుల వారు శ్రీ భగవద్గీతను కొన్ని నంటల వ్యవధిలో జదివింపవచ్చును. కాని-అందలి యభిప్రాయములను చక్కగా నర్థము చేసికొనుటకు అనేక జన్మ జన్మములు పట్టును. శ్రీ భగవద్గీత యందలి విషయములు కేవలము మాటలు కావు-జ్ఞానకళికలు. అకస్మాత్తుగ మఱుఖుఁడగ తత్పుస్తకమును యొక్క తుదికాలము యెఱుపినంతనే చిమ్మచీకటిగా నున్నట్లు ప్రపంచమంతయును తమోమయమై-సకల వస్తువులను కనుపడుచున్నట్లు - శ్రీ కృష్ణ పరమాత్మ యొక్క ప్రభావ యొక్క మహిమలు జరిగి యర్జునుని ప్రబోధించినవి. అంతు పట్ట అర్జునుఁడు తాను నిమిత్తా మాత్రుఁడై యుద్ధము నావించినట్లు గనిపించినాఁడు.

(మిగతా 4వ పేజీలో)

గృహస్థితి

మిధునంలో కుజుడు (వక్రి) సింహంలో రాహువు ధనుస్సులో రవి గురు. శనులు ధనుస్సు కరాలలో బుధుడు. కుంభంలో శుక్రశేతువులు కన్యా తుల, పృచ్ఛికాలలో చంద్రుడు 18 రాత్రి గం 10 48 కి రవి మకర సంక్రమణం.

ఈవారం, గ్రహబలం ది 8-1-61 మొదలు 14-1-1961 వరకు.

ఈవారం గ్రహబలం

8-1-1961 నుంచి 14-1-1961 వరకు

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక)

గ్రహబలం అనుకూలంగా ఉన్నదని తొందర పాటు పనికిరాదు. ఏదో రకమయిన పేచీలు వస్తూవుంటాయి వాటిని, మీ బుద్ధిబలంతో సమయోచితంగా నడుపుట చేసుకోవాలి మీకు అవసర సమయాలలో అప్తుల సహాయం లభిస్తుంది పిల్లలకోసం వస్తువాహనాలు కొంటారు. దూర దేశం నుంచి అనుకూల జాబులు వచ్చును. అధికార్లను పెద్దలను తృప్తి పరచడానికి డబ్బు ఖర్చుచేస్తారు. ఇతరుల తగాయిదాలలో మధ్యవర్తిత్వం చేసి గౌరవపడతారు. సంఘ కార్యాలలో పాల్గొంటారు. బంధుమిత్రుల వృద్ధి కల్గుతుంది. కొందరు అనుకోని డబ్బు చేతి కందుతుంది. కుటుంబ విషయాలు తృప్తిగా ఉంటాయి. విందులు అరగిస్తారు. బహుమతు లివ్వడం, పుచ్చుకోడం జరుగుతుంది, మీ మాటనైపుణ్యం ఎదుటి వారిని సంతోషపరుస్తుంది. లలిత కళలయందు నూతన అవకాశాలు లభించును. కాంట్రాక్టుపనులలో డబ్బు విరివిగా ఖర్చు అవుతుంది వృత్తి వ్యాపారాలలో విశేష లాభాన్ని పొందుతారు. పాడిపంటలు అభివృద్ధిగా ఉండును. ఉద్యోగంలో అధికార్ల దర్శనం చేస్తారు.

వృషభం.

(కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

మీరు తీరికలేని ఆలోచనలు చేస్తారు. ఏది అవసరమో, ఏది అనవసరమోఅనే ఆలోచనకూడా ఉండదు. దీనికి తోడు అగ్నిహోత్రుడి కి గాలి సహాయ వడ్డట్టు కొందరు మిత్రుల ప్రోత్సాహం కూడా మీ తొందరకు తోడ్పడుతుంది. నిదానం వహిస్తే చాలా వరకు ఉపకారంగా ఉంటుంది. ఇరుగు పొరుగు వారితో కలహాలు రాకుండా జాగ్రత్త పడండి. రాబడికి మించిన ఖర్చు లవుతాయి. మీరు ఎంత చేసినా కుటుంబంలో అందరినీ సంతోష పరుచలేరు. డబ్బు లావాదేవీలలో మాట నిలబెట్టుకోలేక పోతారు. ఇతరులకు హామీ లుండడం, సాక్షి సంతకాలు చేయడం మంచిది కాదు. ఎన్ని ఇబ్బందులు పడుతున్నా వినోదవిలాసాలలో కొంతకాలం గడిచిపోతుంది. దూర మధ్యనుంచి కొంత వాతావరణ మారి అనుకూలతలు కలిగే అవకాశాలేర్పడును. పుణ్య కార్యాలు నెరవేరును. కాంట్రాక్టు పనులలో ఖర్చులు పెరిగి నష్టబాట్లు చేయలేక పోతారు. ఉద్యోగ వ్యాపారాలలో శ్రమతో కూడిన ఫలితాలు పొందుతారు. విందులు అనుభవిస్తారు.

మిధునం

(మృగశిర 3,4. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3)

కాలం మనది కానప్పుడు తెలివితేటలు, ప్రజ్ఞ రాణించదు. అదుర్దావల్ల ఇతరుల సలహాలలో మంచి చెడ్డలు ఆలోచించకుండా అనుసరించి కొన్ని విషయాలలో నష్టపడతారు. అనవసరపు వ్యవహారాలలో తలదూర్చకుండా జాగ్రత్తగాతప్పించుకోవడం మంచిది. ఇటువంటి సమయంలో అందరూ హేళన చేయడానికి అవకాశాలు చిక్కుతాయి. అధికారుల వల్ల నిష్ఠూర్పాలు రావచ్చు. ఆదాయం పెరిగే అవకాశాలు కనపడవు. బంధువులను ఆహ్వానించడం వారికి తృప్తి చేసి బహుమతులివ్వడం జరుగుతుంది. దానధర్మాలు,పుణ్యకార్యాలు చేస్తారు. వ్యాజ్యాలు, వివాదాలు ప్రస్తుతంలో రాజీగా పరిష్కరించుకోవడంవల్ల దండుగ ఖర్చులు తప్పిపోతాయి. నౌకర్లతో వాగ్వాదాలు పెట్టుకోవద్దు. కాంట్రాక్టు పనులు తృప్తిగా నిర్వహించలేక పోతారు. ఆరోగ్యం తృప్తిగా ఉండవు. అనుకోకుండా ప్రయాణాలు చేస్తారు. కమీషన్ వ్యాపారంలో చిత్రమైన లాభాలు పొందుతారు. కాంట్రాక్టుదార్లు అధికార్ల అభిమానం పొందడానికి నూతనమార్గాలు ఆలోచిస్తారు. దూర బంధువులనించి అనుకూల జాబులు వచ్చును. దస్తావేజులు, ముఖ్యమయిన వ్రాతలుపూర్తి చేస్తారు.కుటుంబంలో విందులు.వినోదాలు అనుభవిస్తారు. వృత్తివ్యాపారాపోత్సాహంగా ఉండును, ఉద్యోగంలో రహస్యలాభాలు పొందుతారు, మీ ప్రజ్ఞను అధికార్లు మెచ్చుకుంటారు. 13, 14 లు నూతన పరిచయాలకు, వినోద కాలక్షేపానికి అనుకూలంగా ఉంటుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ1)

మీకు కార్యజయం కల్గుతుంది. మీరుచేసే పనులయందు పట్టుదల వహిస్తారు. శత్రుజయం కల్గుతుంది. ఇంతకాలంనుంచి ఓర్పువహించినందుకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. శ్రమ అధికంకావడం వల్ల ఆరోగ్యం బాగుండదు. అదాయంలో మార్పులుండవు. భార్యా వర్గపు బంధువులకొరకు డబ్బుఖర్చు చేస్తారు. సంఘ రాజకీయాలలో మీ కృషి ఫలిస్తుంది. కుటుంబంలో శుభసంతోషకార్యాలు జరుగుతాయి. బంధుమిత్రవృద్ధి కల్గుతుంది. పెూదాగల వ్యక్తులతో చర్చలు జరుపుతారు. దానధర్మాలు, పుణ్యకార్యాలు నెరవేరును. భాగస్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. వారు మిమ్మల్ని వ్యతిరేకించినా అనుమానించే అవకాశాలున్నవి. ప్రయాణాలు సాగవు. కాంట్రాక్టుపనులలో అధికార్లను తృప్తి పరుస్తారు. నౌకర్ల తోను తాబేదార్ల తోను ఘర్షణపడకుండా జాగ్రత పడండి. వాక్చాతుర్యంతో ఎటువంటి పరిస్థితులనుంచి బయటపడతారు. వృత్తివ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగం లోపం లేకుండా సాగిపోతుంది. 13,14 లలో జాగ్రత్త అవసరం. డబ్బు, వస్తు నష్టం కల్గు నూచనలున్నవి.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4 శ్రవణా, ధనిష్ట 1, 2)

మీ పనులు చురుకుగా జరుగుతున్నట్లు కనబడుతుంది. మీకు తెలియని కారణాలవల్ల కొంత నిదానమేర్పడుతుంది. శ్రమమీద పనులు పూర్తి అవుతాయి. మీ కు తెలియకుండా హెూదాలోఉన్న వ్యక్తులు సహాయపడతారు. డబ్బుకు లోటుండదు. వస్తువాహనాలు కొంటారు. సాధ్యమైనంతవరకు మీఅంతరంగిక వ్యవహారాలు ఇతరులకు తెలియకుండా రహస్యంగా ఉంచండి. పిల్లల ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. తిప్పట ఎక్కువగా ఉంటుంది. ప్రయాణాలుకూడా చేయవలసి ఉంటుంది. గౌరవమర్యాదలు పెరుగుతాయి. స్థిరాస్తికి సంబంధించిన లావాదేవీలు అనుకూలించును. కుటుంబవిషయాలలో పైకి అనందంగా కనిపిస్తుంది. కొందరు అసంతృప్తి కనపరుస్తారు. అజాగ్రత్తవల్ల వస్తువులు పోగొట్టుకుంటారు. మీ బుద్ధిబలంతో ఏలోటూ కనపర్చకుండా కాలంగడుపుతారు. కాంట్రాక్టు పనులు మందంగానడుచును. డబ్బు పెట్టుబడులు పెంచుతారు. వృత్తి వ్యాపారాలు శ్రమ ఎక్కువగా ఉన్నా ఫలితం బాగుంటుంది. ఉద్యోగం సంతోషంగా గడిచిపోతుంది. 11 నుంచి ఉత్సాహంగా ముందుకు సాగుతారు.

కుంభం

(ధనిష్ట 3 4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)

స్వంత విషయాలకంటె ఇతరుల బాధ్యతలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల ఖర్చులుకూడా పెరుగుతాయి. అందోళన అధికంగా ఉంటుంది. ఏదైనా పని ప్రారంభిస్తే దాని అంతుచూచేవరకు మీకునిద్రపట్టదు. ఇతరులు మీ సహాయానికి ఎదురుచూస్తూఉంటారు. సంఘంలో గౌరవం పొందుతారు. స్పెక్యులేషన్ కొంత వరకు లాభిస్తుంది రావలసినడబ్బు చేతికందుతుంది. నూతన వస్తువులు కొంటారు. కుటుంబంలో అనారోగ్యాలు, భార్యకు అతృప్తికల్గుతుంది. అధికార్లను సంతోషపరుస్తారు. విద్యావ్యాసంగాలకుకాలం అనుకూలంగా ఉంది. కాంట్రాక్టుపనులలో పెట్టుబడులు పెంచుతారు. పనులలో చురుకుదనం ఉండదు. పాడిపంటలు అభివృద్ధిగా ఉండును. నూతన పరిచయాలు చేస్తారు. ప్రయాణాలు సాగవు. సాధ్యమైనంతవరకు వాగ్వాదాలకు దిగడం మంచిదికాదు వృత్తి వ్యాపారాలు ఉత్సాహంతో నిర్వహిస్తారు. ఉద్యోగంలో ఇబ్బందులుండవు. వారాంతమందు విందులలో పాల్గొంటారు. కార్యసాధనతో పాటు, అనుకూల వార్తలువింటారు.

మీనం

(పూర్వాభాద్ర 4. ఉత్తరాభాద్ర, రేవతి)

మీ మాటకు ఎదురు లేకుండా సాగిపోతుంది. సంఘంలో పలుకుబడి పెరుగుతుంది. యంత్రాలు వాహనాలు కొనడం, అమ్మడం లాభిస్తుంది ముఖ్యమైన అగ్రిమెంట్లు, దస్తావేజులు పూర్తిచేస్తారు. మీరు ఇతరులతో వ్యవహరించే తప్పడు న్యాయమార్గంలో పోవడంవల్ల కొంతమంది బాధ పడవచ్చు. నిజానిజాలు చివరకు తెలుసుకుంటారు. డబ్బు లావా దేవీలు శ్రమపడకుండా జరిగిపోతాయి. దైవ కార్యాలు జరుగుతాయి. విలాస వినోదాలలో కొంతకాలం గడుపుతారు. అనుకోకుండా కొన్ని రహస్యపు వార్తలు వింటారు. మీరు కుటుంబంలో అందరినీ తృప్తిపరచడానికిడబ్బుఖర్చు చేసినామీకు నిష్ఠూరాలు రాక తప్పదు. కాంట్రాక్టు పనులు తృప్తిగా సాగును. కొత్త పనులు చేతి కందుతాయి. పాడిపంటలు తృప్తిగా ఉండును. నౌకర్లతో వాగ్వాదాలు రాకుండా జాగ్రత్త పడండి. వ్యాపారంలో వచ్చిన లాభాలు పేర్లు మొదలగు ఇతర వ్యాపారాలలో పెట్టుబడులకు సరిపెడతారు. ఉద్యోగంలో అధికారుల మెప్పు పొందుతారు. ప్రయాణాలకు ఆటంకాలు వచ్చును, విందులు అరగిస్తారు.

మీ ప్రశ్నకు మా జవాబు

జి. ఉ. బా. రావు (పెండ్యాల) పరీక్ష ప్యాసు అగును. 28 లో వివాహము. భార్య అందమైనది, అనుకూలవతి. 1972 నుంచి యోగించును.

డి. రా. రెడ్డి (పోలూరు) పుట్టబోవునది మగ సంతానం. పరీక్షయందు ఉత్తీర్ణత కల్గును.

వ. దేవానంద్ (సత్యానగర్) ఫలితములనుకూలంగా ఉండును.

మ. శ్యా. మ. రావు (నెల్లూరు)తప్పక ప్యాసగును. ద్వితీయ దర్జాలో రాగలరు. పై విద్యా ప్రాప్తి ఉన్నది.

బి. అంజయ్య (కుర్మగుడ) ఏప్రిలులో జయము కల్గునూ.

ల. రంగారావు (అమ్మాపురం) వలితముకుకొంతక్రమకనపడుచున్నది

కం. ల. సు. రావు (నిడదవోలు) మూడు మాసములలో భాయమగును.

పి. అ శాస్త్రి (చేతవోలు) ఏప్రిలు నెలలో శుభ ఫలితమును పొందుదురు.

అ. నా. (కాచిగుడ) తిరిగి కోల్పుతిసిన తరువాత మీకు జయము కల్గును.

సీ. కృ. రావు (గుంటూరు) మీరు కుటుంబముతో కొన్ని కారణాల వల్ల సమిష్టిగా ఉండలేరు. వేరుపడిన వెనుక విశేష అనుకూలతలుండును.

స. రా. మో. రావు (కాకినాడ)సమిష్టి వ్యాపారము లాభించును. ఒక భాగస్తునివల్ల చిక్కులు వచ్చుచుండును, అతడిని తొలిగించవలసి ఉంటుంది.

మ. లిం. రావు (విజయవాడ) మీ 24 వయసు నుంచి వ్యాపారవృద్ధి ప్రారంభమై 28 వయసుకు గొప్ప స్థితిలో ఉండును.

అ. శం. ప్ర (తెనాలి) మీ22 వయసులో స్వగృహము ఏర్పడును.

క. వెం. స్వా. రావు (ఉరవకొండ) పరీక్షయందు ఉత్తీర్ణతకల్గి, వచ్చే జులైనాటికి ఉద్యోగములో ఉందరు.

కు. వెం. రెడ్డి (సంగారెడ్డి) కొంత శ్రమ కనపడుచున్నది. ఫలితము అనుకూలించును.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు	....
నివాసము	....
పుట్టిన తేది	....
సమయము	....
పుటిసన్దలముపేరు	....
ప్రశ్న	....

రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి క్రొత్తమార్గాలు

భారత దేశములో వ్యవసాయ రంగమున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే అగ్రస్థానము నాక్రమించినది. ఇంతటితో రాష్ట్ర ప్రభుత్వముగాని, ప్రజలుగాని అప్రమత్తత నవలంబించరాదని నాయొక్క మనవి.

భారత దేశ వైశాల్యము 3110 లక్షల ఎకరములు కాని అందులో సేద్యమునకు తగిన భూమి వైశాల్యము 3240 ఎకరములు మాత్రమే. అందుచేత సాగయ్యే భూమిలో సగటున ఎకరము నేల తల 1 కి లభించునని తెలియుచున్నది. పెరిగిపోవుచున్న జనాభాకు ఆహారము పశుగణానికి మేత తగినంత కావాలంటె భూసారమును పెంపుజేసుకొని ఉత్పత్తులు హెచ్చించుకొనుట మన దేశ అరికా దాయమునకు ప్రజలకు ఉపయోగముగనుండగలదు.

ఇటీవల కొంతకాలము నుండి అధికోత్పత్తికి మూలాధారము ఎరువుల నుపయోగించుటే నని రైతులు గ్రహించినారు. మన దేశములో రసాయనికి ఎరువుల వాడకము జరుగుచున్నప్పటికిని, వ్యవసాయ రంగంలో పురోగమిస్తున్న విదేశములలో పోల్చి చూచినచో మన ఎరువుల నుపయోగించుటలో చాల తక్కువయని అంగీకరించక తప్పదు.

భూ సంరక్షణ శాస్త్రజ్ఞులు భారత దేశములోని భూములను పరీక్షింపగా, మొక్కలకు ఆహారములయిన పోషక పదార్థములగు "భాస్వరము, నత్రజని, పొటాష్" అని నిర్ధారణ చేసిరి. ఈ మూడు పోషక ద్రవ్యములను కావలసినంతగా పైరులకు లభింపజేసి అధికోత్పత్తిని సాధించుటయే ఉత్తమ వ్యవసాయకుని నిజ ధర్మం.

శాస్త్రీయముగా ప్రకృతి సిద్ధమగు సహజ ఎరువులను తయారుచేసి వాటిద్వారా భూ సంరక్షణతోబాటు అధిక పంటలను సాధింపవచ్చును. కాని ప్రస్తుతము రైతులు కృత్రిమ ఎరువులగు రసాయన ఎరువులను అధిక పంటను సాధించుటకు ఉపయోగించుచున్నారు. కేవలము కృత్రిమఎరువులను వాడుట భూమికి శ్రేయస్కరముగాదు.

మొక్కలకు పోషక పదార్థములయిన "భాస్వరము, నత్రజని, పొటాష్"లు గల సహజ ఎరువులను ఉత్పత్తిచేయుట రాష్ట్ర ప్రభుత్వమునకు చాలనులభతరమేగాక ఎక్కువ ఆర్థిక వ్యయము చేయనవసరము లేదు.

భారత దేశములోని ఇతర రాష్ట్రములకంటె ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే అగ్రతాంబూలము. కాని భారత దేశము ప్రపంచములోని ఇతర వ్యవసాయ దేశములకంటె అధిక ఫలసాయమును సాధించుటలో మిక్కిలి కనిష్టస్థానము నాక్రమించుట చాల విచారకరము. యూరప్‌లో సాగయ్యే భూమి ఇండియాలో సాగయ్యే భూమికన్నా పదోవంతుమాత్రమే తక్కువ. కాని అక్కడ ఎరువుల వాడకము భారతదేశముకన్నా ఎనిమిదిరెట్లు ఎక్కువ.

భారతదేశములో సాగయ్యే సేద్య భూమి, జపాను దేశములో సాగయ్యే భూమికన్న 27 రెట్లు ఎక్కువ. అతే జపానువారు మనకంటె పదిరెట్లు ఎక్కువగా ఎరువులను వాడుతున్నారు. మన దేశము ఎరువుల వాడకంలో ఎంత వెనుకబడియున్నామో, వాటిని ఉపయోగించుచు కొత్త విధానముల ననుసరించుచు, వ్యవసాయము చేయుటలో అంత వెనుకబడి యున్నామని పేరే ప్రత్యేకముగా చెప్పనవసరము లేదు.

ప్రపంచములోని విదేశములు, వ్యవసాయ రంగాలలో పురోగమించుటకు కారణము, ఆదేశములు వ్యవసాయ విధానములో అనేకమయిన నూతన పద్ధతులు, పరిశోధనముల వలన వాటికి తగినట్లు ఎరువుల నుపయోగించుటయేనని అంగీకరించక తప్పదు.

భారతదేశము శాస్త్రజ్ఞులద్వారాను, విదేశములందు లభించెడు నూతన వ్యవసాయ పద్ధతులనుగమనించి నప్పటికిని, విదేశీయులవలె అక్షరాల అమలు జరుపలేదు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నూతన వ్యవసాయ పద్ధతుల నాచరించి విరివిగా వ్యవసాయమునకు ఎరువుల నుపయోగించి, అధికోత్పత్తిని సాధించి భారతదేశములో అనుకూలమయిన వర్షపాతము, జలసంపద సారవంతమయిన భూములుండుటయే కారణమని గ్రహించవలెను, అంతేగాని రైతులలో నూతన చైతన్యము గలిగి, నూతన విధానములలో ఎరువులను ఉపయోగించుచు, భూమిని సాగూచేయుచున్నారని తృప్తి చెందరాదని నాయొక్క మనవి.

భారత దేశంలో ప్రకృతిసిద్ధమైన ఎరువులనుతయారుచేయుట లభించినన్నిముడిపదార్థములువిదేశములలో చౌరకపు అందుచేత విదేశీయులు అధికోత్పత్తిని సాధించుటకు కృత్రిమ ఎరువులగు "అమ్మోనియా సల్ఫేటు, సూపర్ ఫాస్ఫేటు" లను రసాయన ఎరువులను ఉపయోగించుటలో ఆశ్చర్యములేదు.

రాష్ట్రములో అధికముగాలభించు ముడి సరుకులవల ప్రకృతి సిద్ధమయిన సహజ ఎరువులను తయారు చేసుకుని సద్వినియోగము చేసుకొనుటకు బదులు కృత్రిమమయిన రసాయన ఎరువులను విదేశముల నుండి అధిక వ్యయముతో దిగుమతిచేసుకొనుట దేశ ఆర్థికవ్యవస్థకు నష్టమని వేరే ప్రత్యేకముగా చెప్పనక్కర లేదు.

మన రాష్ట్ర ప్రజలు నూటికి 90 వంతులు వ్యవసాయము మీదనే ఆధారపడి యున్నారు. రాష్ట్ర ప్రజలకు పశువులే వ్యవసాయమునందు కల్పవృక్షములవలె ఉపయోగపడుతున్నవి. అంధ్రులకు పశుసంపదయే ముఖ్యమైన ఆస్తిగ భావించుటకలదు పశువులు మరణించు వఱకు యజమానులచేత పోషింపబడుట సహజము పశువులు మరణించిన తర్వాత యజమానులు తమ ఆస్తిని నష్టపోయినట్లు దుఃఖింతురు.

అందుచేత పశువులు మరణించిన తర్వాత వాటిద్వారా లభించెడి ముడి సరకులుగా లెక్కించదగిన ఎముకలు చర్మాలను మాంసమును రాష్ట్ర ప్రజలు సద్వినియోగ పరచుకొనలేక పోయినందున ఇతర రాష్ట్ర వాసులు యీ ముడి పదార్థములను దిగుమతి చేసుకొనుట రాష్ట్ర ప్రజలు దురదృష్టమనుట అతిశయోక్తి కాదు.

అందుచేత రాష్ట్ర ప్రభుత్వము యీ ఎముకలను, చర్మాలను ఇతర రాష్ట్రములకు ఎగుమతి కాకుండ రక్షణ కల్పించినచో, ఒక దెబ్బకు

శ్రీ

టి. వెంకట శివరావు

రెండు కాయలు రాలినట్లుగ, వ్యవసాయమునకు అధిక ఉపయోగమయిన ప్రకృతి సిద్ధమయిన ఎరువులను ఎముకలనుండి తయారు చేయవచ్చును. చర్మాలను ఎగుమతి కాకుండ రక్షణ కల్పించినచో వాటిని నిల్వచేయు పద్ధతులు ప్రకారము సాంకేతిక నిపుణుల సహాయమున నిల్వచేసి, భారీఎత్తున చర్మ కర్మాగారములు ప్రారంభించుటకు వీలు కలుగును. వ్యవసాయ శాఖవారు, వ్యవసాయమునకు అవసరమైన మేలు రకమైన విత్తనములను, ఎరువులను, రైతులకు అందచేయుచున్నట్లు, ప్రభుత్వమువారు చర్మ పరిశ్రమకు అవసరమైన ముడి పదార్థములను, చర్మములను, ఇతర విధములైన సౌకర్యములను కలుగచేయకపోవుటవలన, రాష్ట్ర ప్రభుత్వము పారిశ్రామికాభివృద్ధికి చేయుచున్న ప్రయత్నములు, చర్మ కార్మికుల దారిద్ర్యములను తొలగించలేక పోవుచున్నది.

ప్రభుత్వము చేనేత పరిశ్రమకు పెద్ద, పెద్ద మార్కెటింగు దిపోలను ఏర్పాటుచేసి నిల్వచేయబడిన చేనేత ఉత్పత్తిని కొనుటకును, మరల ఉత్పత్తిని ప్రారంభించుటకు ఏర్పాట్లు చేసినట్లు చర్మ పరిశ్రమకు చేయలేదు.

భూగర్భ శాస్త్రజ్ఞులు, భారత దేశములోని అనేకభూములను పరిశీలించి వానిలో తరచుగా "భాస్వరము, నత్రజని, పొటాష్" లు లోపించుటచేత అధికోత్పత్తిని రైతులు సాధించలేకపోవుటకు కారణమని నిర్ధారణ చేసినారు.

మరణించిన పశువులనుండి ఎముకలు, మాంసము నుండి, మొక్క అభివృద్ధికి ఆహార సముదాయములు లేక పోషక పదార్థములని శాస్త్రజ్ఞులు నిరూపించిన ద్రవ్యములగు భాస్వరము నత్రజని పొటాష్" లు గలిగియున్న ప్రకృతి సిద్ధమయిన సహజ ఎరువులను తయారు చేయవచ్చును.

ఈ ప్రకృతి సిద్ధమయిన ఎరువులను ఉపయోగించుటవలన భూమికి ఎట్టి లోపము రాదు. ప్రస్తుతము ఉపయోగములోనున్న కృత్రిమ ఎరువులైన అమోనియం సల్ఫేటు, నత్రజని ఎరువుగ మొక్కలకు పనిచేయును. సూపర్ ఫాస్ఫేటు భాస్వరము ఎరువుగ మొక్కలకు ఆహార పదార్థముగ పనిచేయును.

భాస్వరపు ఎరువుగా ధర్మములు

మొక్కల యొక్క పోషక పదార్థములలో భాస్వరము ముఖ్యమైనది. మొక్క యొక్క మాంస కృత్తుల నిర్మాణంలో భాస్వరము తోడ్పడుచు. ప్రాథమికదశలో మొక్కకు అధికముగ వేళ్ళు పెరగనిచ్చి బలిష్టముగా నుండుటకు తోడ్పడును.

నత్రజని ఎరువు ధర్మములు

మొక్క ఆకులు దళసరిగ పెరుగును. అవి పచ్చగనుండి పుష్టిగా నుండుటకు కావలసిన ఆహార పదార్థములను నత్రజని ఎరువుకలిగి ఉండును

పొటాష్ ఎరువు ధర్మములు

మొక్క యొక్క ధాన్యోత్పత్తి భాగములను విస్తరింపజేయుచు. ధాన్యములు బలిష్టముగ నుండి అధిక దాన్యోత్పత్తికి కావలసిన ఆహార పదార్థములను పొటాష్ మొక్కలకు యిచ్చును

అందుచేత శాస్త్రజ్ఞులు అధిక పంటలను సాధించుటకు. ఎంత సారవంతమైన భూములకైనను ఎరువులను ఉపయోగించుట అవసరమని నిర్ధారణ చేసినారు. ఎముకల ఎరువును భూమికి వాడుటవలన "భాస్వరము" అను పోషక పదార్థము మొక్కలకు లభించును. మాంసపు ఎరువును భూమికి ఉపయోగించుటవలన "నత్రజని" అను పోషక పదార్థము మొక్కలకు లభించును.

ప్రకృతి సిద్ధమైన ఎరువులను తయారు చేయుట

ఎముకల ఎరువును తయారుచేయుటం భాసవరపు ఎరువు ఎముకలకు, ఆపనికి వ్యయోగించుచు, ఎముకలను ఉడికించు యంత్రము ద్వారా తయారుచేయ వచ్చును. ఈ యంత్రమును "బోన్ డైజెస్టర్" అందురు. ఈ పద్ధతివలన తయారైన ఎముకల పొడి ఆవిరివలన మెత్తగా ఉడుకుటచే భూమిలో వేసినపుడు వెంటనే కరిగి మొక్కల నిర్మాణకార్యంలో తోడ్పడును. అందుచే ఇది చాల శ్రేష్ఠమయినది ఎముకల ఎరువును తయారుచేయుటకు రెండు రకములైన ఆవిరి యంత్రములు గలవు మొదటిది యను చిన్నయంత్రము ద్వారా 500 పౌన్లు ఎరువును తయారు చేయవచ్చును. ఇక్కడ ముగ్గురు కూలీలు పని చేయుటకు అవసరము.

పెద్ద యంత్రమువ్వారా రోజుకు 1500 పౌన్లు ఎముకలను ఉడికించి ఎరువును తయారుచేయ చేయవచ్చును. ఈ యంత్రమును నడిపించుటకు 5 గురు కూలీలు సరిపోవుదురు.

'నత్రజని' ఎరువును తయారుచేయుట

మదించిన పశువుయొక్క మాంసమును వ్యర్థముగ పారవేయకుండా దానిని ఉడికించి ఎండబెట్టినచో నల్లని కాఫిపొడి రూపములో తయారగును.

అఖిల భారత రసాయన పరిశోధన సంస్థవారు యీనత్రజని ఎరువునందు "10 50 శాతం నత్రజని 2.15 శాతం భాస్వరము మరియు 0-45 శాతం పొటాష్"ను కలిగి యున్నదని ఋజువు చేసిరి.

ఎముకల ఎరువునందు 27.4 శాతం భాస్వరము, 2 38 శాతం నత్రజని, 23.8 నైట్రిక్ సాల్యుబిలిటి కలదు. ఈ ప్రకృతిసిద్ధమైన ఎరువులను మనరాష్ట్రములో పుష్కలముగ లభించు ఎముకల ద్వారా మరణించిన పశువుల మాంసము ద్వారాను తయారుచేయుటకు అధికనదుపాయములను కలిగి యున్నప్పటికిని, కృత్రిమమైన రసాయన ఎరువులను వాడుట రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు కష్టమనుటలో సందేహములేదు.

మన రాష్ట్రమందు అసంఖ్యాకముగ నున్న అంగబలానికి పని కల్పించడమన్నది ప్రధాన సమస్యలలో నొకటి. ఇట్టి తరుణములో రాష్ట్ర ప్రభుత్వము యీ విషయములో గట్టిచర్య తీసుకొని, ప్రస్తుతము రాష్ట్రములోని ఎముకలన్నియు ఎగుమతి చేయబడును. ముడి సరుకులు లేక మూలబడియున్న సహజ ఎరువులను తయారుచేయు ముప్పదియంత్రములను మరల ప్రారంభించిసాధ్యమైనంతవరకు నిరుద్యోగమును పరిష్కరించగలరని మనవి చేయుచున్నాము. రాష్ట్రములో ఉత్పత్తియగు ముడిసరుకులైన ఎముకులను కొమ్ములను, గిట్టలు మొదలగు సరుకులు ఇతర రాష్ట్రములకు ఎగుమతి యగుటచే సరుకులకు ధరలు ఎక్కువగుటవలన సామాన్య కార్మికులు యీ ఎరువులను తయారుచేయుటలో చాల నష్టపడినారు. అందుచే యీ యంత్రములను మూలవైచి ఇతర వృత్తిని అవలంభించిరి. మద్రాసు వర్తకులలో ఈ వ్యాపారమునందు అర్థికముగ తాళలేక పోవుటయే ముఖ్యకారణము

ఇచ్చట పైన వివరించిన అనేక క్లిష్ట సమస్యలను ప్రభుత్వము వారు అక్షరాల అమలు పరచుట వలన భారీ నత్తునకర్మాగారములు ప్రారంభమైనప్పుడు మనము నిల్వ చేసిన ముడి పదార్థములు ఎంతయో ఉపయోగ పడుటలో సందేహములేదు. ప్రభుత్వమువారు సాంకేతిక నిపుణులు సహాయమున ఆకర్షణీయమైన ఉత్పత్తిచేసి విశాఖపట్టణ రేవు ద్వారా ఇతర దేశములకు మద్రాసు వలె ఎగుమతి చేయవచ్చును.

చర్మ పరిశ్రమాభివృద్ధికై ప్రస్తుతము వివరించిన రక్షణలను అమలు పరచుటయే యీ పరిశ్రమ చేయు అర్థిక సహాయ మంతయ వ్యవరమయి, చర్మ పరిశ్రమాభివృద్ధిలో రాష్ట్రము ముందువలె అగ్రతాంబూలమును సాధించుకొనలేక పోవుటలో ఆశ్చర్యము లేదు.

ప్రస్తుతము చాలమంది చర్మ కార్మికులు తమతమ వృత్తులపైనిరాశిచెంది, ఇతర పనుల కొరకు ఎదురు చూచుచు జీవించ బడగల కారణము ఈ ముడి పదార్థములు సరసమైన ధరలకు లభింపకపోవుటయేనని ప్రత్యేకముగా చెప్పనక్కర లేదని మనవి చేయుచున్నాను.

త్యాగరాజ ఉత్సవాలు

ఉపముఖ్యమంత్రిచే ప్రారంభం

సికింద్రాబాద్, జనవరి 6

ఉపనిషత్పఠనం, నగరసంకీర్తనలతో, అనుక్షణంగా జరిగే త్యాగబ్రహ్మ ఆరాధన వారోత్సవాలు నేడు ఇక్కడ ప్రారంభమైనాయి.

త్యాగబ్రహ్మ సంగీత విద్వత్ సమాజంవారు జరిపే ఈ ఉత్సవాలను లాంచనంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రారంభించారు ఈ సభకు జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు.

ఉదయం జరిగిన నగర సంకీర్తనంలో చినసుబ్బయ్యబృందం నాదస్వరగానంగూడ జరిగింది.

త్యాగబ్రహ్మను రామాయణ, భాగవత కవులు వేదవ్యాసులూ వాల్మీకి మహామునులతో శ్రీ రంగారెడ్డిపోల్చి, కర్నాట సంగీతశాస్త్ర అభివృద్ధికి శ్రీ త్యాగరాజు సల్పిన అనన్యసేవను కొనియాడారు.

త్యాగబ్రహ్మ ఒకప్రాంతానికి, ఒక వర్గానికి చెందినవాడు కాదనీ, యావత్ప్రపంచ గాయకలోకానికి చెందిన మహనీయుడనీ శ్రీ లక్ష్మీనరసయ్య కొనియాడారు.

త్యాగరాజుకృతులన్నీ యింకా మనకు లభ్యంకాలేదనీ, వాటినన్నింటిని శోధించి, సాధించి గ్రంథస్థం చేయడం త్యాగబ్రహ్మారాధకుల కర్తవ్యమని ఉద్బోధించారు.

ఈవేళ కార్యక్రమంలో శ్రీమతి కమలమ్మాళ్, శ్రీమతి విజయలక్ష్మి పట్టాభిరామన్‌గారల గాత్ర కచేరి జరిగింది.

శ్రీమద్భగవద్గీత

(3వ పేజీ తరువాయి)

మఱియొక విషయమును గమనింపవలసియున్నది. శ్రీ భదవద్గీతయందు, గల శ్లోకములలో, ప్రతి యొక్కటి యును ఒక్కొక్కయమూల్య విషయమును సిద్ధాంతీకరించుచుండును. ఆ సంగతులు వ్యక్తులకు నిహారప సాధకములుగా నుండును.

యావత్ప్రపంచమునకును అద్వితనాద్వైక నాయక రత్నమయిన శ్రీ మహాత్మ గాంధిగారు-తమ కార్యపరంపరలలో నెన్నియో క్లిష్టతమములయిన సమస్యలను గూర్చి యాలోచించినప్పుడు మనస్సుచీకాకు నొందఁగా-నిరుత్సాహము కల్గినప్పుడు శ్రీ భగద్గీతాగ్రంథమును విప్పినంతనే ఆ వచ్చిన పుటలో ఏదో యొక శ్లోకముండును. దాని యొక తాత్పర్యము ఆ మహామహుని మనంబునందుఁగల్గిన క్లేశమును పటాపంచలు గావించి మార్గముఁ జూపించి-యుత్సాహము నొసంగెడిది.

ఇట్టి శ్రీ భవద్గీతా వివరణము-పెద్దలు చూపిన త్రోవ ననుసరించి మావంటివారము వచియింప వలసిన వారమే

జానుతెనుగు తీరుతెన్నులు

(శివ పేజీ తరువాయి)

లంతో కూడిన భాషే జానుతెనుగన్న నిర్వచనం యీ కృతికలో సర్వత్రా నిలవడుగాని అ ముప్విధాలైన పదాలతో కూడినభాషే జానుతెనుగన్న నిర్వచనం మాత్రం నిలుస్తుంది.

దాదాపుగా రెండువందల యాభై పద్యాలున్న అనుభవ సారంలో గురు మహిమ, భక్తి స్వరూపం, భక్తుల లక్షణం, భక్తమహిమ, భావక్రియార్చనావిధి, ఇష్టలింగార్చనావిధి, పత్రి సల స్వరూపం ఇత్యాది విషయాను భవాదులను సోమన యీకృతిలో వివరించాడు. నానావిధపద్యాలతో నడచిన ఈ కృతిలో

వ్రాలున్ వ్రాలు శివార్పనా
పరవశ
వ్యాప్తిన్ బ్రమోదంబునన్
గ్రాలున్ గ్రాలు నహర్నిశంబు
శివలింగ ధ్యానసంపన్నుడై
సోలున్ సోలునపారపారవిధ
స్తోత్రప్రలాపలంబులన్
దేలున్దేలు మహానుభావునుఖ
వార్ధిన్ భక్తు డుద్యద్గుణా!

ఇత్యాది పద్యాలు కొన్ని ఉన్నా యింతకన్నా సులభతరమైన భాషతో కూడిన పద్యాలు "హరు మది నిల్పి నిల్పి యవయంబును బూ జ లు నల్పి నల్పి" వంటివి ఉన్నా. భాషా విషయ కాఠిన్యమయాలైన

అచ్యుత బ్రహ్మమరా
గోచరుండయ్య
పరశుద్ధభక్తైక కవత్సలుండు
అన్నాదబిందు కళాతీతు
డయ్య నా
శ్రితశివ్యవర్గ వంతతకుటుంబి
స్థిరసత్పురవ్యోమ పింహాసనుం
డయ్య

పాదకాత్మాంభోజ పట్పదుండు
పరమాణుతర మహాత్తర
మూర్తియయ్యు న
ల్లింగ జంగమప్రాణలింగమూర్తి
యనగవినగనాదికాదియై నన్నతి
వెగడబొగడ మహామఁదగిలి
మిగిలి
యున్నయనదృశ ప్రసన్నైక
సద్గురు
మూర్తిఁగొలువకెట్లు ముక్తిదొరకు?

వంటి పద్యాలు పెక్కులున్నాయి. మిగిలిన లఘుకృతు లన్నింటిలోకి లూ అనుభవసారంలోనే అత్యధికంగా తాత్త్విక భాషా సంపదను వినియోగించాడు సోమన – సర్వసామాన్య దృష్టితో చూచినప్పుడు ఉది కూడా తక్కిన వాటివలెనే జానుతెనుగు కృతి కానేరదుగాని తత్సమ తద్భవ దేశ పదయుక్తమైనదే జానుతెనుగన్న నిర్వచనాన్నునుసరించితే వేదాది ఆంధ్ర కావ్యాలన్నీ జానుతెనుగు కావ్యాలైనట్లే యీ అనుభవసారం కూడా జానుతెనుగు కావ్యమవుతుంది. తత్సమ తత్భవ దేశ పదజాలాన్ని నిర్వివక్షగా వినియోగింప బడిన యీ లఘు కృతులలో తెలుగు, తెనుగు, జానుతెనుగు, ఆంధ్రభాషవంటి పదాల నెక్కడా సోమన ప్రయోగించలేదు. కాని అన్ని కృతులలో వలెనే తత్సమ తద్భవ దేశ్య పదజాలాన్ని నిర్వివక్షగా వాడిన చతుర్వేదసారాన్ని ఆంధ్ర భాషలో వెలువరించు తున్నానని సోమన వక్కాణించాడు. కేవలసీస పద్యమయంగా వెలసిన యీ చతుర్వేదసారం బసవలింగ మకుటంతో సుమారు మూడువందల పద్యాలతో లభ్యమైనది. అనేక శ్రుతి స్మృతి శాస్త్రాది గ్రంథ ప్రమాణా పూర్వంగా బసవశబ్దవిచారణ, బసవ నామోచ్చారణ మహిమ, శివాధిక్యం, విభూతి రుద్రాక్ష లింగ ధారణ మాహాత్మ్యం, ప్రకృతి పురుష నామాలు, విష్టు భక్తులు శివభక్తు లవడానికి కారణం. అశుచి నిరసనం-చరలింగస్తుతి-శీల లక్షణం-శివానుభవ మాత్ర వివరం మొదలైనవిషయాలనేకం ఈ గ్రంథం లో నిరూపింప బడినాయి. పండితారాధ్య చరిత్రలో పేర్కొన బడినట్లు వరపీర భక్తితో సవేదికంగా నృజించ బడిన చతుర్వేద సారంలో వేదాదులు కాక యే యే శాస్త్ర గ్రంథాలు ప్రమాణీకృతాలై విషయ వివరణం చెయ్యడం జరిగిందో సోమన తన చతుర్వేద సారంలోని యీ క్రింది పద్యంలో స్పష్టీకరించాడు.

శ్రీ రుద్రజాబాల శ్వేతాశ్వతర
బృహ
దారణ్య తైత్తిరీయములయందు
బ్రహ్మ బిందుసుపంచ
బ్రహ్మాత్మ గర్భకా
త్యాయనీ శుక్లకాల్గ్ని రుద్ర
కాపాల బాష్కల గాలవ వైనేయ
శాండిల్య ప్రశ్న సుశంఖహంస
పవమానకైవల్య బ్రాహ్మణాది
శివ సం
కల్ప నారాయణ కాణ్వముఖ్య
శాఖలందుపనిషచ్చయముం
దధర్వణ
ఋగ్యజుస్సామము లెంచి
మించి
శ్రుతిపురాణాగమములందు
శుద్ధవీర
శైవమునకును దగినట్టి సరణు
లెల్ల
జేర్చి మీకృప వలనను
జెడని భక్తి
పదము చేత రచించెద బసవ
లింగ!

యితత్సమ తద్భవ దేశపదజాలంతో మామూలు ఆంధ్రలాపలోగదియించ బడిన యీ చతుర్వేద సారంలో కొన్ని పద్యాలు ఈ క్రింది పద్య భావుల అభిప్రాయం ప్రకారం జానుతెనుగంటే "ఆంధ్రభాష" అన్న మాటేకదా! అంటే ఆంధ్రభాషకూ జానుతెనుగుకూ ఏమాత్రం భేదం లేదన్నమాట. ఇంగా గట్టిగా చెప్పాలంటే జానుతెనుగు-ఆంధ్ర భాష ఈ రెండూ పర్యాయ పదాలన్నమాట గదా! ఈసిద్ధాంతంలో ఉన్నలోగుట్టు ఇది అని మనం తెలుసుకున్నప్పుడు "తత్సమ తద్భవదేశ పదాలతో కూడిన భాషే జానుతెనుగు" అని చెప్పబడిన నిర్వచనానికి, ఆ నిర్వచనం చెప్పిన మహానుభావులకు, చేటులెత్తి ఒక్క నమస్కారం పెట్టి ఈ భాషా వివాదం మానివెయ్యడం పుణ్యమనిపిస్తుంది. జానుతెనుగుకు ప్రత్యేకత ఉన్నదని గుర్తించుతూనే దాని కాప్రత్యేకత లేదన్నట్లు ఆంధ్ర భాషే జానుతెనుగనవలసిన స్థితిలో జానుతెనుగుకు నిర్వచనం చెప్పడంకంటే ఘోరమైన తప్పిదమూ స్వభావ వ్యామాతమూ మరొకటున్నదా? (సశేషం)

జానుతెనుగు తీరు తెన్నులు శ్రీధిక క్రింద నవంబరు 27 డిసెంబరు 4 తేదీలలో వెలువడిన వ్యాసాలు రెండిటికి మధ్యలో సమన్వయం కుదిర్చే వాక్యాలు ముద్రణలో లోపించాయి 4వ తేదీన వెలువడిన వ్యాసం మొదట ఈ క్రింది వాక్యాలు చేర్చుకొన ప్రార్థన.

"వాస్తవానికి అచప్పట్లు కొట్టేవారికి బాగా ఉన్నదని ప్రశంసించే వారికి ప్రతివ్యక్తికీ ప్రతి శబ్దమూ అర్థమవుతుందను కొనడంపొరపాటు ముఖ్యంగా శ్రీ పుట్టపర్తి శివతాండవ గానం చేస్తుంటే అరచనలోని ఇంపు సొంపులకు శబ్దాడంబర సౌందర్యానికి గాన మాధుర్యానికి శయ్యాసౌభాగ్యానికి మెచ్చుకొనని వారుండనే ఉండరు. కాని పుట్టపర్తి కావ్యగానం చేస్తున్నప్పుడు ఆగానవేగంలో ఒకదాని వెంట ఒకటిగా వెంటవెంటనే శబజాలం దొర్లుతుంటే ఆ పఠనంలో శబ్దాలు దొర్లినంత వేగంగా యెంత పండితునికైనా శబ్దార్థజ్ఞానం అదివింటున్నప్పుడుకలుగదు. ఒక కావ్యంలోని గుణాలను గాని దోషాలనుగాని విడమర్చి పేర్కొనడానికి సావధానంగా స్వయంగా కావ్యపఠనం నిసినప్పుడున్నిన్ని అవకాశాలు ఇతరులు కావ్యగానం చేస్తుంటే వింటున్నప్పుడుండవు కాగా కావ్యగానం జరుగు తున్నప్పుడు వినేవారందరికీ సెభాష్ అనే వారి కందరికీ ప్రతి శబ్దమూ అర్థమవుతున్నదను కొనడం సత్యవిదూరమైన విషయం. కొన్ని కొన్ని సందర్భాలలో వేదాంతపరమైన జానపద సాహిత్యం గురించి నేను ఉపన్యసించ వలసి వచ్చినప్పుడు ప్రాచీన అజ్ఞాతకవి రచియించిన

నీళ్ళులేని నిండు జలధిలో
తానమాడిరి బాలలూ
వీలులేని వలలు పన్నిరి జ్ఞానులూ

అన్నచరణాన్ని పాడి దీన్నే అనుసరించి నేనెన్నడో వ్యవసాయపరంగా రచియించి ఒక సందర్భంగా ఆంధ్రప్రభలో (దిన పత్రిక) వెలువరించిన

మబ్బు లేకా కుండపోతగ
కురిసె వానల ధారలూ
కాడి లేకా చాళ్ళు దున్నెను
కోడెలూ

.....

సవరణ

జానుతెనుగు తీరు తెన్నులు శ్రీధిక క్రింద నవంబరు 27 డిసెంబరు 4 తేదీలలో వెలువడిన వ్యాసాలు రెండిటికి మధ్యలో సమన్వయం కుదిర్చే వాక్యాలు ముద్రణలో లోపించాయి 4 వ తేదీనవెలువడినవ్యాసం మొదట ఈ క్రిందివాక్యాలు చేర్చుకొన ప్రార్థన.

"వాస్తవానికి అచప్పట్లు కొట్టేవారికి బాగా ఉన్నదని ప్రశంసించే వారికి ప్రతివ్యక్తికీ ప్రతి శబ్దమూ అర్థమవుతుందను కొనడంపొరపాటు ముఖ్యంగా శ్రీ పుట్టపర్తి శివతాండవ గానం చేస్తుంటే అరచనలోని ఇంపు సొంపులకు శబ్దాడంబుర సౌందర్యానికి గాన మాధుర్యానికి శయ్యాసౌభాగ్యానికి మెచ్చుకొనని వారుండనే ఉండరు. కాని పుట్టపర్తి కావ్యగానం చేస్తున్నప్పుడు ఆగానవేగంలో ఒకదాని వెంట ఒకటిగా వెంటవెంటనే శబజాలం దొర్లుతుంటే ఆ పఠనంలో శబ్దాలు దొర్లినంత వేగంగా యెంత పండితునికైనా శబ్దార్థజ్ఞానం అదివింటున్నప్పుడుకలుగదు. ఒక కావ్యంలోని గుణాలను గాని దోషాలనుగాని విడమర్చి పేర్కొనడానికి సావధానంగా స్వయంగా కావ్యపఠనం నిసినప్పుడున్నిన్ని అవకాశాలు ఇతరులు కావ్యగానం చేస్తుంటే వింటున్నప్పుడుండవు కాగా కావ్యగానం జరుగు తున్నప్పుడు వినేవారందరికీ సెభాష్ అనే వారి కందరికీ ప్రతి శబ్దమూ అర్థమవుతున్నదను కొనడం సత్యవిదూరమైన విషయం. కొన్ని కొన్ని సందర్భాలలో వేదాంతపరమైన జానపద సాహిత్యం గురించి నేను ఉపన్యసించ వలసి వచ్చినప్పుడు ప్రాచీన అజ్ఞాతకవి రచియించిన

నీళ్ళులేని నిండు జలధిలో
తానమాడిరి బాలలూ
వీలులేని వలలు పన్నిరిజ్ఞానులూ

అన్న చరణాన్ని పాడి దీన్నే అనుసరించి నేనెన్నడో వ్యవసాయపరంగా రచియించిన ఒక సందర్భంగా ఆంధ్రప్రభలో (దినపత్రిక) వెలువరించిన

మబ్బులేకా కుండపోతగ
కురిసెవానల ధారలూ
కాడిలేకా చాళ్ళుదున్నెనుకోడెలూ

భారతదేశంలో అవినీతి పోకడలు

(శివ పేజీ తరువాయి)

సమాజమునకును నిర్మాణములో వ్యత్యాసమున్నది. వారిమాదిరి పలు దేశములనుండి వలసవచ్చి మిశ్రితమైన భిన్నసాంస్కృతిక అవక్య మిశ్రిత సమాజముకాదు. మన సమాజములో అరింట ఐదుమంది గ్రామీణులు, పదింట ఏడుమంది వ్యవసాయ జీవికులు, తరతరములుగా ఏకగ్రామ నివాసులై ఊడలు దిగిన కుటుంబములుమనవి. వీరిలో ఏకొద్ది మంది మాత్రమోబట్టీలకు తర్ఫీదులు సాగించారు. పారిశ్రామిక వ్యామోహంతో, అదైనా గత మూడు నాల్గు దశాబ్దముల నుండియే చారిత్రకంగా కల్గిన మార్పులు, యాతిబాధలు పీటి మూలాన బలవంత మాఘస్నానం లాగా, పూళ్ళువదలి బ్రతుకుకై యిడుములువడిన దురవస్థలు వివరితంగా లేవుకాని అట్టి ఖాండికులమూలాన్నే ధర్మచ్యుతులైన దొంగల ముఠాలు. పుట్టినవి. మొగల్ దాడులకు తట్టుకోలేకుండా దేశముదురృక్షమైనపుడు, మేవారునుండి వలస వచ్చిన రైతు బృందమే గంగాతీరములో కాపళ్లు దించి, సదవకాశములేక క్రమేపి "చార్యా"లను పేర దొంగలై ఉత్తర ప్రదేశవాసులైనా దేశమంతటా దిమ్మరే. దోపిడిగాండ్లుగా అవతరించారు. మొగల్ సామ్రాజ్య క్షీణ దశలో. బర్తరఫైన సైనికబృందాలే "పిండారీలుగా" తయారై దేశమంతటా దోచుకొన్నారు. హైదరాబాద్ సంస్థానములో రోహిల్లా దళములను రద్దు చేయగానే యేర్పడిన బందిపోటు దొంగల ముఠాలు మొన్నమొన్నటి దాక అలజడి కలిగిస్తూ వుండినవి. ఇవ్విధంగానే జీవనోపాధిని పోగొట్టుకొని సమాజమువారికి సదవకాశము కల్గించి ఆదరించని దోపిడి దొంగ తనాన్ని అసంతృప్త వర్గములకు దారితీసిన వారే ఈనాటి బందిపోటు దొంగలు. మేకుల, కొరవ, కళ్ళూరు మొదలగు నేరములచేసెడి వర్గములు

నేరస్త జాతుల నామకరణం

వీరిని నేరముచేయు జాతులని నామకరణముచేసి 1911 లగాయితు క్రిమినల్ ట్రైబ్స్ అక్టు అను చట్టపరిత్యాగ అదుపులోకి తేసడానికి ప్రయత్నము చేసింది. క్రిందటి బ్రిటిష్ పాలన. అచిరకాలములోనే వ్యక్తిగతమైన దోషములకు జాతికంతకు కళంకమగు పేరు పెట్టరాదనియు తీవ్రచర్యలకు గురిచేయరాదనియు గుర్తించి "క్రిమినల్"అన్నపదమునకు ప్రత్యయంగా "నోటిఫైడ్" అన్న పదమును పూరించి వారికి విద్యా పన అరిక సహకారము నియోగము ద్వారా నివృత్తి సూచించారు. వీరి అధోగతినిగూర్చి—లార్డ్ రోనాల్డ్ షే వారు వ్రాసిన "ఇండియా-ఎ బర్డ్స్ ఐ వ్యూ" అన్ని గ్రంథములో వీరిని "యాన్ ఎథిక్స్ ప్రిజియెంట్" అన్నారు. నైతిక పజిజ్ఞానమస్థంభన సాదృశ్యమని నలభై లక్షలమంది వంశపారంపర్యంగా చోరత్వమే వృత్తిగా జేసుకొని "పట్టబడబోకు" మన్న ఏకైక్యనైతిక సూక్తితో మసలుతున్నారనియు వ్యాఖ్యానించారు. వీరి విషయంగా, స్వాతంత్ర్యసంపాదనానంతకరు శ్రద్ధ వహిస్తున్నాము. వారి అనంఘత్వం ధోరణిని మావుటకై వసతులు కల్గించాము. సంవిధానములో కూడా వారికిని వెనుకబడ్డ వర్గములకును అటవికులకును ప్రత్యేకమైన సౌకర్యములకును హామీ నిచ్చాము. వారి మేలుకై ప్రథమ పంచవర్ష ప్రణాళికలో 26 కోట్లను ద్వితీయ ప్రణాళికలో 83-6 కోట్లును కేటాయించాము విముక్తజాతులకు మాత్రమే యిందులో 1 కోటి 31 కోట్లు వరసగా ప్రత్యేకింప బడింది. ఇది సద్వినియోగమా ఫలవంతమా అన్న ప్రశ్న "అశ్వద్ధ ప్రదక్షిణచేశకుపుతడుము కొన్నట్లే వుతుంది.

బర్మాకు చైనాఆర్థిక సహాయం

రంగూన్, జనవరి 6

సర్వాబంధంగా బర్మాకు ఆర్థిక సహాయంచేయటానికి సో-ఎన్-లాయ్ నిశ్చయించు కొన్నట్లు ఇక్కడి అభిజ్ఞ వర్గాలలో అన్నారు:

చైనా ప్రతి పాదనను పరిశీలించేందుకు బర్మా ప్రభుత్వ నాయకులు గత రాత్రి సమాలోచనలు జరిపారు.

(గతవారం తరువాయి)

అంతా అదుర్దాగా ఇళ్ళకు పోతున్నారు. వేళ అయిపోతే చంపేస్తారేమో నని భయం పాలముక్కునే ఒక పూర్చీకావిడితో తొందరగా పరుగెడుతున్నాడు. హిందువుడి లాగ వున్నాడు. పిలకా అదీని. బిత్తరగా చూస్తున్నాడు. అవేళ వాసంత్ ఆఫీసులో ఆచార్నీ రోడ్డంట పోయోమని పిని హెచ్చరించలేకపోయిన అశక్తతే యిప్పుడుకూడా ఎదురుపడింది. "చంపడానికి వొస్తున్నారు జాగ్రత్త" అనికేకలు వేయాలని.....మాటలు తడబడ్డాయి....గొంతు ముడివిడలేదు. రెప్పపాటు కాలంలో....ఏ ముంది? అంతా అయిపోయింది. ముగ్గురు గుండాలు, ముగ్గురు మతోన్మాద రాక్షసులు!! పాలు అమ్ముకుని పొట్ట పోసుకునే అర్భకుణి పొట్టపెట్టుకున్నారు.

"అరేయ్ కాఫర్? ఎక్కడికి పోతున్నావురా?"

పాపం అతనేం మాట్లాడుతాడు! వాళ్ళ చూపులే నగంప్రాణం తీసేయి, అయినా అతనికి తెలుసు ఏం చెప్పినా ఫలితం లేదని. తల తిప్పి చూశాడు. మరికొంత మంది గుండాలు కూడా వొస్తున్నారు.

సునిశితమైన స్వభావం నిర్మల్‌ది. చేట అంటే సుతరాం కిట్టేదికాదు. భయపడి పారిపోయే లేడి చూపులు ఇప్పుడు అర్థమయా యతనికి మరు నిమునంలో మరణం తప్పదనేప్పుడు కలిగే భయ విహ్వలత....అపాలమ్ముకునే వాడి మొహంలో కనిపించింది....భీకరంగా తరుముకు వొస్తున్నారు గూండాలు....తన తియ్యని ప్రాణాన్ని అరచేతితో పట్టుకుని నిరాశగా నిస్సహాయంగా అఖరిసారి చూశాడు పావంవక్క సందులోంచి పారిపోదామని ప్రయత్నించాడు. పచ్చి నెత్తురు తాగే పిచ్చి కుక్కల్లా తరిమేరు గుండాలు

అవతలవేపు కిటికీదగ్గిరకి పరిగెత్తాడు నిర్మల్ అప్పటికే ఇత్తడి తప్పేలాలు రోడ్డుమీద పడిన చప్పుడాయాయి. కత్తి పోటుకి గిలగిల తన్నుకుని మొదలు నరికిన చెట్టులా నేల కొరిగాడు. పాలు నేల మీద కాలవలు కట్టాయి. రక్తమూ కాలువలు కట్టింది రక్తమూ పాలూ కలిసి పోయాయి ఎర్రని పాలు ప్రవహిస్తున్నాయి. నిర్మల్ చూస్తున్నాడు కిటికీలోంచి.

"పారిపో దామనేం?.... ఈ హిస్టీరీ హి...."

ప్రక్క గదిలో ఒకామె పకపక నవ్వింది. "ఓ! గుల్బానో! ఇలారా! తొరగా రావాలి....కాఫర్‌ని చంపేశారేవ్! మనవాళ్ళు...." అంది ఖుల్సాగా— 'అబ్బీ! ఎంత అందమైన దృశ్యం. ఎంత ధీరులు మనవాళ్ళు. ఎంత మంచి పని చేశారు' అని ధ్వనిస్తూంది ఆమె గొంతు. నవ్వుల కోలాహలం! మధ్య యుగాల పశుత్వం!! రాక్ష సత్వం!!!

"చూసేవా? వాడి పిలక! ఇస్టీరీ!"

"బాగా అయింది! వెధవలు పాలల్లో నీళ్ళు కలుపుతారేం. తగిన శాస్తి అయింది".

"గిర్గాంలో మన వాళ్ళని చంపేస్తున్నారుట. సరిగ్గా బుద్ధి చెబుతున్నారు. లేకపోతే బందీఖానా రమ్మట హిందువులు వెళ్ళరం బ్రతకడ మూనా?".

తొట్టె దిమ్మరించి పోయింది ఒకామె. కోడిగుడ్డు గులకలూ, ఉల్లిపాయ తొక్కలూ, అరటితొక్కలూ, బూడిదా, బుగ్గీ.....ఈగలు మూగిన అనెత్తుటి మడుగులో దిమ్మరించి పోయింది

భారతనారీ మణుల సహజ
స్వభావం!
శాంతికోసం పరితపించే వారి
హృదయాలు!!
వారి భావ సౌకుమార్యం!!!
వారి పవిత్ర మాతృత్వం!!!!

శాంధర్సులోని అవేళ నవ్వులు. ఆ హిందూ నారీమ తల్లుల నవ్వుల ప్రతిధ్వనులు ఈ ముస్లిం స్త్రీల గొంతులలో మారు మ్రోగుతున్నాయి. నవ్వులు రక్తపిపాసుల నయ్యాటలు మానవత్వాన్ని మరచిపోయిన ప్రలాపాలు— దెయ్యాలై నిర్మల్‌ని వెంటాడుతున్నాయి. ఎక్కడికి వెళ్ళినా ఏం చేసినా — నిద్రలో మెలకువలో — ..... ఆ హర్షిశం ఆ నవ్వులు వికటాట్టహాసం చేస్తున్నాయి.

చివరికి అజంతాలో నయితం అవే ప్రతిధ్వనులు ఈ అజంతాఅప్సరప్రతిమల్లో అభావాలే వ్యక్త మవుతున్నాయి. అడది అంటేనే అసహ్యమవుతూంది. భారతి అయినా సరే!

భారతి ; . . . తనని ప్రేమించి, లాలించిన భారతి — తాను ప్రేమించిన భారతి .... బ్రతుకు బరువులకి క్రుంగిపోయే నిర్మల్ చుట్టూ బంగారపు గోడలు కట్టి కష్ట భూయిష్టమైన ప్రపంచదారుణాల్నించి వేరు నియాలమకుసే భారతి!.... అసహనం పైశాచ హింసలతో నిండిన వాతావరణంనుంచి స్వయంగా తననిదూరం చేసిన భారతి!—

ప్రేమలో తులకోసం. తనకోసం సర్వస్వం త్యాగం చేయగల భారతి!

ప్రేమ! ప్రేమ? నిర్మల్‌కి నవ్వు వొచ్చింది. ప్రేమ అసహనం,—ప్రేమా అసహనం! అసహనం ప్రేమా!!

మనంసోదరులం. మనం ప్రేమికులం మనం స్నేహితులం! అతనన్ని మాటలం.

అజంత

మనం ప్రేమతో ముడిపెట్టుకుంటాం ద్వేషంతో ఉరిపెట్టుకుంటాం ఒకళ్ళ నొకళ్ళం సాయపడుకుంటాం. చంపుకుంటాం రాళ్ళేగిరేసుకుంటాం....బాంబులు వేసుకుంటాం!—ఇళ్ళకు నిప్పు పెట్టుకుంటాం....పిల్లల్ని చంపుకుంటాం....పీకలని నరుక్కుంటాం!— ఒకళ్ళని ఒకళ్ళు.... ప్రేమించు కుంటాం!....

"ఈ మృత కళేబరాలు చూడండి తలలు నరికేశారు!" విధి విరామం లేకుండా ప్రదర్శకుని రొద సాగుతూనేవుంది బాగా అలసి పోయాడు. చెమట పోస్తోంది. కాని అతని వ్యాఖ్యానంలో అలసట కనిపించదు భారతి సునిశితమైన, సుకుమారమైన హృదయంగల భారతి కళ్ళల్లో కరుణ పెట్టుకు చూస్తుంది చిత్రాల్ని బొమ్మలయితేనేం మృత కళేబరాల్ని చూసే టప్పటి కల్లా బాధపడి పోయింది!

ప్రదర్శకుడు చెబుతున్నాడు" ఆస్తికులనందరినీ శిరచ్ఛేదం చేసి కాకులకి గద్దలకి పడేశాడు ఆరాజు. పాపాత్ముడు!.

"పాపాత్ముడు ఎలా? కాకులూ గద్దలూ అంటే అతనికి యిష్టం కాబోలు. వాటి ఆహారం కోసం కొంతమందిని చంపుతాడు లావుంది. ఎవళ్ళని చంపితే ఏం"? అసంబద్ధమైన ఆలోచన నిర్మల్ మెదడులో పాకింది,

* * *

మృతకళేబరాలు!

ముడతలు పడి గడ్డకట్టి, కుళ్ళిపోయిన ఇరవైయేడు మృతకళేబరాలు....రాతినేల మీద పడి వున్నాయి....

మూలం
కె. ఎ. అబ్బాస్

అనువాదం
శశాంక

మొదలు కోసిన వరివనలు పొలాల్లో పడి వున్నట్లున్నాయి....

కసాయి దుకాణంలో వొలిచేసిన చర్మంతో, కారుతూన్న రక్తంతో, వేలాడి ఇరవైయేడు మేకలమల్లే....

ఇరవైయేడు మృత కళేబరాలు-కొయ్యఅయి ముడుచుకుపోయి కుళ్ళిపోయాయి.

కొత్తగా గాయపడ్డ వాళ్ళని హాస్పటల్లో చేర్చారని తెలియగానే చూద్దామని బయలు దేరాడు నిర్మల్. ఆ కళేబరాలను మృత్యువు కూడా అంతం చెయ్యలేదు. చల్లగా—మంచుకంటే చల్లగా వున్నరాతి నేల మీద పడివున్నారు. పొడుచుకు చావడంతో వాళ్ళ పని పూర్తి కాలేదు.... డాక్టరు శవ పరీక్ష చేస్తాడు, పంచాయితీ అంతిమ నిర్ణయానికి వొదిలి పెడతాడు. మిగిలిన శల్యాలు పరీక్షించి పంచాయితీ.... అఖరి సారిగా వాళ్ళు చనిపోయారు' అని నిరూపిస్తుంది.

అప్పుడెప్పుడో స్నేహితులతో మెడికల్ కాలేజికి వెళ్ళాడు నిర్మల్. అక్కడ చూశాడు ఇలాంటి భయంకర దృశ్యాన్ని అంతే....మళ్ళీ ఎప్పుడూ ఏరడు.

సరిగ్గా ఇరవైయేడు మృత కళేబరాలు—ముసలి వాళ్ళు....పడుచు వాళ్ళు....స్త్రీలు....పిల్లలు.... వీపులో బాకు పోట్లు! చీల్చిన కడుపులోంచి వేలాడే పేగులు!! పట్టుతెగి వేలాడే పీకలు!!! తెగిపోయిన కాళ్ళూ చేతులు!!!!

హిందువులో? ముస్లిములో? ఎవరైతేనేం? అంతా శవాలు! పెద్దా పిన్నా, కలిమి కేమీ అంతా వొక్కటే! సౌభ్రాతృత్వ స్వభావంతో సమన్వయ పరిచే మృత్యు ముఖంలో అంతా వొక్కటే!—మతోన్మాదంతో కైపెక్కిన హంతకుని కత్తి వాళ్ళనందరినీ సమానంగా సన్నిహితంగా అ చల్లటి రాతి నేల మీద పడేసింది.

చల్లటి రాతినేల!

వారికి అదే పాకిస్తాన్ - హిందూస్థాన్!

అర్థం లేని మరణం! శూన్యమైన నేత్రాలు.... చూపుల్లేని నేత్రాలు .... జీవంలేని నేత్రాలు! చట్టమైన వొంటరితనం.... కరుణలేని కటిక చీకటి!

ఇదే వాళ్ళ స్వేచ్ఛ.... ఇదేవాళ్ళ స్వాతంత్ర్యం! ఇదే వాళ్ళ యిస్లాం! ఇదే వాళ్ళ వేదఘోష!!

శంభోశంకర!.... అల్లా హొ అక్బర్!!

రాజకీయ కార్యాచరణకి దూరంగా వుండేందుకు ప్రయత్నించేవాడు నిర్మల్ జీవిత భృతికోసం విలేఖరిగా వున్నాడు. దేన్ని పట్టించుకోనేవాడు కాదు. అయినా మత కలహాలు ప్రబలిన మూడోనాడే శాంతి రక్షణ దళంలో చేరాడు. శాంతి రక్షణ దళం అయినా, సేవాదళం అయినా. అంజుమన్‌కు దామావతన్ అయినా ప్రచారం అవసరం - అంచేతనే ప్రఖ్యాత దినపత్రికా విలేఖరి నిర్మల్ ఆ శాంతి రక్షణ దళానికి కార్య నిర్వాహక వర్గ సభ్యుడుగా ఎన్నుకోబడ్డాడు అన్ని మతాలకీ ప్రాతినిధ్యం వహించక పోతే ప్రజాస్వత్వం గుర్తించదు కాబటి తన పొరుగువాడు అహమ్మద్ కూడా కమిటీ మెంబరు అయాడు. ఆ శివాజీ పార్కు అంతటికి అయన ఒక్కడే ముస్లిం.

నిర్మల్ శాంతి రక్షణదళ వ్యవస్థావలో నిమగ్నుడైపోయాడు. మత కలహాలమూలంగా జడత్వం అసహాయతా మానవుల్లో పెరిగిపోయాయి. నిర్మాణాత్మకమైన శాంతి రక్షణ కార్యక్రమం ద్వారా విషమ పరిస్థితులని తట్టుకో వచ్చునను కున్నాడు వెంటనే నిర్మల్ కార్యక్రమంలో ప్రవేశించాడు; రణభేరీ విని కార్యోన్ముఖుడయే యుద్ధ సైనికుడి లాగ..... రాబోయే కష్టాల్ని ఆలోచించకుండా! ఇది మాత్రం యుద్ధం కాదూ?— యుద్ధం!.... చీకటికీ, వెలుతురుకీ.... శాంతికీ, విధ్వంస నానికీ.... మధ్య జరిగే పెద్ద సంఘర్షణ! మహాయుద్ధం!! శాంతి సైనికుడు నిర్మల్. పశుప్రాయమైన హింసాకాండకి, మూఢ మతావేశ పైశాచిక కృత్యాలకి..... వ్యతిరేకంగా వీరు నిపలిపోరాడుతున్నాడు!.... విధీవిరామం లేని పోరాటం!!.... బ్రతుకు వృధా కాలేదు మానవుని కనీస విధి నిర్వర్తిస్తున్నాడు!— అసంతృప్తే ముందుకి నడిపిస్తూంది నిర్మల్‌ను.

అస్తమానుభారతి నిర్మల్‌ని వేపుకు తినేది. ఈ పైశాచిక వాతావరణానికి దూరంగా—అతిదూరంగా ఎక్కడికో ఒకచోటికి పోదాం రమ్మని— "మత కలహాలకు దూరంగా పోదాం ఆగ్రా! ఢిల్లీ! కాశ్మీర్! అజంతా! ఎల్లోరా! మైసూర్! సిలన్" నిర్మల్ తలవుల్లోలేని అనేక సూక్ష్మ ప్రదేశాల్ని ఊహానేత్రాలక చూపిస్తూ ఆశపెట్టింది. భారతి! విద్యుక్తధర్మం నిర్వర్తించకుండా బొంబాయి విడిచి పెట్టడం పిరికితనం! ఆత్మవంచన!! ఎన్నో వాదించేది భారత-వరప్రసాదితమైన కళా హృదయంగల నిర్మల్ బోటివాళ్ళు అకారణంగా ప్రమాదాలకి గురి కావడం అర్థంలేని దుర్వ్యయం....అనేది....కాని ఏం లాభం? ఆఫీసు సమయాలు తప్పిస్తే కాలమంతా శాంతి రక్షణదళ కార్యక్రమమే.

శాంతి రక్షణదళ కార్యక్రమం, కార్య నిర్వాహక సభ్యులందరూ ఇంటింటికి వెళ్ళాలి. అన్ని మతాల వారికి మత సామరస్యం గురించీ, శాంతిస్థాపనావసరాల్ని గురించీ ప్రబోధించాలి. అసహనాన్ని రూపుమాపడానికి, ప్రశాంత వాతావరణాన్ని తిరిగి నెలకొల్పడానికి, అదొకలటేమార్గం....నిర్మల్ అనుకున్నాడు. బొంబాయి అంతావుఖార్లతో నిండిపోయింది. అఖరికి శివాజీపార్కు చుట్టుపట్లకూడా అర్థంలేనివదంతులు వాతావరణం విషపూరితంగా వుంది.

ముసల్మానులు మాహిమ్‌నించి శివాజీపార్కు హిందువులమీద దాడి చేస్తారట.

శివాజీపార్కు హిందువులు మహిం లోని ముస్లిములమీద దండెత్తి సిద్ధంగా వున్నారట.

హిందువులు పాలల్లో విషంకలిపి ముస్లిములకు అమ్ముతున్నారు!

టొమేటాల్లోనూ, కేబీజీల్లోను, విషం యెక్కించి ముస్లింలు హిందువులకి అమ్ముతున్నారు!

ఇరానీ హొటల్లో టీ త్రాగారు జాగ్రత! దాంట్లో విషం కలిపేస్తున్నారు.

హిందువుల మిఠాయి కొట్లలో ఏమీ కొనకండి. విషం కలుపుతున్నారు,

ఇట్లా....వదంతులు! వుకార్లు!!
అబద్ధాలు,—పచ్చి అబద్ధాలు!!!

పట్టుంఅంతా పాకి పోతున్నాయి. ఈ వదంతుల్ని రూపుమాపడమే మన మొట్టమొదటి పని....నిర్మల్ అహమ్మదూ అనుకున్నాడు. కాని బాగా వేళ్ళుపారిన అబద్ధాల్ని రూపుమాపడం అంత తేలిక కాదని వెంటనే తెలుసుకున్నాడు.

శాంతి రక్షణా కార్య క్రమం? మొట్టమొదట విరాళాలు వసూలు చెయ్యాలి. అహమ్మదూతనూ ప్రతి ఇల్లూ తిరిగారు. నిధివసూలు చేశారు కొందరు విరాళాలు ఇవ్వం అని ఖచ్చితంగా చెప్పారు. నెల సరి చందాలు కూడా ఇవ్వడానికి నిరాకరించారు.

"ఆ—శాంతి రక్షణ దళం—మీరూను....వెళ్ళండయ్యా—హిందువులు వేసే ఎత్తుగడలు మాకూ తెలుసు—మా ఆత్మరక్షణకి పథాన్లని పెట్టుకున్నారు అన్నారు ముస్లిములు.

"నిజంగా అవసరం వచ్చినప్పుడు మీరేం చెయ్య గలుగుతారయ్యా? మేము శిక్షు లిఎలాగూ నియమించుకున్నాం వెండి శాస్త్రరీత్యా కృపాణాన్ని ధరించే అధికారం వాళ్ళకు వుండనేవుంది" అన్నారు హిందువులు.

హిందువులూ ముస్లిములూ కూడా కలసి రావడంలేదు అయితేనేం? నిధి వసూలు అయిపోయింది నెలకి ఏభై రూపాయల జీతం మీద ఇరవైనుంది రక్షకభటుల్ని నియమించారు. కర్ఫ్యూలేని సమయాల్లో వీధులో గస్తీ తిరగాలి వారు. భటులు వుండవలసిన ప్రదేశాల్ని కమిటీ నిర్ణయించుంది.

"ప్రత

నన్నయ ఎఱ్ఱనల కవితారీతులు

శ్రీ దీసాల పిచ్చయ్యశాస్త్రి విమర్శకు
శ్రీ వేదాల తిరువెంగళాచారి విమర్శ

రాజన్యాద్యేహవత్స్యామి కృష్ణ యంమే కృతంత్యయా" అనిమూలం. దీన్నిబట్టి "విహితానురాగము" పాఠమేకదా సరియైంది. మూలాన్ని ఆలోచించకమునుపే పిల్లల వ్యాకరణంతో బారతాన్ని దిద్దడానికి తయారైతే తప్పు. పారానికి ఇట్లా సామాన్య బుద్ధిమంతులకు గూడా సరళమైన లెనిని యతిభ్రంశాల కుదాహరణంగా వ్రాసిన శాస్త్రిగారి ప్రతిభ, పరిశీలనం, భాషాసేవ ఇవన్నీ సత్యాలం. మైన సాక్ష్యంతానే బయట పడుతున్నవికదా?

ఉదాహరణాలు అనుచితాలని సిద్ధాంతపరచాం. నా వాదంకానీ నా సిద్ధాంతంగాని నా అంతరంగసాక్ష్యంకాని వారిబోంట్లకెవరికీగూడా అప్రతిష్టయేనని తేరిచూడడానికి గూడా శక్యమైందికాదనీస్పష్టంగాచెప్తున్నాం. సంతెల్లో ధైర్యంవుంటే మీవూళ్లో సభచేయించి నాకు కబురు చేయండి. నేనువస్తాను. లేదా యిక్కడికి మీరు వస్తానంటే నేను సభ యేర్పాటు చేస్తాను. రండి ధైర్యంవుంటే. లేకపోతే "నోచేద్భూప్రతత మాత్యనాకృత మివస్తాన్నాద్భహిర్మాకృధా?" అని పండితరాజన్నట్లు చేయండి. ఇక నెవుడు ఇట్టి అనవసరమైన అప్రసంగం చేయకండి.అసలు సాహిత్యం అంటే ఏమిటో? భారతకవిత్వపు తీరేమిటో? అందులోను నన్నయ భట్టారకుని కవితాశైలి ఎటువంటిదో చక్కగా పెద్దలవద్ద చిరకాలం శుశ్రూష చేస్తేనేగాని తెలియదం కుదురదు. ఎవరో "శశ్శోటిగాళ్ళు" పిచ్చిప్రసంగాలతో దాబులు కొట్టేవాళ్ళు. చప్పుచుప్పుపదాలతో జల్లి కవిత్వం చెప్పేవాళ్ళు ఇటువంటి వాళ్ళవద్ద యెంగిలి ముక్కలు నాల్గు నేర్చుకొన్నంతమాత్రాన తెనుగు భారతం లేశంకూడా చారనీయదు.

ఎఱ్ఱన్నగారెక్కడ అరణ్యపర్వశేషాన్ని రచించారని అన్నాడో శాస్త్రిగారు చూపగల్గాలి. "అరణ్యపర్వశేషము బూరించెన్" అనివకమాట. "అరణ్యపర్వశేషోన్నయము" అని మరోమాట ఎఱ్ఱన అన్నాడు. మొదటి మాటలో "పూరించెన్" అంటే రచించడంకాదని శాస్త్రిగారి స్వయంగా భారతిలోని రెండవ వ్యాసంలో స్వక్షత రవంతో అంగీకరించారు. కనుక అక్కడ రచించాడని ఎఱ్ఱన అనలేదుకదా! ఇక రెండవది "అన్వయము" ఈ పదం రచించడం అనే అర్థాన్ని చెప్పుతుందని సంస్కృతం తెలిసిన యివ్యక్తి అనదు అనలేడు. అసలు ఆయనే "ఎన్నికమై అరణ్యపర్వశేషోన్నయముం బొనర్చి ప్రబంధపరమేశుడని పేర్పడితిని" అన్నాడు. అనగా అరణ్యపర్వశేషాన్ని (ఎన్నికతో) చక్కగా ఊహించి పైకితీసుకొని వచ్చినాను అవుడా ఎన్నికసేగా నడుపుటవలన ప్రబంధం సరిగాకూర్చుటయందు పరమేశుడని పెద్దలని అనేకదాభావం. ఇక ఎఱ్ఱన్న రచించానని ఎక్కడచెప్పాడు? రక అమ్మోర్రాయకండి. రచించితిని కన్నుతోమిరుచూపారె. కేవలంగా అబద్ధాలాడడమేనా? నన్నయమూడు పర్వాలుర చించాడని తిక్కన మారన అప్పనలన్నా వారిమాటలు ప్రమాణాలు కావని మీరు మహాత్పరివాదదోషాన్ని తలపై కెత్తుకొన్నారు. కాన నేను కాదు "నేను అరణ్యపర్వశేషాన్ని స్వతంత్రంగా రచించానని ఎఱ్ఱన్న చెప్పినట్లుగా యీరు ప్రమాణం చూపే వరకు ఇదో పరబ్రహ్మహత్యవలె మాకు తప్పనేతప్పదు.

"సకలధర్మవిదుండవు సర్వలోక" అని ప్రాసయతిభంగాని కుదాహరించారు శాస్త్రిగారు. సవిశేషస్థలాల్లో నన్నయగారి శైలిని" లోకనాథ! యిట్టి లోకవిరుద్ధంపువరము" అనే వెనుకటి స్థలాన్నిబట్టే ఊహించవచ్చునే సులభంగా? అపుడు "సకలధర్మవిదుండవు సకలలోక" అని పాఠం స్పష్టంగా మీరు వ్రాసినవానిలో నొక్కటికూడా యతిభ్రంశోదాహరణాలుగా నీయదగదని తేల్చాం. ఇటువంటి అనుచితాలైన ఉదాహరణాలు తామి చ్చినందువల్ల తాము గొప్పపరిశీలకులమనీ బాపాసేవకులమనీ శాస్త్రిగారనుకోవచ్చు ఇటువంటివారు మరికొందరు వీరిని పరిశీలకులుగాను విమర్శకాగ్రగణ్యులుగాను అనుకోవచ్చు కానీ బుద్ధిమంతుడైన ఏఒక్కరుకూడ అట్టా తలవరు. ఇవి నేను వ్యాసంలేవని నామీద శాస్త్రిగారు కోపపడుతున్నారు అడిసభాధ్యక్షులు నేను దయవలేదట నాపరిశీలన అసమర్థమట నాపని సత్తా శూన్యమైనదిమట ఉల్లంఘనలతో సిద్ధాంతాలు వ్రాశానట. ఈ మాటలెవరి కన్నయిస్తేనో పెద్దలే నిర్ణయిస్తారు. నేను తీర్పరి అని అనక్కరలేదు.

ప్రసంగం కిక్కిందినకు ఇక్కడ ఇంకొక విషయం వ్రాయవలసింది నేను నన్నయగారి కవితాశైలిని నిరూపిస్తూ ఎక్కడా వాడినపదాన్నిమరొకసారి వాడడం నన్నయశైలికాదు. అన్నారు. "నైకంపదంద్విః ప్రయోజ్యంప్రాయేణ" అని వామనసూత్రం. (ఇక్కడకూడా "ప్రాయేణ" అని వుంది కనుక ఇదికూడా "ఉజ్జాయింపు" సిద్ధాంతమంటారా శాస్త్రిగారూ?) దీనికొక పత్రికాపండితుడు కోపంచేశాడు "హిమకరుదొట్టి" అనే పద్యం ప్రముఖంలోనే వుందికదా? దాంట్లో "వంశకర్త" "వంశము" అని రెండుసార్లకపదాన్ని నన్నయ వాడలేదా?" దాన్నికూడా గమనించలేదావార్లు"ఇటువంటి పెరుగుతోటకూర "ఎఱ్ఱన" స్వయంగానే చెప్పాడు. శేషంలో "ఎక్కడ నన్నయ రచన ఎట్లా వుంటుంది" ఎట్లా వుండడానికి వీలో, దానినంతా ఎన్నికచేసి ఊహించి దానినంతా సరిగా ప్రబంధించుటవలననే తనను ప్రబంధపరమేశ్వరుడన్నారు పెద్దలు" అని భావంతో "ఎన్నికమై ప్రబంధపరమేశుడనంగ సరణ్య పర్వశేషోన్నయ మూహించించితే నన్నయభట్ట తిక్క కవినాథుల కెక్కిన భక్తిపెంపునన్" అని సృసింహ పురాణంలో రాశాడు (ఇదిగా "ఎఱ్ఱన" న్యాసంలో నిరూపించాను.) ఎవరికి వారు స్వంతంగా కవిత్వం రాయనిగ్రహపచ్చును గాని పరోకరి కవితలో అందులోను అతిప్రాచీనమై కవిజీవోపమైన కవితలో ఎన్నిక చేసి – పద పదార్థాదికమును సరిగా ఊహించి ఆ ప్రాచీనకవి కవిత్వమే అనుకొనేటట్లు కూర్చుతంబాలా కష్టం. అతిసన్నిహితంగా వుంటూ, వకరొకరి భావాలను వకరి కొకరు విశదంగా తెల్పుకుంటూ అనేక పర్యాయాలు కవిత్వాలు కల్పుకొంటూ వుండేవారే సరిగా కలియక తప్పిపోతూ వుంటారు. ఇది వీరి గురువులు తిరుపతి వెంకటకవుల శతావధాన కవిత్వంలోను తదితర స్థలాల్లోను గూడా చాలా పర్యాయాలు వీరి కందరికి శ్రోతలకూ అప్పటి ప్రస్థులకూ కూడా అనుభూత పూర్వమే. తిరుపతి శాస్త్రిగారు చెప్పిన మొదటి పాదాలను ఎన్నింటినో వెంకట శాస్త్రిగారు కొట్టి పారవేయించి అసలు వృత్తాలతో గూడ మార్పించి క్రొత్తగా రాయించడం వగైరా పత్రికల కెక్కేవున్నవి. ఇట్టి స్థితిలో పైతెప్పిన నన్నయ కవితలో ఎఱ్ఱన తగినట్లుగా ఎంతో ధీర విచారంచేసి ఎన్నికతో సాధుజనులు హర్షించేటట్లుగా కూర్చి అరణ్య పర్వశేషము నన్నయ యొనర్చినాడంటే ఎంతటి అఘటిత ఘటనవో సత్కవిత్వానికి అలవడిన వారికి తెలియవచ్చే నంగతే. ఇంతెందుకు? ఈ పండితులము, కవులము, అవధానులము, విమర్శకులమూ అనుకొనేవాళ్ళ కందరికి గూడా ఈనాటికీ అది ఎఱ్ఱన రచన, ఇది నన్నయ రచన అని విడదీసి నిరూపింప శక్యముగా నంతటి ప్రబంధన మా మహానుభావునకు శంభుదానునకు (జ్ఞానం మహేశ్వరాదిచ్ఛేత్) మాత్రమె చెల్లినది. కనుకనె "తద్రచనయకా నారణ్య పర్వశేషము బూరించె నతడు. ఇట్టి అఘటిత ఘటనా సామర్థ్యం గమనించే "ప్రబంధ పరమేశ్వరుడు" అన్నారు. అఘటిత ఘటన పరమేశున కొక్కనికే కదా సాధ్యము?

ఇంకొకటి గూడా ఇక్కడ గమనించండి. పైవాదం తరువాత పాదంలో "నన్నయభట్ట తిక్క కవినాథుల కెక్కిన భక్తి పెంపునన్" అన్నాడు కదా! ఇక్కడ తిక్కన్న మీది భక్తి యేదో గ్రహించండి. సరిగా సందర్భం గ్రహించాలె. "నన్నయ మూడు పర్వాలు రచించినాడు" అని తిక్కన అన్నాడు. అది ఎఱ్ఱన్న నాటికి మూడో పర్వం చివర శిథిల శిథిలమై వుంది. దీన్ని సరిగా అదుకగల నాథుడు లేడు; క్రమంగా అసలే లుప్తమైపోతుంది. అపుడు తిక్కనార్యుని మాట అనృతమై తీరుతుంది. మూడో పర్వంలో సగానికి గూడా తక్కువే కదా నన్నయ గ్రంథం ఇప్పటికి అగుపడుతున్నది! కనుకనే సగాని కెక్కువగా ఇప్పటికి కనుపడుతున్న అరణ్య పర్వశేషాన్ని ఎఱ్ఱన్నగారు స్వయంగా రచించినాడన్న వాదంలో తిక్కనార్యుని మాట అబద్ధం కాకతీరదు. అపుడు "తిక్కన మీది భక్తి పెంపు" ఏది? లేదు. కుదురదు కాగా ఈ మహానుభావుడు- "ఎఱ్ఱనార్యుడు" సకలలోకైక విదితుడైన నన్నయ సారస్వతాంశ ప్రకస్తి తన జెందగా- నన్నయగారి గ్రంథభాగముల మంచి తనకు లభింపగా "దుఃఖం సతాంతదసమాప్తి కృతం విలోక్య" అన్నట్లుగా "సాధుజన హర్షసిద్ధిగోరి" తద్రచనయకా- నన్నయ రచన యనునట్లు "అరణ్య పర్వశేషమును పూరించినాడు. శేషరచనతో అరణ్య పర్వము పూరితమగును కాని అరణ్య పర్వశేషము పూరితముగాదు. కనుకనే శేషములోని శిథిలాంశములను లుప్తప్రాయములను, లుప్తములను పూరించినాడు. ఇది "శేషము పూరించెన్" అని. అయన స్వకణ్ఠరవమే ఇట్లు నన్నయ గ్రంథము పూరిత మగుటవలన నన్నయ రచన అరణ్య పర్వశేషము ఉన్నయమై నన్నయ మీది భక్తిపెంపున నమకూడినది. తిక్కన్న మాట సత్యోపేతమై అతని మీది భక్తియు పెంపొందినది. ఇంతకన్న మరొక విధమున జైపాదము వర్ణము సరిపడదుకదా ఇపుడు తేలిన విషయమేమి? అరణ్య పర్వశేషమును పూరించుటలో – శిథిలాంశ సంకలనమే కాని స్వతంత్ర రచనా ప్రసక్తి లేదు. ఇక్కడ డి. పి. గారొక మాట న్నారు. "స్వరచనాంశాను సమ్మంలో "ఎఱ్ఱన్న" అక్షరం చూచుకొన్నాడంటే అది" స్వతంత్ర గ్రంథ రచన కడనే కాని సరోకబోట కాదన్నారు. ఇంతటి అసంబద్ధ ప్రసంగం మరొకటి లేదు. ఎఱ్ఱన్నగారి స్వతంత్ర గ్రంథాలు రెండు– నృసింహ పురాణము, హరివంశమునని సర్వసమ్మత మేకదా! అక్కడ ఈ అక్షరమేమైనా చూపగలరా? శాస్త్రిగారు? ఇటువంటి అనాలోచిత ప్రసంగం పదపదార్థ భావాదులిడగని వాళ్ళు మాత్రమే చేస్తారు. సంస్కృతం చదువక తెనుగు తెలియనివాళ్ళు "తీక విచారుడు." "శేషము పూరించెన్" "అరణ్య పర్వశేషోన్నయము" "ఎన్నికమై" ఇత్యాదికము సరిగా బాధపరమకోలేక ఇటువంటితప్పుబాటాలు లేవదీస్తారు.

పైవాని భావార్థాదులను సరిగా తెలియకనో, అసలే వానిని సరిగా చూడకనో శ్రీ శివరామశాస్త్రిగారు వ్రాసివుంటారు. వారి కీరకపుటలవాటు చాలా వుంది. ఎప్పుడో జారలో వ్రాస్తూ తార్కికులు కారణము నందు శక్తి సంగీకరిస్తారని వ్రాశారు. న్యాయబోధిని" చదువుకొనే కష్టవాడికి గూడా తెలుస్తుంది ఇది పూర్తిగా తప్పని. ఇంకొకసారి రాయప్రోలు లింగనసోమయాజి (గుంటూరు) గారి శంకరసూత్ర భాష్యాంధ్రానువాదానికి పీఠిక రాస్తూ "పారాశరిబోధితమ్" (4-2-6) అని పాతంజలి వ్యాకరణ మహాభాష్యంలో వుందన్నారు. ఇది అంతా అబద్ధం. వ్యాకరణ భాష్యం పీఠు మాని వుండరు. ఏమంటే "4-2-6" సూత్రానికి అసలు పాతంజలి మహాభాష్యమే లేదు. ఇది బాపలి చెప్పులో సంధ్యావందనం. ఎవ్వరు చూడవచ్చారు. లెమ్మని రాశారు. విజ్ఞులెవ్వరూ కూడా ఈ రకపు రాతలను శాస్త్రజ్ఞానం తోడి వానిని గమనింపరు పీఠు పాతంజలి మహాభాష్యాన్ని సరిగా చదువుకొనే బోధపరచుకొన లేదనుట కింకొక ఉదాహరణ ఇస్తాం. నన్నయగారు తమ భారతం మొట్టమొదట ప్రాసిన "శ్రీ వాణీజిరి జాస్పి రాదధతో వక్షో ముఖాంగేషు" అనే శ్లోక పాదంలో "వక్షోముఖాంగేషు" అనే ద్వంద్వ సమాసం తప్పని పక ప్రసంగం చేశారు. వీరిని బట్టి ఇంకా ఇతరులు విశ్వనాథ సత్యనారాయణగారు వగైరాలు ఇలాగే మాటాడారు. వ్యాకరణ మహాభాష్యంతోనే మృదంగ శంభుతాణవాః ప్రధ్వన్యదన్తి సంసది" అని యొక ప్రామాణిక ప్రయోగం వ్రాయబడింది. అది వీరెరుగరే కదా! ఈ విషయం నేను బెజవాడలో నాల్గులయిదేళ్ళ క్రిందట సంవత్సరాదినాడు జరిగిన రేడియో గోష్ఠిలో వారితోనే స్వయంగా నేనే చెప్పాను. ఇచట ఏకద్భావ నపుంసకత్వాలు ప్రాయిక మనే సంగతి బాహాటవ్యాఖ్యలో గూడా వ్రాసివుంది. ఇట్లా వీరు గ్రంథాలను చూడకుండానే వ్రాయడం వీరి కలవాటని చెప్పాము కదా ఇక వీరి అసంగతపు టూహలకొక ఉదాహరణం ఇస్తాను. పైపీఠికలోనే "ంగవద్బోధాయనవృత్తాం విస్తీర్ణాం బ్రహ్మసూత్ర వృత్తిం పూర్వాచార్యా స్సంక్షి ప్తీచుః తన్మతానుసారేణ సూత్రాక్షరాణి వ్యాఖ్యాస్యంతే" అని భగవద్రామానుజులు తమ శ్రీ భాష్యములో వ్రాసిరి. కనుక వాడు బోధాయన వృత్తిని చూడలేదని మనము ఊహింపవచ్చును. అని రాశారు. ఇందులో ఏమైనా సంబంధం వుందా? బోధాయనవృత్తిని మాచి నపుడె దానికి పూర్వాచార్య గ్రంథములు సంక్షేపములని తెలుస్తుంది. లేనపుడు తెలియరాదు. ఇపుడు పైకాచి భాషలోని బృహతి ఘనుని కసుల కగుపడడంలేదు కనుక "కథా పరిత్సాగరము" పై దానికి సంగ్రహమో విస్తరమో మనం గ్రహించగలమా? ఇంతెందుకు? ప్రకృతం బోధాయనవృత్తి మనకు తెలియరాలేదుకనుక పూర్వాచార్య గ్రంథములు దానికి సంగ్రహములో విస్తరములో మనం చెప్పగలమా? లేము కదా! ఆ రెండు గ్రంథములు– అనగా బోధాయన వృత్తిని– పూర్వాచార్య గ్రంథజాతమును చక్కగా గమనింపగల్గిన వారే దానిని తెలియగలరు, తెల్పగలరు. కాగా వీరి ఊహ పూర్తిగా అసంగతము విరుద్ధమునే కదా! అదీకాక భగవద్రామానుజులు బోధాయన వృత్తిలోని వాక్యముల నటనట స్పష్టముగా ఉల్లేఖించి యున్నారు. ఇప్పటికీ వాడు బోధాయన గ్రంథమును చూడకుండానే వ్రాసినారను కొందామా?" వానిని ఆ వాక్యములను యామునాచార్యులుగారి వ్యాసిరి కనుక రామానుజు లుదాహరించుట సరిపడును" అన్నారు. వే. శ. రా. శాస్త్రిగారు. ఇది పూర్తిగా అబద్ధము. యామునాచార్యుల వారికి బోధాయన వృత్తి దొరకనేలేదు. అందువలననే వారు బ్రహ్మసూత్రములకు భాష్యమును రచించ నపుడుపైనా గూడా శాస్త్రిగారివలె ఆకాశ పంచాంగం సంపాదించడాని కిష్టపడక భాష్యాన్ని రచించలేదు. భగవద్రామానుజులు మాత్రమే కాశ్మీరానికి మొదటి పర్యాయం వెళ్ళినప్పుడు ఆ పట్టు దారదాదేవి సన్నిధిలోనున్న బోధాయన వృత్తిని చక్కగా చదివి పరిశీలించుకొని ఆపని పండితులకు అప్పగించి, ఆ గ్రంథమును తనుకొని దక్షిణ దేశమునకు వచ్చుచుండగా కొంతమంది ఆయాయా పరులు వారినుండి బలవంతముగా ఆ గ్రంథమును లాగుకొని పోయిరట. అందుకు వారు పరితపించు చుండగా వారి ప్రధాన శిష్యులు "శ్రీ కూరత్తాళ్వార్" అనే వారు "స్వామీ! తాము చింతించవలదు, ఆ గ్రంథమునంతయు నేను ధరించితిని. దానిని తమ సన్నిధిలో ఆ గ్రంథమునంతను పిల్లవాడు వలె గలడు"అని చెప్పిన తమవారు ఉంచి పీఠిశ్రీరంగమునకువచ్చి శ్రీభాష్యమును రచించి నిరట" అని కథ చెబుతుంటయు నుండ వింటూనే వ్రాశామని, "అలాగాక మీరాశిమ్మకాపాళి" మొదలగు గ్రంథములందు స్పష్టముగా నున్నది. కాని వీరి రాతలు అంతాఅసందర్భము అతాళపరంపరాగతమనుమాన స్పష్టమే కదా! వీరిని. యామునాచార్యులవారి గ్రంథములలో భగవద్రామానుజులు బాధాయన వృత్తి వాక్యములను చూపుచుండు పూర్వాచార్యులు చూపలేరు వీరి అసలు అసలు అక్కడ వుండ కదా! ఇట్లా ఏదో చెతికి వచ్చినట్టు రాయడం వివేకంగల పని కాదు. ఇప్పటితో వీరి పరిశీలన వ్యర్థ. యదార్థ వాదిత్వం, శాస్త్రపాండిత్యం అందరికి విశదం పరిచినదా? ఇట్లా వీరికి, వీరి తమ్ముడు — శ్రీరాయప్రోలు లింగనసోమయాజిగారు "సర్వతంత్ర స్వతంత్ర" అని చదువు మొక్కసారిగా దయపేశారు. దీని చెబితాన్ని పెద్దలంతా తెలుసుకొంటారు. చదువడం ఇష్టడానికి గల అర్హతను, తీసుకోడానికి గల అర్హతనూ గూడా గమనించగల్గుతారు. ఈ పెద్దలు ఈ పీఠికలోనే ఇంకొక అసంబద్ధ వ్యవహారంకూడా చేశారు. శ్రీ భాష్యకారులవ్రాసిన గ్రంథంలో శంకరాలు పూర్వ పక్షం చేసిన మతాన్నే సిద్ధాన్తంగా రాశారట. ఇది అబద్ధం. ఈ మాయావాది మతాన్ని తారకులబేత బాడింపచేసి భాష్యకరమతాన్ని వేదాంత మరంతో ఖండించారు. అనందమయాధి కరణంలో హరి శంకరమతాన్ని, స్వమతస్థులే తప్పనీ అనందర్పమని అసంగతమనీ ఖండించిన దాన్ని భగవద్రామానుజులు పూర్వ మీమాంస మత ప్రకారంగా ఖండించారు. అది వృత్తికార సూతానుసరణ ప్రతిజ్ఞకు అనుగుణంగా వుంది. అంతేకాని శంకరుడు రాసిన పూర్వ పక్ష మతాల నన్నిటినీ కాని, అన్ని బోధులకానీ భగవద్రామానుజులు సిద్ధాన్త పరుచలేదు. అసలు మాయావాది మతాన్ని పూర్తిగా అద్వైతమనీ పూర్వ మీమాంసాది న్యాయ విరుద్ధ మనీ స్పష్టంగా నిరూపించి వృత్తికారమతమునే—బోధాయన మతమునే వైదిక మనీ న్యాయానుగుణమనీ ప్రతిపాదించారు. ఇదిలేకం కూడా గమనించక, గమనించ లేక ఏదో చేతికి వచ్చినట్లు రాస్తే ప్రమాణం కాజాలదు, శాస్త్రపాండిత్యానికి అరాతకూ గోకులాష్టమి పీర్ల పండుగకు వున్నంత చుట్టరికం వుంటుంది. ఇటువంటి రాతల వల్లా, సరిగా ఏర్పడని సర్వతంత్ర స్వతంత్ర బిరుదాలవల్లా శాస్త్రజ్ఞానం పుందనిరుజువు కాదు, సరికదా అది లేదనే రుజువవుతుంది. అయితే ఇదివరకు ఎట్లాగో వచ్చిన కాస్త ప్రతిష్ఠా కూడా పోయి అసలు తత్త్వం బైట పడుతుంది. కాని పాపం ఆ మాయిక లోకం ఈ రకపు రాతలను బట్టి నన్నయాదులైన మహాను భావులందు అపోహ పడడం సంభవిస్తుంది ఆ పాపం పొకటి తప్పని సరిగా ఏర్పడుతుంది అట్లా పెద్దల విషయంలో తప్పుటూహలను కల్గింప పద్దని ఈ రకం పండితుల కందరికీగూడా మనవి.

శిక్షనిలుపుదలకై సుప్రీంకోర్టులో డాల్మియా దరఖాస్తు

సోమవారానికి విచారణ వాయిదా

న్యూఢిల్లీ, జనవరి 6

తనకు విధించబడిన శిక్షను పంజాబ్ హైకోర్టు ధృవపరచినదనీ, దానిని అమలుచెయ్యకుండా నిలుపుదల చెయ్యాలని కోరుతూ రామకృష్ణ డాల్మియా సుప్రీంకోర్టులో స్టే ఉత్తరువుకై దరఖాస్తుచేశారు.

ఈ దరఖాస్తుపై వచ్చే సోమవారం విచారణ జరగగలదని న్యాయమూర్తి శ్రీ ఎ. కె. సర్కార్ ఉత్తరువు జారీ చేశారు. సోమవారంవరకు హైకోర్టు ఉత్తరువులు అమలు జరుపవద్దని కూడా ఆయన ఉత్తరువుచేశారు.



విశాఖపట్టణంలోని హిందుస్థాన్ షిప్‌యార్డు దృశ్యం

గ్రామీణ విశ్వకళా పరిషత్తులకు వ్యవసాయకళాశాలలఅనుబంధం

కన్నింగ్హు కమిటీ సిఫారసులు: విశ్వకళా పరిషత్తుల వ్యతిరేకత

["ఆంధ్ర భూమి" ప్రతినిధి]

హైదరాబాదు, జనవరి 6

రాజేంద్ర నగరిలో నెలకొన నున్న గ్రామీణ విశ్వకళా పరిషత్తుకు రాష్ట్రంలోని వ్యవసాయ కళాశాలల సన్నింటిని అనుబంధం చెయడం మంచిదని ఇటీవల ఇక్కడికి వచ్చివెళ్ళిన కన్నింగ్హు కమిటి సిఫారసు చేసినట్లు తెలుస్తున్నది. అయితే రాష్ట్రంలోని మూడు విశ్వకళా పరిషత్తులు దీన్ని వ్యతిరేకిస్తున్నాయి.

గ్రామీణ విశ్వకళా పరిషత్తులను స్థాపించే విషయమై సర్వసమస్యలను పరిశీలించి, తగు సిఫారసులు చేయడానికి భారత ప్రభుత్వం నియమించిన కన్నింగ్హు కమిటి రాజస్థాన్, పంజాబు పర్యటించి, మొన్న ఇక్కడికి వచ్చింది.

ఆ సంఘం రాజేంద్రనగర్‌లో నెలకొని నున్న గ్రామీణ విశ్వకళా పరిషత్తుకు సంబంధించిన నివేదికను ఆంధ్ర ప్రభుత్వానికి సమర్పించింది తర్వాత ఆ సంఘం ఖరీస్నా, పైనూరు, మద్రాసు రాష్ట్రాల పర్యటనకు వెళ్ళింది.

ఈ మైన పేర్కొన్న రాష్ట్రాలు తృతీయ పంచవర్షికలో గ్రామీణ విశ్వకళా పరిషత్తులను నెలకొల్పాలని నిశ్చయించాయి. ప్రణాళికా సంఘం కేంద్రం వాటాగా రూ 4 కోట్ల రూపాయలు ఈ పద్దుకు కేటాయించింది. ఈ పథకానికి విదేశాల సహాయం కూడా లభిస్తుందని హామీలు లభించాయి

గ్రామాలకు వ్యవసాయానికి గల ఎడితెగని సంబంధం దృష్ట్యా ఈ విద్య రాష్ట్రమంతటా ఒకే ప్రమాణాలలో వుండడం మంచిదని, అందు పల్ల వ్యవసాయ కళాశాలలను అన్నింటిని గ్రామీణ విశ్వకళా పరిషత్తుకు అనుబంధం చేయడమే సమంజసమని ఈ సంఘ సిఫారసు చేసిందని తెలుస్తున్నది.

ఇటీవల శ్రీ వెంకటేశ్వర విశ్వకళా పరిషత్తు సెనేటు, సిండికేటులు ఇటువంటి అనుబంధాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేశాయి. ఇతర విశ్వకళా పరిషత్తులు కూడ వ్యతిరేకతనే సూచించాయి.

ఈ సంఘ నివేదికను పరిశీలించి ఆంధ్రప్రభుత్వం ఒక నిర్ణయానికి రావలసివుంది. ఈ నెలాఖరులోగా నిర్ణయం జరిగితేనేగాని వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాజేంద్రనగర్‌లో గ్రామీణ విశ్వకళా పరిషత్తు పని చేసే వీలు కలుగదు.

రంపోన్మెంట్ సభ్యుల పదవీకాలం పొడిగింపు

సికిందరాబాద్, జనవరి 6

సికిందరాబాద్ కంటోన్మెంటుబోర్డు సభ్యులుగా ఎన్నికైన వారి సభ్యత్వ కాల పరిమితిని 1960 డిసెంబరు 18 నుంచి 1961 మార్చి 31 వరకూ భారత ప్రభుత్వం పొడిగించినట్లు తెలుస్తున్నది.

భార్యవుండగా మళ్ళీ పెళ్ళాడినందుకు శిక్ష

హైదరాబాదు, జనవరి 6.

భార్య బ్రతికుండగ, రెండవ వివాహం చేసుకొన్నందున, దబ్బానారాయణ స్వామిని ప్రభుత్వం ఉద్యోగం నుంచి తొలగించింది.

ఆతడు రాజం పట్టణంలోని సబ్ రిజిస్ట్రారు ఆఫీసు బంట్రోతుగా పని చేసేవాడు. ఆతని వయసు 36 సంవత్సరాలు.

ఉద్యోగం పోవడమేగాక ముందెద్దుడు కూడా ప్రభుత్వం ఆతనికి ఉద్యోగ మివ్వదు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు కార్మికవర్గాల సమీకరణ

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభలో శ్రీ డాంగే ఉద్బోధ

కోయంబత్తూరు, జనవరి 5

దేశంలోని కార్మికవర్గాల తమ శక్తియుక్తులను సమీకరించుకొని ప్రజాస్వామ్యాన్ని అంతర్జాతీయ శాంతిని, సామ్యవాదాన్ని రక్షించడానికి పూనుకొనాలని అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ డాంగే నేడు ఉద్బోధించారు.

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ 26 వ మహాసభలకు సమర్పించిన కార్యదర్శి నివేదికలో ఆయన పై విధంగా అన్నారు. యీ రోజులలో రాజకీయవైతన్యం బాగా అభివృద్ధి చెందినదనీ లుమంబాస్ కొయిరాలాసీ అరెస్టువెయ్యడం జరిగినా, కాంగో, దేహోలో పార్లమెంటులను రద్దుచేసినప్పుడు కార్మికులు తమ నిరసనను తెల్పడం, కొన్నిబోట్ల కొద్దిసేపైనా సమ్మె జరపడం ఈచైతన్యానికి తార్కాణమనీ ఆయన అన్నారు.

భారతదేశంలో నానాటికి పెరుగుతున్న విదేశీ పెట్టుబడులను ఆయన ప్రస్తావించి ఈ పెట్టుబడుల ప్రవాహాన్ని నిరోధించకపోతే మన ఆర్థిక రాజకీయస్వాతంత్ర్యాలపైదినిదుష్ప్రభావాన్ని నిరోధించడం కష్టమని అన్నాడు.

గత పెట్టుబడి ఎంత ఎక్కువైతే అంతతక్కువగా కార్మిక ప్రయోజనాలకు భంగం కలుగగలదని ఆయన హెచ్చరించారు.

వ్యవసాయోత్పత్తులను అవసరమైన మేరకు హెచ్చించడంలో ప్రభుత్వం విఫలంకావడం మన ఆర్థికవ్యవస్థను ఎదుర్కొంటున్న మరో ప్రమాదమనీ, కమతాల పరిమితులు సహకార వ్యవసాయం, ఆహారధాన్యాలతో ప్రభుత్వ వ్యాపారం మొదలైన వాటికి సంబంధించి కాంగ్రెసు ఆమోదించిన తీర్మానాలు నిష్ప్రయోజకంగా పరిణమించాయని ఆయన హెచ్చరించారు.

నేపాల్ మంత్రివర్గం బర్తరఫ్ కావడంపార్లమెంటు రద్దుకావటం ఆయన ప్రస్తావించి ఇతర దేశాలలోని సత్వ్యాపారులకు అనుకూలంగాబూర్జువా నియంతృత్వాన్ని కూలద్రోస్తు ప్రజాస్వామ్యవ్యతిరేక శక్తులు భారతదేశంలోకి దిగుమతి కావడానికి ప్రయత్నిస్తున్నాయని హెచ్చరించారు ఇటువంటి పరిస్థితులలో కార్మిక వర్గం మిన్నకుండ జాలదనీ, పార్లమెంటరీ ప్రజాస్వామ్య రక్షణలో ప్రధాన పాత్ర వహించవలసి ఉంటుందనీ ఆయన అన్నారు. కాంగ్రెస్‌వార్షిక పరిస్థితిని ఆయన విమర్శించి సంస్థలోని లోపాలను ప్రధాని నెహ్రూకూడా చక్కబరచలేకపోతున్నారనీ, ప్రజల విజ్ఞత, అభిప్రాయాలపై ఆధారపడటం మానిబూర్జువాలు మొదలైన వారిపై ఆయన ఆధారపడడమే దీనికి కారణమనీ అన్నారు.

కార్మికులు తమ దైనందిన ఆర్థిక ప్రయోజనాలకు భంగం కలుగకుండానే రాజకీయంగా సంఘటితమై అవసరమైన రాజకీయ చర్యలను తీసుకోవాలని ఆయన సూచించారు. నెహ్రూ అంతర్జాతీయ విధానాన్ని ఆయన ప్రశంసించారు.

నేటి మధ్యాహ్నం ప్రారంభమైన ఈ కాంగ్రెసు సమావేశాలకు 20 వేల మంది కార్యకర్తలు, హాజరైనారు.

త్యాగరాజు యింటి వారి తపాలా బిళ్ళలు

తిరువాయూరులో గానబ్రహ్మ 114 వ వర్ధంతి ఉత్సవాలు ఆరంభం

తంజావూరు, జనవరి 6

తెలుగు కవి, నాదబ్రహ్మ, కర్ణాటక సంగీత నిష్ణాత, పరమ భక్తుడు శ్రీ త్యాగరాజయోగి 114 వ వర్ధంత్యుత్సవాలు, వారి స్వగ్రామం తిరువాయూరులో, వారిగృహంలో ఆరంభమయ్యాయి.

ఈ సందర్భంలో తంతి, తపాలా శాఖ ప్రత్యేకంగా విడుదల చేసిన త్యాగబ్రహ్మ చిత్రాంకితమైన తపాలా బిళ్ళల అమ్మకం వారి ఇంటనే ప్రారంభమయింది. మొదటి బిళ్ళను కర్ణాట సంగీత నిధి శ్రీ అరైకుడి రామానుజ అయ్యంగార్ కొన్నారు.

ఈ మహోత్సవానికి మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. బి. రాజమన్నార్, ఎందరో గాయకులు, ప్రముఖులు విచ్చేశారు.

* * *

త్యాగరాజ ఆరాధన ఉత్సవం

హైదరాబాదు కేంద్రంచే రేడియో కార్యక్రమాల రిలే

హైదరాబాదు, జనవరి 6.

తిరువాయూరులో జరిగే త్యాగరాజ ఆరాధనోత్సవం సందర్భంగా యీ క్రిందపేర్కొన్న తేదీలలో నిర్దేశించిన ఆయా సమయాలలో, ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం రేడియో కార్యక్రమాలను రిలే చేస్తుంది.

జనవరి 7, 1961 ఉదయం గం. 8-30, 9-30, హైదరాబాదు, ఎ. బి. 9-30, 9-45, హైదరాబాదు ఎ.9-45, 10–30, హైదరాబాదు ఎ. బి. మధ్యాహ్నం 3-00, 3-45, హైదరాబాదు